REGISTERED No. 1118.

ఆంధ్రపత్రిక

313253

ANDHRA PATRIKA DAILY.

ప్రతిదినము ప్రకటింపబడును

Post Box No. 212. Telephone No. 2544.

సంపుటము ౨౧ Vol. 21

చెన్నపట్టణము 1934-వ సం॥ డిసెంబరు నెల 4-వ తేది మంగళవారము

(భావనామసంవత్సరము కార్తికమాస బహుళ త్రయోదశి)

MADRAS TUESDAY 4th DECEMBER 1934

సంచిక ౨౦౯ No. 209

ఆంధ్రదినపత్రిక

ఆంధ్ర దినపత్రిక	పాఠకులవారికి		
సంవత్సరమునకు	24	0	0
ఆఱుమాసములకు	12	0	0
మూడుమాసములకు	6	4	0
మాసమునకు	2	2	0
ఆంధ్ర దినపత్రిక	చెన్నపట్నంవారికి		
సంవత్సరమునకు	20	0	0
ఆఱుమాసములకు	10	0	0
మూడుమాసములకు	5	4	0
మాసమునకు	1	12	0

ఏజెన్సీవారిద్వారా తీసికొనువారికి నెల 1-కి రు. 2 మాత్రమే

వారపత్రిక

సంవత్సరపు చందా 4 0 0

వారపత్రిక సంవత్సరమునకు తక్కువ చందాకు పంపబడదు

సంవత్సరాదిసంచికలు

దినపత్రిక చందాదారులకు	1 0 0
వారపత్రిక ,,	1 0 0
చందాదారులు కానివారికి	2 0 0
సంచికల సంపుటము తపాల ఖర్చులు ప్రతి 1-కి	0 6 0

బారతి

సచిత్రమాసపత్రిక

సంవత్సరపు చందా	6 0 0
అర్ధసంవత్సరపు చందా	3 0 0
విడిపత్రిక	0 8 0

మోహినీతైలము

5 తు॥ నూనె గల సీసా 1-కి 0-12-0

స్త్రీపురుషులు వాడుటకు యోగ్యమైనది.

ఇది మనఃపరిశ్రమము జేయువిద్యార్థులు ప్లీడర్లు ఉద్యోగస్థులు పెందలసువారికి సుఖనిద్ర, విశ్రాంతి నిచ్చును. సుందరుల మోహలావణ్యములకు ప్రాపగుకురులను మనోహరముగ పెంచి కాపాడును. ఈ తైలమునందు గల రమణీయమగు సువాసన చెప్పనలవిగాదు. తలకు రాచి దువ్వుకొనిన, ఇరుగుపొరుగు వారలకు కూడ పరిమళము వ్యాపించును. తలలో చుండును పుట్టనియ్యదు. దీనియందు మనోహరమగు సువాసనద్రవ్యములను చేర్చి తయారుచేయించి వేలకొలది సీసాల విక్రయించి మెప్పు బడసియున్నాము. వేయేల, ఒకసారి పరిశీలించిన నిజము తెలియగలదు.

అమృతాంజనం డిపో

బొంబాయి—మదరాసు

ముఖ్యగమనింపు

ఇదివఱలో

విలియం అండ్ కంపెనివారి

"రాజారాణి" గుర్తు గల తామరమందును, కొలది నెలలనుండి ఈ దిగువరీతిని మార్చబడి

"త్రివర్ణము గల "సూర్యోదయము" అమృతాంజనం డిపో"

అని యుండగలవు. కావున నెల్లరును ఈవిషయము ముఖ్యముగా గమనింప గోరెదము. గుర్తుల మార్పుదలచే మందునందు లోపము లుండవని హెచ్చరిక చేయుచున్నాము.

అమృతాంజనం డిపో

బొంబాయి — మదరాసు.

తేలుమందు

వెల సీసా 1 కి రు. 0-8-0

తేలుకాటువలన అపాయము లేదు గాని విశేషబాధ గలదు. తేలుకాటువలన విషము నెత్తురులో ప్రవేశింపదు. బాధ నరములవెంట పెద్దనరముద్వారనుండిలాగుట ప్రారంభించును. కుట్టినచోటును బండపారునటులు చేసిన, బాధ తగ్గును; ఈద్రావకము నసేకులు పరిశీలించిరి. ఇది విషపు ఘాటు గలిగి నీటివలె నుండును. చెడకుండుటకుగాను రబ్బరుబిరడా గల సీసాలో మందు పోయబడినది. కుట్టినచోట కొంచెము మందు పోసిన, బాధ మాయమగును. మందును గలిగియున్న, తాము బాధపడక ఇతరులకు పుణ్యము గట్టుకొనవచ్చును. ప్రతియింట నుండదగినది.

అమృతాంజనము డిపో,

మదరాసు, బొంబయి.

నోటీసులు.

కనిగిరి డి॥ ము॥ కోర్టులో

అసల్ నెం. 416/1934.

వాది:—పొట్లపల్లి గురప్పనాయుడు.

ప్రతివాదులు:—1 పాలట్ల గోపాలరావు.
2 ఆ. పద్మాకరరావు.
3 ఆ. నరసింహ్మారావు.

ప్రతివాదులు జూపల్లి గురప్పనాయుడుగారి పేరటికి 27-6-1931 తేది వ్రాసియిచ్చిన ప్రోనోటు మీద వాది రు 2283-11-6 లుకు దావాచేయగా ప్రతివాదుల ఆక్షేపణనిమిత్తము 4-1-1935 తేది వాయిదా వేసివున్నారు. ఆక్షేపణ వున్నయెడల తెలుపుకొనవచ్చును.

యస్. మాలె కొండారెడ్డి,
23.11-1934 వాది అడ్వొకేటు.

కనిగిరి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

అసలు నెం. 413/1934 రు.

వాది:—కోటపాటి మాలెకొండారెడ్డి.

ప్రతివాది:—యేశపోగు చినవెలిగొండడు.

వాది పేరటకు ప్రతివాది తే 27-6-31 న వ్రాయించి యిచ్చిన ప్రోనోటు మీద రు. 299-11-6 లకు దావాచేయగా ప్రతివాది ఆక్షేపణ నిమిత్తము తే 15-12-34 ది వాయిదా వేసివున్నారు. ఆక్షేపణ వున్నయెడల తెలుపుకొనవచ్చును.

యస్. మాలెకొండారెడ్డి,
23-11-1934. వాది అడ్వొకేటు.

మూర్ఛ సంజీవినిలయం

నిజము స్థాపితం (1812) కనుగొనుడు

మూర్ఛలకు హిస్టీరియాలకు 122 సం॥ నుండి వంశపారంపర్యా శాస్త్రోక్తముగా వాడబడుచున్న ఋషిప్రోక్తమగు సంజీవి యిమ్మౌషధమే. అనేక గొప్పవారలచే సార్థకనామ విరుదులు పొంది వేలప్రజల జీవితకృతజ్ఞతకు తోడ్పడి విరాజిల్లుచున్న సంజీవిచరిత్ర పరిశీలించి ఆరోగ్యవంతులు కండు.

A. సుబ్రహ్మణ్యంచౌదరి,
మూర్ఛ అండ్ హిస్టీరియా స్పెషలిస్టు,
నందరాడ.
P. O. కోడవకొండ, రాజమండ్రితాలూకా

ప్రొఫెసర్ రంగాగారి గ్రంథములు

ఆధునిక రాజ్యాంగ సంస్థలు

రెండుభాగములు వెల రు 1-12-0 (పోస్టేజి వేరు)

మేనేజరు, జాతీయగ్రంథమాల, కాకినాడ.

క్షీరబల

101 — ఆధునికమగు పక్షవాతమునకు అమోఘము

మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు

101, బ్రాడ్వే, మదరాసు. 256

ఘనసారచందిని 7

సెగ-అంటువ్యాధులకు, స్త్రీల కనుమవ్యాధులకు శ్రేష్ఠమయినది. మాత్రపుమంటనుహరించును, సీసా 1 కి రు. 1—4—0. అనుపానమునకు, దరదిని అత్తరు సీసా రు. 1-0-0. పోస్టేజి వేఱు.

పి.సి.ఏ. అండు కో., ఆయుర్వేదసమాజం,
పెరిదేపి—నెల్లూరుజిల్లా. 3

మెడిసినల్ కేరళ కొలోటార్ సోప్

సుందరమగు వెండి సామానులకు

శ్రీలక్ష్మీజ్యాయెలరికంపెని,

ఎర్నేని లక్ష్మీనారాయణ చౌదరి

8 ప్రొప్రైటరు, బెజవాడ. 3

వసంత కుసుమాకరం తు 1 కి రు 10

సర్వజనానందకరముగ పనిచేయుచున్నది. ఎక్కువ ధర వేసిన వసంతకుసుమాకరము కంటె బాగుగ పనిచేయుచున్నదని వ్రాయుచున్నారు. కేట్లాగుచితం. ఈశ్వర ఫార్మసీ, పాలకొల్లు. 3

39-1934

STRIPLE STRIPLE STRIPLE STRIPLE STRIPLE STRIPLE S
FAMOUS TOOTH ACHE APPLICATION.

ట్రిపిల్ ఎస్ - ట్రిపిల్ ఎస్

గురుతు గల

దంతరోగ నివారిణి

ఇండియాలోనే తయారుకాబడినది

దంతములకు చిగురువాయడము రక్తము స్రవించడము చీముపట్టడము దంతపటుత్వము తగ్గుట వగైరాలకు మా ట్రిపుల్ ఎస్ గురుతుగల దంతరోగనివారిణి సంజీవినంటిదని చెప్పనక్కరలేదు. ఉపయోగించిన అనేకమహాజనుల యోగ్యతాపత్రికలు చూచిన మీకే తెలియగలదు.

దీని వెల రు 1-8-0 వి. పి. గా రు 2/-.

S. S. STEPHENS,
70, Oxford Street.
సెకెందరాబాదు (దక్కన్)

మద్రాసుతోసహా మదరాసు రాష్ట్రము నందంతటను సోల్ డిస్ట్రిబ్యూటింగ్ యేజంట్లుకావలెను.

ఔషధములు.

ఉచిత వైద్యము.

రండు ఆరోగ్యమహాభాగ్యము పొందుడు

ఈ ఔషధాలయము 1929 వ సంవత్సరము నుండి రోజు 1 కి ఔషధము సేవించువారు 112 మంది. ఉచిత వైద్యమేగాక భోజనము వగైరాలనిచ్చి కాపాడువారు. రోజు 1 కి 9 మంది చొప్పున యీ 5 సంవత్సరములనుండి యీ సంస్థ కాపాడుచున్నది. దరిద్రనారాయణుడైన పూజ్య బాపూజీ మహాత్మాగాంధీజీ ఆదేశానుసారముగా మానవసేవయే పరమావధిగా నెంచి నా జీవితమును యీ సేవయందే జగద్రక్షకుడైన నా పితార్జితమును యిచ్ఛేదముగా వినియోగపరచుచు యింకను ప్రజల యాశీర్వాదములతో విరాజిల్లు ఈ సంస్థకు ఆదరణ లేని రోగులు విచ్చేయు ప్రార్థించుచున్నాను. దేశాభ్యుదయమును గోరు నాయకులెల్లర ఆశీర్వాదమునుగోరు దేశసేవకుడు

Dr. V. V. R. GUPTA,
శ్రీ జాతీయ లక్ష్మీప్రసాద్ ధర్మఔషధాలయము,
జగ్గన్నపేట, రాజోలు తాలూకా,
(పశ్చిమగోదావరిజిల్లా.)

2 ప్రశస్తమైనవి, నమ్మకమైనవి, గుణకరమైనవి (3)

ఆయుర్వేదౌషధములుఎచ్చటలభించును?

Consulting Physician:— భీమవరం వేటూరి శంకరశాస్త్రి, ఎ. ఎం. ఎ. సి.

చిరునామా:—ఆర్షరసాయనశాల, ముక్త్యాల (కృష్ణాజిల్లా)

ది ప్రైమిర్ యిన్సూరెన్సు అండ్ బిల్డింగ్ సొసైటీ, లిమిటెడ్.

(ఇన్సూరెన్సు చట్టము ప్రకారము గవర్నమెంటువారికి సెక్యూరిటీ డిపాజిటు యివ్వడమైనది.)

హెడ్ ఆఫీసు: మదరాసు.

చందావేయబడిన (షేర్ అండ్ డిబెంచర్) మూలధనము షుమారు	రు.	2,00,000
చెల్లించినది ,, ,,	రు.	60,000
గవర్నమెంటు హామీలమీదను, స్థిరాస్తులమీదను వగైరాలకు పెట్టుబడిపెట్టిన ధనము	రు.	1,00,000

భీమా శాఖలో జరిగిన అభివృద్ధి.

కాలము.	చేరిన ప్రపోజలుల మొత్తము.	జారీచేసిన పాలిసీల మొత్తము.
1934 ఆగస్టు, సెప్టెంబరు	రు. 2,37,000	రు. 1,21,000
1934 అక్టోబరు	రు. 1,32,250	రు. 1,23,000
1934 నవంబరు	రు. 2,31,750	రు. 1,48,500

పాలిసీదారులకు తాకట్టు ఋణములు 6% చొప్పున మంజూరుచేయబడును.

కావలెను.

ఇండియా, బర్మా, సిలోన్ దేశము లన్నింటయందును ప్రాతినిధ్యములేని తావులలో చీఫ్ యేజంట్లు, ఏజంట్లు కావలెను. మంచి కమీషనుతోపాటు వారికి వరుసగా రు 100/- లు. రు 25/- లు నెల జీతము లివ్వబడును. మిగిలిన వివరములకు, ప్రాస్పెక్టసులకు వ్రాయుడు.

237 అంగప్ప నాయక్ వీధి,
1—12—1924.

బి. సుందరరాజన్, బి. ఏ., బి. ఎల్.,
కార్యదర్శి.

స్వప్నములనుకొని పాలిసీలు యివ్వబడును.

10 శాతానికి ఇన్సూరెన్సు ఇవ్వబడును.

కడుపులోని బల్లలవ్యాధులకు

జమ్మి వెంకటరమణయ్యగారి ఔషధరాజములు

కడుపులోని బల్లల వ్యాధులకు ఈ ఔషధము అమోఘముగా పనిచేయునని అనేకమంది సుప్రసిద్ధవైద్యులు వాడి నిజమును గుర్తించియున్నారు.

పూర్తి వివరములకై వ్రాసి కనుగొనుడు.

జమ్మి వెంకటరమణయ్య, లివర్ అండ్ స్ప్లీన్ స్పెషలిస్టు,
మైలాపూరు, మదరాసు.
బ్రాంచి: రాజాబజారు వీధి, విజయనగరం సిటీ.

ఆంధ్రదేశవార్తలు

కాకినాడ

(స్వకీయవిలేఖరి)

లాలాశంకరలాలుగారికి విందు

కాకినాడ, డిసంబరు 1:—

ట్రాఫికల్ ఇన్సూరెన్సు కంపెనీ (ఢిల్లీ) మేనేజింగు డైరెక్టరయిన లాలా శంకర్ లాల్ ముద్రాను బ్రాంచి కార్యదర్శియైన ఎమ్. భక్తవత్సలమ్ గార్లు గౌరవార్థము ఉత్తరసర్కారులకు చీఫ్ ఏజంట్సు అయిన ఆంధ్రయింజనీరింగు కంపెనీ వారు వారికాకినాడ ఆఫీసులో విందునొసంగిరి. 200 మంది యతిథులు విచ్చేసిరి. అతిథులను డాక్టరు యం. లక్ష్మణరావుగారు ఆహ్వానించిరి. ఫలహారానంతరము శ్రీ లక్కరాజు సుబ్బారావుగారి యధ్యక్షతక్రింద ఇండియాలో భీమా వ్యాపారమును గురించి మాట్లాడుటకు సభ జరిగెను. శ్రీయుతులు లాలా శంకరలాల్, భక్తవత్సలమ్, సాంబమూర్తి, లక్ష్మణరావుగార్లు ట్రాఫికలు ఇన్సూరెన్సుకంపెనీని గురించి, ఇండియాలో భీమావ్యాపారమును గురించియు ఉపన్యసించిరి.

అధ్యక్షులు మాట్లాడుచు కాంగ్రెసువారు వ్యాపారము చక్కగా నడిపించలేరను కొందరి వాదము నిర్హేతుకమని, భీమాకంపెనీలలో డాక్టరు అన్సారీ, మెర్వానీ సర్కార్ మున్నగు వారనేకులు బహుచక్కగ వ్యాపారము నడిపించుచున్నారనిరి.

వందనములతో సభ ముగించెను.

లాలా శంకరలాల్, భక్తవత్సలమ్‌గార్లు నేటి యుదయము మెయిలులో విశాఖపట్నము చెరిరి.

నర్సారావుపేట

(స్వకీయవిలేఖరి)

జిల్లాజడ్జిగారి రాక

నవంబరు 30:—

24 వ తేదీన నర్సారావుపేట డిస్ట్రిక్టు మున్సబుకోర్టు తనిఖీ సందర్భమున వచ్చిన గుంటూరు జిల్లాజడ్జిగారును శ్రీ వాకపూడి చంద్రశేఖరయ్యగారికి నర్సారావుపేట న్యాయవాది సంఘమువారు సాయంత్రము 4 గంటల వేళ అల్పాహారవిందొనర్చిరి. విందు ముగిసిన వెనుక నర్సారావుపేట గ్రామమందొక సబార్డినేటు జడ్జీకోర్టు నియమించునటుల రికమెండు చేయవలసినదని సంఘమువారు శ్రీ జడ్జీగారిని కోరగా, వారు గుంటూరునకు వచ్చినచో ఆ విషయమయి కొంత సంభాషించుటకు అవకాశ ముండునని చెప్పిరి.

రోమను కాథలిక్కు మతాధిపతులు

సుప్రసిద్ధ రోమను కాథోలిక్కు మతాధికారులను, క్యాథోలిక్కు లీడరు, పత్రికా సంపాదకులనగు శ్రీ పి. థామసు దొరగారును, ఆంధ్రదేశమునుండి జెనూటు మిషనులో ప్రప్రథమమున మతగురువుగా వెళ్లిన ఫాదరు పి. రాయన్న దొరగారును నర్సారావుపేట సమీపమునందున్న రావిపాడు గ్రామమునకు విచ్చేసిన సందర్భమున యీ ప్రాంత్యమునందు గల రోమను కాథోలిక్కు మతస్థులు పడిమంది యును తదితరమతస్థులును వారికి విందొనర్చి ప్రశంసాపత్రములజదివిరి. అందులకు శ్రీ థామసు రాయన్నగార్లు తగుజవాబు నొసంగిరి. పిమ్మట నొక గ్రూపుఫొటోగ్రాపు తీసుకొనబడెను. ఆ రాత్రికి నర్సారావుపేటలో శ్రీ, పి. శౌరయ్య సోదరులు వచ్చినవారికిన్ని, హైందవస్నేహితులకు కొందఱికిన్ని విందొనర్చిరి.

అభినందనములు

నిన్న సాయంత్రము శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయమునం దొక బహిరంగసభ జరుపబడి మొన్న ఎన్నికలలో నుత్తీర్ణులైన కాంగ్రెసు అభ్యర్థుల నాశీర్వదించి అభినందించునటుల తీర్మానములు గావింపబడెను.

విందు

మద్రాసు డిప్యూటీ పోస్టుమాస్టరుజనరలు శ్రీ. ఎఫ్. టి. పీటర్సుగారికి శ్రీ. పి శౌరయ్య బ్రదర్సువారు తమగృహమం దొక విందొనర్చిరి. గ్రామమందు గల ప్రముఖులు చాలామంది విచ్చేసిరి.

చీపురుపల్లి పంచాయితీబోర్డు ఎలక్షన్

ఈ పంచాయితీబోర్డునకు శ్రీయుతులు సుంకరి జగ్గయ్యసుబుద్ధి, సూరు సత్యనారాయణ సుబుద్ధి, సూరు భద్రయ్య సుబుద్ధి, సుంకరి అప్పయ్యసుబుద్ధి, మీసాల కామయ్య నాయుడు, తెలికిచర్ల వెంకటవరసింహం పంతులు, మోడేకుర్తి రామంపంతులు, అడ్డూరి అప్పలస్వామయ్యగార్లు మెంబర్లుగా ఎన్నుకొనబడిరి. ప్రసిడెంటు ఎలక్షన్ మీటింగుకూడ నవంబరు 28 వ తేదిని శ్రీయుతులు తెలికిచర్ల వేంకటరసింహం పంతులు (మెంబరు) ప్రసిడెంటుగా కుంకట్ట చేసిరి. శ్రీయుతులు సుంకరి జగ్గయ్య సుబుద్ధిగారిని మెంబర్లందరూ ప్రసిడెంటుగా యెన్నుకొనిరి. ఆనాటి సాయంకాలము మెంబర్లు పురజనులు కలసి శ్రీయుతులు సుంకరి జగ్గయ్య సుబుద్ధిగారిని మోటారులో కూర్చుండబెట్టి ఊరేగింపు జరిపిరి. (ఉ. వి.)

బళ్లారి

(స్వకీయవిలేఖరి)

జిల్లాబోర్డు సమావేశము

బళ్లారి, డిశెంబరు 1:—

శ్రీయుత వై. మహాబలేశ్వరప్పగారి అధ్యక్షతక్రింద నిన్నమధ్యాహ్నము 12 గంటలకు జిల్లాబోర్డు సమావేశము జరిగెను. శ్రీయుత కె. మరిబసవనగౌడుగారు "ఈజిల్లాలో నించుమించుగ నన్నిచోట్లను సంభవించియుండు క్షామపరిస్థితులను గమనించి ప్రభుత్వయువారు వెంటనే క్షామబాధానివారక కార్యములను ప్రారంభింప ప్రార్థింపబడుచున్నారు" అను తీర్మానము ప్రతిపాదించిరి. శ్రీయుత కె. వెంకోబరావుగారు దీనిని మోదించిన పిదప నిది యేకగ్రీవముగా నామోదింపబడెను. ప్రభుత్వయువారు జిల్లాబోర్డు ఇంజనీయరింగ్ శాఖవారికిని, వైద్యశాఖవారికిని, ఉన్నత, మరియు మాధ్యమిక పాఠశాలోపాధ్యాయులకును నిర్ణయించియుండు జీతములు ఇప్పుడున్నవారిని బాధింపనట్లుగా తమ యుత్తరవును పునరాలోచన చేయవలసినదని ప్రభుత్వయువారిని ప్రార్థించు నొకతీర్మాన మామోదింపబడెను. కంట్రాక్టరుల బిల్లు మొత్తములు చెల్లించబడక బాకీ నిలిచియుండుటనుగూర్చి యొక విచారణ సలుపవలసినదను తీర్మానము శ్రీయుత దివాన్ బహదూర్ యం. గోపాలస్వామి మొదలియార్ గారిచే ప్రతిపాదింపబడి బోర్డువారిచే ఆమోదింపబడెను.

మునిసిపల్ కౌన్సిలు సమావేశము

శ్రీయుత ఎన్. నారాయణరావుగారి అధ్యక్షతక్రింద నిన్నసాయంకాలము మునిసిపల్ కౌన్సిలు సమావేశము జరిగెను. కౌన్సిలు పరముగా జిల్లా సెకండరీ ఎడుకేషన్ బోర్డునకు సభ్యులుగా శ్రీయుత డి. యస్. హనుమంతరావుగా రెన్నుకొనబడిరి. మునిసిపల్ హైస్కూలు నందు కమ్మెర్షియల్ తరగతుల నిలిపియుంచవలయునా కూడదా యనునిమయమున జిల్లా విద్యాశాఖాధికారియు, డైరెక్టరుగారు నొసంగిన అభిప్రాయములు పర్యాలోచింపబడి ఆతరగతులు నిలిపియుంచబడునట్లే తీర్మానింపబడెను. హైస్కూలులోని యుపాధ్యాయుల జీతముల విషయమైన గ్రాంతప్రభుత్వపు టుత్తరవును గూర్చి పర్యాలోచించుచు ఈ గ్రాంతసేతనములు ధారాళము లైనవి కాక చాల తక్కువగ నుండి యుపాధ్యాయుల శక్తిసామర్థ్యములు నరికట్టునవియై యుండుటచే వారిని తాము కైకొనజాలమికి వగచుచున్నామనుతీర్మాన మేకగ్రీవముగ నామోదింపబడెను.

నెల్లూరు

(స్వకీయవిలేఖరి)

లోకల్ ఫండు ఎంప్లాయీస్ డిప్యూటీ అసోసియేషను

నెల్లూరు, నవంబరు 30:—

నెల్లూరు జిల్లా లోకల్ ఫండు ఎంప్లాయీస్ అసోసియేషను తరుపున శ్రీయుతులు సానికొమ్ము మాలకొండారెడ్డి, బి.ఎ. బి. యల్., యం. యల్. నారాయణ బి. ఏ., కనుపర్తి వెంకటసుబ్బయ్య బి. ఎ., అడ్డేపల్లి లక్ష్మీనారాయణయ్య బి ఎ. యల్. టి., యం. ఎ. వెంకటసుబ్బయ్యగార్లు యిటీవల గవర్నమెంటువారు చేసియున్న జి. వో. లనుసరించి డిపార్టుమెంటు ఉద్యోగస్థులకు కలిగినకష్టమునుగూర్చి మెమొరాండమును బాఖలుచేయుచు ప్రధానమంత్రి గారితో మనవిచేసికొనిరి.

ప్రధానమంత్రిగారైన శ్రీ బొబ్బిలిరాజాగారు నలువదిఅయిదు నిమిషములు వినిగవర్నమెంటు గ్రేడ్ల ప్రకారము యిన్నాటకు వీలుకాదనియు, పదరు గ్రాంతగ్రేడ్లు గ్రాంతవారికే కాక, ప్రాంతవారికికూడా అన్వయించుననియు, ఈ గ్రాంతగ్రేడ్లలో మార్గజియంకండి యిపుడరకే యెక్కువగా జీతములు తీసుకొనుచుండినవారి విషయములో మాత్రము పెర్సనల్ పే అలవన్సుక్రింద యిచ్చుటకుమాత్రము అంగీకరించిరట.

తరువాత "అంజుమన్ అసోసియేషను" వారును, మునిసిపల్ ఉపాధ్యాయులు, నెల్లూరు ఆర్ఫనేజివారును, డిపుటేషను ప్రధానమంత్రి దగ్గరకు పోయి వారి మనవిని తెలుపుకొనిరి.

ప్రధానమంత్రిగారితో నెల్లూరు జిల్లా కలెక్టరు, నెల్లూరు మెడికల్ ఆఫీసరు, పొనకా గోవిందరెడ్డి యం. యల్. ఎ., రావు సాహెబు అబ్బాయినాయుడు, జిల్లా అసిస్టెంటు సూపరింటెండెంటు ప్రొబేషనరీ డిప్యూటి సూపరింటెండెంటుగార్లు ఇంటర్‌వ్యూసు జరిగెను.

టీ పార్టి

నేడుసాయంకాలము (30-11-34) పురమందిరమున సుమారు మూడువందలమందికి అల్పాహారవిందు ఇరిగినది. ఆ విందుకు శ్రీ బొబ్బిలిరాజాగారును, వెంకటగిరి మహారాజాగారును, మహారాజాగారి పుత్రులును, ఇతర ఉన్నతాధికారులను, ప్రముఖులను వచ్చియుండిరి.

తరువాత నెల్లూరు ప్రాగ్రసీవు యూనియనును శ్రీ శ్రీ బొబ్బిలిరాజాగారు సందర్శించిరి.

శ్రీ బొబ్బిలిరాజాగారు నెల్లూరు పవర్ యండ్ లైటును సందర్శించుటకు పోయిరి.

నెల్లూరు జిల్లాబోర్డు కార్యదర్శి సూపూరు రాఘవేంద్ర రావుగారు చక్కని యేర్పాట్లు గావించిరి.

నూజివీడు

(స్వకీయవిలేఖరి)

నూజివీడు, నవంబరు 30:—

ది 28-11-34 వ తేదీ మొదలు ఈ పట్టణములో యువజన సాంఘిక సమితివారి యాజమాన్యమున లజపతిరాయి మెమోరియలు ఫుట్‌బాలు పందెములు జరగుచున్నవి. ఇంతవరకును 13 జట్లు పోటీ చేయుచున్నవి. ఏలూరునుండి 7 జట్లును, గుంటూరునుండి 1, గన్నవరంనుండి 1, నూజివీడునుండి 4 జట్లును దరఖాస్తు చేసియున్నవి. ఈ పందెములలో గెలుపొందిన జట్టువారు రు 80 ల నిలువగల కప్పును బహుమానమిత్తురు. గెలిచిన ఆటదారులకు చిన్న కప్పులును, చివర ఓడినవారికి కూడా మెడల్సును బహుమానము చేయుదురు.

టెన్నిసు పందెములు

నూజివీడు యువనైటెడు క్లబ్బువారి యాజమాన్యమున శ్రీ మీర్జాపురం రాజావారితోటలో 7 12-34-వ తేదీనుండి టెన్నిసు పందెములు జరుగును. సుప్రసిద్ధ ఆట నిపుణులగు రామస్వామి, కృష్ణస్వామి, బాలగోపాల్ మున్నగువారు పచ్చెదరు. శ్రీ మీర్జాపురం రాజాగారి ప్రోత్సాహము వల్లనే ఈ పందెములు ఉత్సాహపూరితముగా జరుగుచున్నవి.

హిందీ వారము

2-12-34 వ తేదీ మొదలు 9-12-34 వ తేదీ వరకు దక్షిణ దేశమందంతట జరుగనున్న హిందీ వారమును స్థానిక హిందీ మండలివారిచే జరుపనిశ్చయింపబడినది. హిందీ బాలురు సేవారుపతనములోని రంగములను, బాలికలు సీత నాటకములోని రంగములను ప్రదర్శించెదరు.

హరిజన విద్యార్థులు

హరిజన సేవాసంఘమువారి ప్రోత్సాహమున ఈగ్రామమందు 25 మంది హరిజన బాలబాలికలు సదర్శపాఠశాలలో విద్య నభ్యసించుచున్నారు.

బ్రాహ్మప్రార్థనా సమాజ కార్యదర్శులకు అయ్యా,

ఆంధ్రాస్తిక మహాసభ కధ్యక్షులను, సభ జరగవలసిన తావును, దినములను ఆంధ్రబ్రాహ్మసంఘ మేర్పరుపవలసి యున్నది. సభ జరుగుట కికెంతయు వ్యవధి లేనందున మేమిటుల వ్రాయుచున్నాము.

గతే సంవత్సరము రాజమహేంద్రవరమున జరిగిన మహాసభలో మాధవరమున నీ సంకల్పము జరుపుట కాహ్వానించి యుంటిమి. సభా నిర్వహణమునకు ఆహ్వానసంఘ మేర్పడినది. మాధవరమున ఆంధ్రాస్తిక మహాసభను డిశంబరు 29, 30 తేదీలు శని, ఆదివారములందు జరుపుటకును, మహాసభ కధ్యక్షత్వము వహింప బ్రాహ్మధర్మ ప్రచారకురాలగు శ్రీమతి జ్ఞానాంబగారిని గాని, గుంటూరు కళాశాలా పండితులను శ్రీయుత గోసుల పాటి వెంకయ్యగారిని గాని కోరుటకును మా గ్రామమునందలి స్త్రీ పురుష సమాజముల వారి యొక్కయు, మా ప్రాంతములందలి యితరసమాజములవారి యొక్కయు యాలోచనయు బడసి యుపపాదించు చున్నాము. కావున తేదీలను గూర్చియు, అధ్యక్ష నిర్ణయమునుగూర్చియు మీ సమాజాభిప్రాయమును తెలుపగోరుచున్నాము. సభ జరుగుట కెంతయో వ్యవధి లేనందునను, ఆహ్వానములు నెల్లరకు పంపుటకు నందజేయవలయుగావునను, డిశంబరు 5-వ తేదీ నాటికి తమ జాబులందునటుల దయచేసి పంపగోరుచున్నాము.

వట్టి సత్యనారాయణమూర్తి,
అధ్యక్షులు.
గూడపాటి సత్యనారాయణమూర్తి,
బ్రాహ్మధర్మప్రచారకులు.
తమ్మిశెట్టి వీరన్న
వెంపలి సత్యనారాయణమూర్తి,
కార్యదర్శులు.

ఆహ్వానసంఘము, మాధవరము, 30-11-34.

ఆల్ యిండియా వర్ణాశ్రమ స్వరాజ్య సంఘ

సప్తమవార్షిక సమావేశము

అహమదాబాదు నగరమున

ఈ డిశెంబరు చివర వారములో జరుగును.

జాయింటు సెక్రెట్టరిమిటరిపోర్టు రాజకీయభిప్రాయభేదాలకు ఎంత విరోధముగ నున్నదో మత విషయ సంరక్షణయం దంతకంటె అధ్వాన్నముగ నున్నది. సభా కార్యక్రమములు వల్లభాచార్య పీఠాధిపతులవారి బోధ సభాకార్య నిర్వహణార్థము అహమదాబాదుకు పోయి ఆహ్వానసంఘ నిర్మాణాది ప్రయత్నములు నొనర్చుచున్నారు.

మతసంబంధ మయిన బిల్లుల నిదివఱకు గవర్నరు జనరలు అనుమతిపయిన ప్రవేశపెట్టుట సభలో తీర్మానించిన పిదప గవర్నరుజనరలు అంగీకరించుట మున్నగు లాంఛనము లుండెను. ఇప్పుడా లాంఛనములు కూడ ఆవశ్యకము లేదని జాయింటు కమిటీవారు తీర్మానించిరి. ఇట్టివి మతాభివృద్ధి నభిలషించు వారికి చాల బాధాకరము. ఈవిషయమయి రాబోవు సభయందు తప్పక తగిన ప్రతిక్రియ ఆలోచింపబడును. సభావిషయమయి తెలిసికొన దగిన విషయములను.

సెక్రటరీ ఆల్ ఇండియా వర్ణాశ్రమ స్వరాజ్య సంఘవార్షిక సభాహ్వాన సంఘము, అహమదాబాదు అంత్రాయవలెను.

(సం) కనుపర్తి మార్కండేయశర్మ.

గుంటూరు

(స్వకీయవిలేఖరి)

శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంగారి ఉపన్యాసములు

గుంటూరు, డిసెంబరు 1:—

రాజమండ్రి వాస్తవ్యులగు శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు కనగాల పుస్తక భాండాగార వార్షికోత్సవమునకు వెళ్లి గుంటూరు వచ్చిరి. నిన్నటి రోజున బ్రాడీపేటలోని బ్రహ్మసమాజ మందిరములో సదరు సమాజంవారి యాజమాన్యమున సభ జరిగెను. శ్రీ లక్ష్మీ నరసింహంగారు కర్మకాండను గురించి ఉపన్యసించిరి. నేటిరోజు సాయంత్రము పురపాలక సంఘ పుస్తక భాండాగారావరణలో శ్రీయుత ఉన్నవ లక్ష్మీనారాయణ సంతులుగారి అధ్యక్షతను సభ జరిగెను. శ్రీ లక్ష్మీ నరసింహంగారు సంఘసేవను గూర్చి గంభీరోపన్యాసము గావించిరి.

విజయనగరము

(స్వకీయవిలేఖరి)

ఆంధ్రవిద్యార్థి మహాసభలు

విజయ నగరము, నవంబరు 29:—

ఆంధ్రవిద్యార్థి మహాసభలు ఈ పురమున శ్రీ మహారాజావారి కాలేజి ఆవరణయందు డిశంబరు 14, 15, 16 తేదీలందు జరుగును. సుప్రసిద్ధ ఆంగ్రులు కోలవెన్ను రామకోటీశ్వరరావుగారు ఈ సభకు అధ్యక్షులుగా నుండుదురు. డాక్టరు పట్టాభి సీతారామయ్య, పండిత కె. సంతానము, టంటూరు ప్రకాశ, శ్రీమతి టి. వసుంధరాదేవి మున్నగువారు ఉపన్యాసము లొసంగెదరని తెలియుచున్నది.

అమ్మవారి సంబరము-ఊరిలో అరెస్టులు

మొన్న ఆదివారం నాడు గావించిన మరిడెమ్మ యుత్సవము గ్రాంతపేటలో రిజర్వోయరి వద్ద ఒక రోడ్డులో నుండి వెళ్లనివ్వమని అక్కడవారు చెప్పుటయు, వారికి వీరికి రాజీ కుదురక రాళ్లవర్షము కురిపించుటచే సంబరము చెల్లా చెదరై పోయి అనేకమందికి గాయములు తగులుటయు, ఇందు తహస్సీల్దారుగారు, కనిస్టేబుల్సు కూడ గలరనియు వ్రాసియుండిమి. పోలీసువారు జాగ్రత్తగ దర్యాప్తుజేసి నేటికి 7 సరను అరెస్టు చేసినట్లు తెలుసున్నది. ఇంకను కొందరు ఊరిలో కనబడనందున దొరకలేదని తెలియుచున్నది ఇంకను దర్యాప్తు ముగియలేదు. మొదట నిర్బంధింపబడినవారి జామీనుపై విడుదల చేయుగలందుకు కూరిళ్ల సుందర రామయ్య, ప్లీడరుగారు సబ మేజస్ట్రేటుగారికి కోరగా అది నిరాకరింపబడెను. కాని సంబరము ఆరంభించిన గౌరవీధి, చిన్నవీధి వారలకు గ్రాంతపేట వారలకు మన స్పర్థలు పెరిగి ఒకరి నొకరు తూలనాడుచుండుట, త్రోసుకొనుట, కొట్టుకొనుట అక్కడక్కడ జరుగుచున్నట్లు తెలియుచున్నది. గ్రాంతపేట జట్కావారు, కూలివారు, పేస్ట్రీలు, ఊరిలోకి వచ్చుటకు భయపడుచున్నారు. నిన్న సాయంకాలము పాపము ప్లీడరు సుందరరామయ్యగారి బండి నాపి గౌరస్త్రీలు కొట్టినట్లు తెలియుచున్నది.

గొప్ప చెడుగుడి, కుస్తీ పోటీ పందెములు

బెజవాడతాలూకా

ఈడుపుగల్లు గ్రామములో

యువజనగ్రంథాలయమువారవున బోర్డింగుతో సహా ప్రవేశరుసుము (చెడుగుడికి) రు 4-8-0లు.
,, (కుస్తీకి) రు 2-8-0లు.
ఆట ప్రారంభము 28-12-34 వ తేదినుండి

బహుమతులు

(చెడుగుడికి) ఒక రోలింగు పెండికప్పు పెద్దది, ఆరు చిన్న పెండికప్పులు, ఆరు మెడల్సులు, ఒక చాంపియన్ మెడల్.

(కుస్తీకి) ప్రతి జోటిలోను గెలుపొందిన వారికి ఒక మెడల్, ఫైనల్సులో గెలుపొందిన వారికి పెండి కప్పు పెద్దది ఒకటి. ఓడినవారికి పెండి కప్పు చిన్నది ఒకటి.

నియమములు:— చెడుగుడికి టీముకు ఆరుగురుండవలెను. ఒకరు యక్స్ట్రాప్లేయరు ఉండవచ్చును. భోజనవసతులకు తగు యేర్పాటులు చేయబడును. ఆయా రుసుములను ది 21-12-34 తేదీలోగా వి. వెంకట్రామయ్యచౌదరి, ఈడుపుగల్లు డిటో పోస్టు కృష్ణా డిస్ట్రిక్టు అని పంపవలెను.

అంపైరు:— మాగంటి బాపినీడు చౌదరిగారు

మ-రా-శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారిచే కుస్తీ బహుమతులు యిప్పించబడును.

ప్రొఫెసర్ యస్. జి. రంగారావుగారిచే చెడుగుడి బహుమతులు యిప్పించబడును.

సర్వశ్రీనేని చినకామయ్యచౌదరి,
యువజనగ్రంథాలయ కమిటీ ప్రసిడెంటు.
ఈడుపుగల్లు, 20-11-34.

కర్నూలు

ఆరోగ్యవారము

కర్నూలు, నవంబరు 29:—

ఈ దినము ఉదయము 9 గంటలకు మునిసిపల్ ఆఫీసులో జిల్లాకలెక్టరుగారి అధ్యక్షతక్రింద కర్నూలు పౌరులపక్షి సమావేశమాయెను. ఆరోగ్యవారము జరుపుటకు ఏర్పాటులు గావింపబడెను. కలెక్టరుగారు అధ్యక్షులగను, జిల్లా డాక్టరుగారు సహాయ అధ్యక్షులగను, మునిసిపల్ కమిషనరుగారు కార్యదర్శిగను ఎన్నుకొనబడిరి. మునిసిపాలిటీవారు 60 రు. దీనికొఱకై మంజూరు చేసిరి. కొందరు చందాలు వేసిరి. ఆరోగ్యవారమును డిశంబరు 15 వ తేదినుండి 21 వ తేదివరకు జరుప నిర్ణయింపబడెను. (స్వ. వి.)

5 వ తెనాలి తాలూకా గ్రంథాలయ మహాసభ, గోవాడ

కూచిపూడి, నవంబరు 30:—

నవంబరు 28 వ తేదిని తెనాలి తాలూకా గ్రంథాలయ మహాసభ శరణు రామస్వామి చౌదరిగారి యధ్యక్షతక్రింద గోవాడలో జయప్రదముగా జరిగెను.

శ్రీ యధ్యక్షులవారు గ్రంథాల యావశ్యకతను గుర్తించియు నితర దేశములందలి గ్రంథాలయాభివృద్ధిని గమనించియు, మనదేశమునందలి గ్రంథాలయాభి వృద్ధిని సరించియు గ్రంథాలయముల వలననే జ్ఞానాభివృద్ధియగును గావున జ్ఞానమునకు నిలయములైన గ్రంథాలయముల నన్నిగ్రామములయందు నెలకొల్పుట అవసరమనియు, సాధారణ ప్రజలకుగూడ దెలియునట్లును, ఉత్సాహము కలుగునట్లును ఉపన్యసించిరి.

తరువాత కార్యదర్శిగారు నివేదికను జదివిరి.

తదుపరి ఈ దిగువ తీర్మానములు గావింపబడెను

1 తాలూకాగ్రంథాలయోద్యమమును తీవ్రోత్సాహముతో వ్యాపింపజేయుటకును గ్రంథాలయములు లేని గ్రామములలో స్థాపించుటకును తాలూకాప్రజల నీసభవారు హెచ్చరించుచున్నారు.

2 తాలూకాలోని గ్రామపంచాయితీలు పరపతిసంఘములు జిల్లాబోర్డువారు గ్రంథాలయములకు ధనసహాయ మొనర్చుటకు నీసభవారు కోరుచున్నారు

3 తాలూకాలోని ప్రతి గ్రంథాలయమును హిందీభాషా వ్యాపనమునకును రాత్రిపాఠశాల స్థాపనమునకును బూనుకొనవలయునని యీసభవారు కోరుచున్నారు.

4 హరిజనులకు గ్రంథాలయములలో ప్రవేశ మొసగి యుచితముగా గ్రంథముల నిండ్లకొసంగియు వారి సద్ధరింపవలయునని యన్నిగ్రంథాలయములను నీసభవారు హెచ్చరించుచున్నారు.

5 స్వదేశీయుద్యమమునకు బాటుపడుచు స్వదేశీవస్తు నిర్మాతలకు ప్రోత్సాహ పఱుపవలయునని ఈసభవారు తాలూకాప్రజల గోరుచున్నారు.

ప్రభుత్వప్రకటనలు జిల్లాగెజెటులును నన్నిగ్రంథాలయముల కుచితముగా నొసంగుటకు ప్రభుత్వమువారి నీసభవారు కోరుచున్నారు.

7 గ్రంథాలయము లన్నిటికి విరివిగా ధనసహాయ మొనర్చి ఈయుద్యమమును బలపఱుపవలయునని ప్రభుత్వమువారి నీసభవారు కోరుచున్నారు.

8 వ్యాయామసంఘముల నెలకొల్పి యువకులలో నుత్సాహము వృద్ధిచేయవలయునని గ్రంథాలయములనెల్ల నీసభవారు కోరుచున్నారు.

9 మహాపురుషుల వర్ధంతులు జాతీయపండుగలు మున్నగువానిని జరుపుచు జాతీయభావముల పెంపొందించుటకు నీ సభవారన్ని గ్రంథాలయములను గోరుచున్నారు.

10 మద్రాసు గ్రంథాలయ సంఘమువారిచే దయారుచేయబడినమాదిరి గ్రంథాలయచట్టము ఈ రాజధానియందున్న ప్రాముఖ్యమగు వివిధ దేశభాషలయొక్క వికాసమునకు దోహదమిచ్చునటులు గవ్వట్టుటలేదనియు, ప్రస్తుత దేశపరిస్థితులయం దభివృద్ధికి భంగకరముగానున్నదనియు నూతనములగు పన్నులవేయు ఎట్టిచట్టముగాని ప్రస్తుతము దేశము నాశరించియున్న ఆర్థిక దుర్భరస్థితియందు బ్రవేశపెట్టుట భావ్యముకాదనియు నీసభవారు తీర్మానించుచున్నారు.

11. గ్రంథాలయోద్యమవ్యాప్తికి నీతాలూకా కార్యనిర్వాహక సభవారు గ్రంథాలయ సేవాసంఘము నొకదానినిస్థాపించి యీ తాలూకాలో లేనిచోట్ల గ్రంథాలయములు నెలకొల్పుటకు నీసభవారు తీర్మానించుచున్నారు.

12. రాబోవు నూతన సంస్కరణలలో నాంధ్రరాష్ట్ర నిర్మాణమునకు నవకాశము లేకుండ జేసినందుకును, నూతన యుక్తశాసనములో నాంధ్రు లెక్కువగా గలిగిన బరంపురపట్టణం, జయపురం, పర్లాకిమిడి ప్రాంతములను దేశ్రీనందుకును ప్రభుత్వమువారిచర్యను ఖండించుచు నా ప్రాంతమున నెంటనే తిరిగి మద్రాసురాష్ట్రములో జేర్పవలయునని ప్రభుత్వమువారిని గోరుచున్నారు.

బీహారు-ఒరిస్సా వార్తలు

బీహారు కో-ఆపరేటివు కాంగ్రెసు

పాట్నా, నవంబరు 29:—

బీహారు-ఒరిస్సా సహకారపమేళన కాంగ్రెసు, మధ్యపరగణాలకు చెందిన రాయబహదూరు యస్. కె. కెల్కారుగారి అధ్యక్షతక్రింద ఛాప్రాలో తమ వార్షిక సమావేశమును జరుపును. చర్చకు రాగల ముఖ్యవిషయములలో యీ క్రిందివి యుండును; బీహారు ఒరిస్సా సహకార సంఘముల చిత్తుచట్టము, పాట్నా గురుకుల పర్సిటీ అధికారులు రూరలు యెకనమిక్సు కొరకు ప్రత్యేక శాఖను స్థాపింప కోరబడుట. ఈ సంఘసభ్యులకు తక్కువ వడ్డీతో అధికకాలము వరకు ఋణములనివ్వుడని ప్రభుత్వమును కోరుట మధ్య రాష్ట్రముల ఋణవిముక్తి చట్టము వలన పరించి వ్యావసాయిక ఋణబాధను తొలగించుటకు తగుశాసనములజేయుడని మనవి జేసికొనుట.

ఫలముల ప్రదర్శనము

బీహారు ఒరిస్సా విద్యాశాఖాంగ మంత్రి గౌ॥ యస్. ఎ. అజీజుగారి ప్రయత్నముల వల్ల ఆ రాష్ట్రమున ఒక ఫలప్రదర్శనము జరుపునని తెలియుచున్నది. ఇట్టి ప్రదర్శనములలో నిదిరోయిరాష్ట్రమున ప్రథమము ఫలోత్పత్తికి దోహదమొసగి వాని వ్యాపారమునకు గల అవకాశములను పరిశీలించుటకై యీ ఫలప్రదర్శనము జరుపబడనున్నది.

బీహారు సంస్కృత కాన్వొకేషను

ఎవరైనను ఒకటేసారిగాని, లేక నియమిత కాలమునం దప్పుడప్పుడుగాని రూ॥ 100లు సంస్కృత విద్యను ప్రోత్సహించుటకయి సంస్కృత సంఘమునకు యిచ్చినయెడల అట్టివారు సంస్కృత కాన్వొకేషనునకు వారి జీవితకాల మంతయు సభ్యులగను దగలరు. మరియుకాన్వొకేషను సభ్యులును, రిజిస్టరయియున్న పండితులును అనుభవించుచున్న హక్కులు, హోదాలను వారును అనుభవించుదురు. అని బీహారు, ఒరిస్సా సంస్కృతసంఘమువారిచే ఆమోదింపబడినతీర్మానమునకు బీహారు ఒరిస్సా (విద్యాశాఖాంగము) ప్రభుత్వము తమ సమ్మతినిచ్చెను.

బీహారులో విద్యాభివృద్ధి

1933 34 సం॥ విద్యాభివృద్ధినిగూర్చి తీర్మానించుచు, బీహారు, ఒరిస్సాప్రభుత్వము యిట్లు తెలుపుచున్నది. "1931 సం॥ జనవరినెలలో ప్రారంభింపబడి 1933 సెప్టెంబరునెలలో పూర్తియైన ప్రాథమిక విద్యామహాసభయొక్క నివేదికా ప్రచురణ చాల ముఖ్యమైన సంగతి. ఆ సభవారిచే చేయబడిన తీర్మానములలోగల ముఖ్యమైనవాని విద్యాశాఖ డైరెక్టరుగారు సూచించిరి. ప్రభుత్వమువారు వానినిగూర్చి చర్చతీసికొనుచున్నారు. ప్రైమరీ (క్రిందిమెట్టు) తరగతులకు మహాసభివారిచే ఆమోదింపబడిన పాఠములనే పఠింపవలసినదిగ ఉత్తరవులు పంపబడినవి. హెచ్. డిప్టీగారు ప్రాథమికవిద్యయు, బాలికావిద్యయు శ్రద్ధతో అభివృద్ధిపరచుటకు ప్రత్యేకముగ నియమింపబడిరి. స్థానిక స్వపరిపాలనాధికారులు యీ ప్రత్యేకాధికారికి తోడ్పడి ప్రాథమికవిద్యను జయప్రదముగ కొనసాగింపవలెనని కోరబడుచున్నారు.

ఆరోగ్యాధికారుల సభ

ప్రజారోగ్య శాఖాంగ మంత్రి గౌ॥ సర్ గణేశ దత్తసింగుగారు ప్రజారోగ్య శాఖకు చెందిన ఉద్యోగుల మహాసభకు ప్రారంభోత్సవమును డిశెంబరు 4 వ తేది జరిపెదరు.

శాంటాలులకు మద్యపానము చేయుట నేరముగ తోచుట లేదు

"శాంటాలు పరగణాలలో క్రైస్తవ మిషనరీలు ఘోరకార్యములు చేయుచున్నారు. వారు కలిసి చూచిన అనాదులకు మద్యపానమువలన గలిగెడి చెడ్డ ఫలితములను చక్కగ బోధించుచుండిరి. శాంటాలులు మద్యపానము పాపముగగాని, నేరముగ గాని పరిగణింపకుండినందువల్ల ఆమిషనరీల ప్రయత్నములు బూడిదలో దేసిన హోమమయ్యెను." అని 1933-34 సం॥ వార్షిక నివేదికయందు బీహారు ఒరిస్సా సంఘముల కమిషనరు తెలుపుచున్నారు. దేశీయసారాయిని తయారు చేసికొనుటకు ఆ అనాదులకు స్వల్ప అధికారము యివ్వబడి యుండెను. దానియం దేమార్పును జేయబడలేదు. ఆహక్కు పారిశ్రామిక ప్రదేశమున జనసమ్మర్దములో తీసివేయబడెను. అట్లుండియు పర్వదినములయందు లైసెన్సులేకయే ఆసారాయి తయారు చేయబడుచున్నది. నివేదింపబడిన ప్రదేశమున 93 కేసు అట్టిది యుండినవి. ఆకేసులలో అనాదులని మాత్రము 62 గలవు.

వివిధజాతులు స్నేహబాంధవ్యము గలిగియుండుటకు

1931 సం॥న జాతిసమితి యొక్క అసెంబ్లీ బ్రాడుకాస్టింగునకు చెందిన అనేక సమస్యలను గూర్చి విచారింపుడని పాటిను పట్టణములోని నానాజాతి ప్రజ్ఞాసహకారసంఘమును గోరియుండెను. తత్ఫలితముగ నొక చిత్తుచట్టము రెండు ముఖ్యోద్ద

జ యింటు వార్లమెంటరీ కమిటీ నివేదిక

2 వ అధ్యాయము

రాష్ట్రీయ స్వాతంత్ర్యము

(నిన్నటితరువాయి)

శాసనసభా వ్యవహార క్రమము

నిత్యకృత్య వ్యవహారపద్ధతి

(147) శాసనసభా సమావేశములను జరుపుట కును, అసమావేశములు జరుగవలసిన ప్రదేశమును నిర్ణయించుటకును, సమావేశమును పరిసమాప్తి కొంపించుటకును, శాసనసభను రద్దుచేయుటకును, గవర్నరు యథేచ్ఛగా అధికారము కలిగియుం డవలెనని శ్వేతపత్రములో సూచింపబడెను. ఈ విషయమును మేమంగీకరించుచున్నాము. శాసన సభయొక్క నిత్యకృత్యకార్యవ్యవహారపద్ధతులకు సం బంధించినవి మనమనిబంధనలనుశాసనసభవారేతయా రుచేసుకొనవచ్చునని శ్వేతపత్రములో చెప్పబడెను కాని గవర్నరు తన ప్రత్యేక బాధ్యతలకు సం బంధించిన విషయములలో వ్యవహారక్రమము యేవిధముగా జరుగవలెనో నిర్ణయించుటకై కొన్ని నిబంధనలను శాసనసభాధ్యక్షులతో సంప్ర దించి నియమించుకొనవచ్చును. శాసనసభవారు నియమించుకొన్నవియును నిబంధన శేషయినను గవర్నరు నియమించుకొన్న నియమనిబంధనలకు ప్రతికూలముగా నున్నయెడల అట్టి సందర్భములో గవర్నరుయొక్క నిబంధనలే చెల్లదగినవగును.

ద్రవ్యసంబంధమైన వ్యవహారక్రమము

(146) ఏదయినొక పన్నునుప్రజలకు విధించు విషయములోను, ఏదైన నొకద్రవ్య మొత్తమును ఒకవ్యవహారము నిమిత్తమై నిర్దేశించె నిమమునులోను, గవర్నరుయొక్క అనుమతిని పొందవలెను. అనగా సచివ సమేతుడయిన గవర్నరుయొక్క నిబంధనలే చెల్లదగినవగును.

ద్రవ్యసంబంధమైన వ్యవహారక్రమము

(146) ఏదయినొక పన్నునుప్రజలకు విధించు విషయములోను, ఏదైన నొకద్రవ్య మొత్తమును ఒకవ్యవహారము నిమిత్తమై నిర్దేశించె నిమమునులోను, గవర్నరుయొక్క అనుమతిని పొందవలెను. అనగా సచివ సమేతుడయిన గవర్నరు దానికి ఆంగీకరింపవలెను. పబ్లికు రెవిన్యూల ఆదాయాయ్యయ విషయములో యిట్టికట్టు పాట్లు ఉండుట ప్రభుత్వపరిపాలనకు పునాది వంటిది. ఆదాయాయ్యయ నిర్ణయముల విషయ ములలో యింగ్లాండు పద్ధతులను భారతదేశపు పద్ధతులను కొంత వ్యత్యాసము కలదు. సర్కారుయొక్క నిర్ణయపద్ధతులను సూచించెడి శాసన మొకటి ఇంగ్లాండులోకలదు. అట్టి శాసనము యిండియాదేశములో లేదు. పాలుపరి వ్యయ మొత్తములన్నియూ, "గవర్నమెంటుగ్రాంటులు" అను పేరుతో మంజూరుచేయబడుచున్నవి. ఈ గ్రాంటులను శాసనసభవారు ఆమోదించి మంజూరు చేయుచున్నారు. శాసనసభవారి అంగీకార తీర్మానమువల్లనే ఆ గ్రాంటు మొత్తము వ్యాజుపమ్మతముగా శాసింపబడినదై మంజూరు చేయబడుచున్నది. ఈపద్ధతివల్ల ఆదాయాయ్యయ వ్యవహారములన్నియు సక్రమముగానే పరిపాలింపబడుచున్నవి. ఈ పద్ధతికి భారతశాసనసభలు బాగుగా అలవాటుపడియున్నవి. కనుక యీ ద్రవ్య వ్యవహార పరిష్కారక్రమమును మార్చు చేయవలసిన యవసరము కనుపించుటలేదు శాసనసభవారు నిరాకరించి త్రోసివేసిన కొన్ని మొత్తములను తిరిగి వ్యయపట్టికలో చేర్చించి మంజూరు చేయుటకు రాష్ట్రీయ ప్రభుత్వమువకు యిప్పుడు అధికారము కలదు. ఈ యధికారమును యిక ముందుకూడ రాష్ట్రాధిపతులు చలాయించుచుండ గలరు.

వ్యయపట్టికలో సాలీనా సర్కారుఖర్చు పద్దులను నిర్ణయించుట

(147) సాలుపరి ఆదాయాయ్యయముల అంచనా లెక్కలలోనుండు ఉపశీర్షికలు మూడువిభాగములుగా నుండగలవు. (1) శాసనసభవారు చర్చించి విమర్శింపదగినట్టియు తమమన్మతి నిగాని అసమ్మతినిగాని తెలియజేయుటకుయోగ్యమైనవి. (2) గవర్నరు తన ప్రత్యేకబాధ్యతల నిర్వహణార్థమై అవసరమని నిర్ణయించెడి పద్దులు. మొట్టమొదటి తరగతిలో, (అనగా శాసనసభవారి అంగీకారముతో నిమిత్తము లేనట్టియు సభవారు చర్చింపదగినట్టియు) పద్దులు చాల ముఖ్యమైనవి కనుక వాటిని వివరముగా యీదిగువ పేర్కొనుచున్నాము.

(1) ఋణములకువడ్డీ చెల్లించుటకును ఋణ తీర్మానమునకై ప్రత్యేకింపబడు మొత్తములును (సింకింగ్ ఫండు మొత్తములును) ఋణములను సేకరించుటకును. ఋణభాగములను నిర్వహించుటకును ఋణములను ఇచ్చుటకును సంబంధించిన ఖర్చుపద్దును, రాజ్యాంగ విధానచట్టములో నిర్ణయింప బడిన ఖర్చుపద్దులను కోర్టు డిక్రీనమసరించిగాని పంచాయితీ పరిష్కారము నమసరించిగాని చెల్చింప వలసిన మొత్తము.

(2) గవర్నరుయొక్క జీతము ఆలవెన్సులు; (ఈ ఖర్చుపద్దులనుగూర్చి సభలో చర్చించుటకు గూడ వీలు లేదు); మంత్రులజీతములు అలవెన్సులు గవర్నరుగారి స్వంత సిబ్బందియొక్కగాని స్వంత కార్యదర్శితాలూకు సిబ్బందియొక్కగాని ఖర్చు మొత్తములు.

(3) జుడిషియల్ కమిషనరులయొక్కయు హైకోర్టుతాలూకుగాని చీఫ్‌కోర్టుతాలూకుగాని న్యాయము ర్తులయొక్కయు జీతములు పింఛనులున్ను. సదరు న్యాయమూర్తుల ఆశ్రితులకొంగబడు పింఛనులున్ను సదరు కోర్టులకు కావలసిన ఖర్చులకై మంత్రులతో సంప్రదించి గవర్నరుగారు నిర్ణయించెడి ఖర్చు పద్దులును.

(4) రాజ్యాంగ విధాన చట్టము ననుసరించి ఇండియా కార్యదర్శి నిర్వర్తించ వలసిన వ్యవహార భారములకు గాను, రాష్ట్రీయ ప్రభుత్వద్రవ్యములలోనుండి ఖర్చు వ్రాసి యివ్వవలసిన పద్దు మొత్తములును.

(5) పబ్లికు సర్వీసులో పనిచేయు కొందరు ప్రభుత్వాధికారులకు ఇవ్వవలసిన జీతములును, వారికిగాని వారిపై నాధారపడియున్న వారికిగాని యివ్వవలసిన పింఛనులును, అట్టివారికి యివ్వవలసియున్న తాతర మొత్తములును.

ఇవన్నియును శాసనసభవారి అంగీకారముతో నిమిత్తము లేకుండ సభవారు చర్చించి విమర్శించుటకు మాత్రమే అర్హమైన పద్దు మొత్తములు.

శాసన సభాంగీకారముతో నిమిత్తములేని ఖర్చుపద్దులు

(148) ఇంగ్లాండు దేశములో సర్కారువారి ఆదాయాయ్యయ అంచనా లెక్కలను (బడ్జెటును) పార్లమెంటు సభలో ప్రతిపాదించు సమయము పైజెప్పిన జీతభత్యములు మున్నగువవి తున్నియనుచేర్చి "కన్‌సాలిడేటెడ్ ఫండ్ చార్జెస్" (సమీకరణ మొత్తము) అను పేరుతో అంచనా లెక్కలలో చేర్చబడును. కాని యీ సమీకరణ మొత్తమునుగూర్చి పార్లమెంటు సభవారు సభలో చర్చించి విమర్శించెదరేగాని దానినిగూర్చి తమవోట్లను ఇచ్చి సమ్మతినిగాని అసమ్మతినిగాని తెలియజేయుటకు అధికారముండదు రాష్ట్రీయప్రభుత్వపు అంచనా లెక్కలలో పైజెప్పిన మొత్తము లన్నియును ఇంగ్లాండుదేశపు బడ్జెట్టులోని యీ సమీకరణ మొత్తమును పోలియున్నవి. కాని ఈరాష్ట్రీయ ప్రభుత్వపు బడ్జెట్టు లెక్కలలో అధికవిషయము లుగా మంత్రుల జీతబత్తెములకు పబ్లికు పర్విసు అధికారుల జీతబత్తెములు పింఛనులును, చేర్చబడు చున్నవి. కాని యటువంటి మొత్తములు పార్లమెంటు బడ్జెట్టులో కనుపించవు మంత్రుల జీతబత్తెములను శాసనసభవారి అంగీకారముతో నిమిత్తము లేని మొత్తములుగా చేర్చుట మంచిదనియే మా అభిప్రాయము. ఇంగ్లాండు దేశములో మంత్రులయొక్క వ్యవహారచర్యలను అప్పుడప్పుడు విమర్శించుటకై పార్లమెంటు సభలో కొంత అవకాశము కలుగు నిమిత్తము మంత్రుల జీతములపద్దును మంజూరు చేయకలసిన సందర్భములో నామకరణలదిమొత్తమును ఆపద్దులో త్గించవలసినదని యెవరయిన నొకసభ్యుడు కోరుచు వ్యయకర్తన తీర్మానము నొకటి ప్రతిపాదించును. ఆతీర్మానమును చర్చించు సందర్భములో మంత్రుల చర్యలను గర్హించి ఖండించుచుందురు. ఆ వ్యయకర్తనతీర్మానమును పురస్కరించుకొని మంత్రుల చర్యలను విమర్శించవలయునియే సభ్యుల యుద్దేశ్యము గాని మంత్రులజీతములను త్గించి వేయవలెనని యుద్దేశ్యము కాదు. కాని భారతదేశములో రాష్ట్రీయశాసనసభలకు మంత్రులజీతములను మంజూరుచేయు అధికారము ఒప్పంగబడుటవల్ల శాసనసభ్యులకు యధికారమును దుర్వినియోగము చేయునున్నట్లు మాకు తెలియవచ్చినది కొన్ని సందర్భములలో మంత్రుల జీతములను నిజముగానే పూర్తిగా రద్దుజేయుటకుగూడ శాసనసభ్యులు పూనుకొనిరని తెలియుచున్నది. ఈవిధముగ శాసనసభ్యులు అధికార ధ్వంసహరణము చేయుటవల్ల మంత్రులు తమపదవులకు రాజీనామా నీయవలసియుందురు. మరియొక మంత్రివర్గమును గవర్నరుగారు నియమించినప్పటికిని ఆ మంత్రివర్గముగూడ ఇట్టి పరిస్థితులలో వ్యవహరింపజాలదు. మంత్రుల జీతములను మంజూరు చేయు అధికారము యింగ్లాండులో పార్లమెంటు సభవారు పద్వినియోగము చేయుచుండగా, అట్టి అధికారమునే భారతదేశములోని రాష్ట్రీయ శాసన సభ్యులు దుర్వినియోగము చేయుచుండిరి. అధికార దుర్వినియోగమునకు యిదియొక దిగ్విజయమైన నిదర్శనము. ఒకఅధికారము యివ్వబడినప్పుడు, పరిపాలనా విధానము పురోభివృద్ధి సంగటకై సదరు అధికారమును వినియోగించు చుండవలెనేగాని పరిపాలనా చక్రమును స్తంభింపజేయుటకై వినియోగింపరాదు. కనుక శ్వేతపత్రములో చెప్పబడినట్లుగా మంత్రుల జీతబత్తెముల పద్దును శాసనసభవారి వోటింగుతో నిమిత్తములేని పద్దుగా ఉంచ వలెననియే మేము అంగీకరించు చున్నాము. శాసనసభవారి అంగీకారముతో నిమిత్తము లేనిపద్దుగా దానిని మినహాయించినప్పటికిని మంత్రివర్గముయొక్క వ్యవహార చర్యలను సభ్యులు చర్చించుటకు అనేక అవకాశములు ఉండనే యున్నవి.

పబ్లికు సర్వీసు అధికారుల జీతబత్తెముల పింఛనులు మున్నగునవి కూడ శాసనసభ్యుల ఓట్లతో నిమిత్తములేని పద్దులుగా మినహాయించడమైనది. ఈవిధముగా మినహాయించుటకు గల హేతువులను సందర్భములను 274వ పేరాలో విపులముగా విమర్శించెదము. గవర్నరు తన ప్రత్యేకబాధ్యతలను నిర్వర్తించుటకై కొన్ని ప్రత్యేకపు యేర్పాట్లు ఉండవలసియున్నవి. అట్టి యావశ్యకత కలదని బుజువు చేయుటకు విశేషవ్యాఖ్యాన మనవసరము లేదు.

శాసనసభవారి వోటింగుతో నిమిత్తములేని పద్దులలో మరియొకటి జేర్చవలసి యున్నది. శాసనసభాధికారమునుండి పూర్తిగా మినహాయింపబడిన ప్రత్యేక ప్రాంతముల పరిపాలనా విషయములో కావలసిన ఖర్చుమొత్తమును రాష్ట్రీయ ప్రభుత్వాదాయములోనుండి ఖర్చుపెట్టవలసివచ్చినను లేదా ఢిల్లీప్రభుత్వపు రెవిన్యూలోనుండి ఖర్చుపెట్టవలసి వచ్చినను సదరుఖర్చు మొత్తమునుగూర్చి సమ్మతినిగాని అసమ్మతినిగాని తెలియ జేయుటకు శాసనసభకు వోటింగు అధికారము ఉండకూడదు.

బడ్జెటుపద్దులను మంజూరుచేయువిధము

(139) పైజెప్పినరీతిగా మినహాయింపబడిన ఖర్చుపద్దులుతప్ప తదితరములయిన ఖర్చుపద్దులు యావత్తునుగవర్నమెంటువారి డిమాండులు(కోరెడి మొత్తముల)రూపమున శాసనసభలో ప్రతిపాదింప బడును. గవర్నరు తన ప్రత్యేకబాధ్యతలను నిర్వర్తించుటకు కావలసిన ఖర్చుపద్దులనుకూడ యీ డిమాండు మొత్తములతోచే ప్రతిపాదించును. అయితే ప్రత్యేకబాధ్యతలకు సంబంధించిన యీడిమాండు మొత్తములను సభవారు నిరాకరించేయెడల గవర్నరు స్వతంత్రించి ఆ పద్దులను మంజూరుచేయుటకు అధికారము కలిగియుండును. మిగిలిన డిమాండు మొత్తములన్నింటి విషయములలోను శాసనసభవారి తీర్మానమే అంత్యనిర్ణయముగా నుండును. ఈ విధముగా ఆయాపరిపాలనా వ్యవహారశాఖలకు కావలసిన ఖర్చుపద్దులను మంజూరుజేయు అధికారము రాష్ట్రీయ శాసనసభవారికి ఉండుటవల్ల అట్టి ఖర్చుపద్దులను శాసనసభ్యులు త్గించరచ్చును, లేదా ఆమోదింపవచ్చును, లేదా నిరాకరింపవచ్చును. ఈయధికారమును శాసనసభ్యులు కలిగియుండుటవల్ల మంత్రిమండలియొక్క వ్యవహారచర్యలను తమ యిష్టానుసారము నడిపించుటకు అధికారము కలిగియున్నారు. కాని రాజకీయ పార్టీలపట్లాటలు నుపురస్కరించుకొని పరిపాలనా వ్యవహారములను సాగకుండ శాసనసభ్యులు ఒకొక్కక్క స్వతంత్ర మయ్యధికార ధ్యతల నెరుంగక దుర్వినియోగము చేయరచ్చును. అట్టి చిక్కులనుగూర్చి మేము యిదివరకే ప్రస్తావించి యుంటిమి. కనుక మరల ప్రస్తావింప నవసరము లేదు. శాసనసభవారికి వోటింగు అధికారము లేకుండ చాల ఖర్చుపద్దులు మినహాయింపబడిన వనియు, అందువల్ల అనేక వ్యవహార విషయములలో శాసనసభకు బాధ్యతాధికారము తొలగిపోయినదనియు కొందరాక్షేపించియున్నారు. కాని, యీ ఆక్షేపణలు నిస్సారములైనవి. మేము పైజెప్పిన రీతిగా యింగ్లాండు దేశములోగూడ అట్టిఖర్చుపద్దులు పార్లమెంటు సభాంగీకారముతో నిమిత్తము లేకుండ మంజూరు చేయబడుచున్నవి భారతదేశపు రాష్ట్రీయ శాసనసభలకు మాత్రము మరికొన్ని క్రొత్తపద్దులుగూడ వోటింగు అధికారమునుండి మినహాయింపబడినవి. ప్రభుత్వమును కొంచెము భద్రముగా సాగించుటకై యీ క్రొత్తపద్దుల విషయములో సభవారికి వోటింగుఅధికారము తొలగింపబడినది. బాధ్యతాయుతప్రభుత్వము క్రమరీతిగా సాగుటకు పాండి అభివృద్ధిగాంచుటకు యీ కట్టుబాట్లుచేయుట ప్రస్తుతము అవసరమయినది.

శాసనాధికార విషయములో కౌన్సిలుసభకును అసెంబ్లీసభకును కలుగగల పరస్పర సంఘర్షణములు

(150) కొన్ని రాష్ట్రములలో రెండేసి శాసనసభామందిరములు ఉండగలవు. దిగువసభ లెజిస్లేటివ్ అసెంబ్లీ అనబడును. ఎగువసభ లెజిస్లేటివు కౌన్సిలు అనబడును. ఆదాయవ్యయ అంచనా లెక్కలలోని పద్దులన్నియును (డిమాండులు) సంజూరు చేయబడు నిమిత్తము దిగువసభయగు అసెంబ్లిసభలోనే మొట్టమొదట ప్రతిపాదింపబడవలెను. ఈపద్ధతి బాగున్నదని మాయభిప్రాయము. అసెంబ్లీసభతో సమానమయిన అధికారములు కౌన్సిల్‌సభకు ఉండజాలవు. అసెంబ్లీసభవారి తీర్మానములను పునర్విమర్శచేయుట మాత్రమే కౌన్సిలు సభయొక్క కర్తవ్యమైయున్నది. అసెంబ్లీసభవారు ఏవయినా తీర్మానములను త్రోసివరపడి దూరాలోచన లేకుండచేసినయెడల అట్టి తీర్మానములను వెంటనే అమలుపరచకుండ కాలయాపనము జరుగవలసినపుడు కౌన్సిలు సభయొక్క పునర్విమర్శనావసరము సాధనోపాయముగా అక్కరకు వచ్చును. అసెంబ్లీ సభవారు చేసిన తీర్మానమును లేదా ఆమోదించిన చట్టమును కౌన్సిల్ సభవారు నిరాకరించేయెడల అసందర్భ పరిస్థితి యొకటి యేర్పడగలదు. అట్టి సందర్భములో (రెండు సభలును భిన్నాభిప్రాయముగా తీర్మానించినప్పుడు) మూడుమాసములయిన తరువాత రెండు సభలును కలిపి ఒక జాయింటు సమావేశమును గవర్నరుగారు జరుపుటకు అధికారము కలిగియుండురు. ఈ జాయంటు సమావేశములో అధిక సంఖ్యాక సభ్యులు ఏ విధముగా తమ సమ్మతిని తెలియజేయుదురో ఆ విధముగా ఆ విషయము పరిష్కరింపబడవలె నని శ్వేతపత్రములో సూచింపబడెను కాని మూడు నెలలు గడువు చాలదని మా అభిప్రాయము. అంత స్వల్పమయిన గడువువలన ఎగువసభయగు కౌన్సిలుసభయొక్క అధికారమును పరిహాసాస్పద మొనర్చుటయగును. కనుక మూడునెలల వ్యవధిచాలదు. అధమపక్షము 12 మాసములయినను వ్యవధియుండవలెను. రాష్ట్రీయ శాసనసభలయొక్క సమావేశకాలము దీర్ఘముగా విస్తరించియుండక కొలదిగానేయుండును. అందువల్ల జాయంటుసమావేశము జరుపుటకు కాలవ్యవధి మూడుమాసములే యుండునని మన మూహింపజాలము. గవర్నరుయొక్క ప్రత్యేక బాధ్యతలకు సంబంధించిన పట్టియు లేదా, రాష్ట్రీయ పరిపాలనా వ్యవహారమునకు సంబంధించిన ఖర్చుమొత్తములను గూర్చినట్టియు చట్టమును త్వరలో అమలు పరుపక అట్టిజాయింటు సమావేశమును జరుపరలసినదని అసెంబ్లీ సభవారు కోరివయెడలనే జరుపవలెను. కాని అట్టిజాయింటు సమావేశములో క్రొత్తపవరణవేవియును ప్రతిపాదింప గూడదు లెండు శాసన సభలకును ఏ విషయములలో అభిప్రాయ భేదములు కలిగినవో ఆ విషయములకు సంబంధించిన పరిష్కార తీర్మానములను మాత్రమే ప్రతిపాదింపవలెను. ఈ జాయింటు సమావేశమునకు కౌన్సిల్ సభాధ్యక్షుడే అధ్యక్షస్థానాధిపత్యము వహించును. ఏపరిష్కార తీర్మానములను ప్రతిపాదింపవచ్చునో, వేనిని ప్రతిపాదింపగూడదో అతడే నిర్ణయించును. అతని నిర్ణయమే అవిషయములలో అంత్యనిర్ణయముగా నుండును.

అనుబంధము I

రాష్ట్రీయులలో లెజిస్లేటివ్‌సభలయందు సభ్యవర్గ ప్రమాణములు

గవర్నరు స్వతంత్రించి నామినేషన్ చేయునట్టి సభ్యులు	బెంగాల్	బీహారు	బొంబాయి	మదరాసు	సంయుక్త పరగణాలు
కనిష్ఠసంఖ్య	6	3	3	3	6
గరిష్ఠసంఖ్య	8	4	4	10	8
1 సాధారణనియోజకవర్గములు (ప్రజలచే నెన్నుకొనబడు సభ్యులు)	10	9	20	35	34
2 మహమ్మదీయుల తరపున (ప్రజలచే నెన్నుకొనబడు సభ్యులు)	7	4	5	7	17
3 యూరోపియనులు (ప్రజలచే నెన్నుకొనబడు సభ్యులు)	3	1	1	1	1
4 భారతీయ క్రైస్తవులు (ప్రజలచే నెన్నుకొనబడు సభ్యులు)	-	-	-	3	-
దిగువసభలోని అసెంబ్లీ సభ్యులు సింగిల్ ట్రాన్స్ ఫరబుల్ వోటు పద్ధతి ప్రకారము ఎన్నుకోదగిన సభ్యులు	27	12	-	-	-
వెరశి					
కనిష్ఠసంఖ్య	63	29	29	54	58
,, గరిష్ఠసంఖ్య	65	30	30	59	63

ప్రజలచే యెన్నుకొనబడు సభ్యులు ఆయా ప్రత్యేకసాంఘిక నియోజకవర్గములనుండి యెన్నుకొనబడుదురు.

సదరు కౌన్సిల్ సభ్యులను యెన్నుకోదగినట్టి వోటర్లఅర్హత మంచి ఆస్తిగలిగి బాగా స్థితిపరులైనవారికిని, ప్రభుత్వోద్యోగమునందు మంచి సర్వీసుగలవారికిని ఒసంగబడును ఈ వోటింగు అర్హతలు శ్వేతపత్రములోని 5 వ అనుబంధములోని 2వ భాగమునందు వివరింపబడియున్నవి.

ఓటర్లకుమాత్రమేకాక, అభ్యర్థులనగామనం డెవారికి కూడ సదరు అర్హతలన్నియును చక్కగా నుండవలెను. కాని స్త్రీలవిషయము లోనికి నిమ్నజాతుల విషయములోను, ప్రత్యేక సౌకర్యము లాసంగడి నియమము అందుపరిచెను. (ఇవన్నియును ఎగువ సభలోని కౌన్సిల్ సభ్యులకు ఎన్నికలను విషయములో చెప్పబడిన యంశములైయున్నవి.

(రెండవ అధ్యాయము ముగిసినది)

ఎదియో క్రొత్తది!

పెరల్ బార్లీ యొక్క పూర్తి మంచితనము

HUNTLEY AND PALMERS

BARLEY BISCUITS

రుచికరము మరియు పుష్టికరము.

ప్రొద్దు పొడుపువలె నమ్మకమైనది

ది నేషనల్ ఇండియన్ లైఫ్ యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్

హేసేశింగ్ ఏజెంట్లు:— మార్టిన్ అండ్ కంపెనీ, 12 మిషన్ రో, కలకత్తా

మా వద్దకువచ్చిగాని, మాకు వ్రాసిగాని వివరములను కనుగొన్నచో, మీయొక్కయు మీపై ఆధారపడియున్నవారి యొక్కయు భవిష్యద్రక్షణముకరించి ఎంత సులభముగా తగిన యేర్పాటు చేసుకొనవచ్చునో తెలియగలదు. విశాలముగ లాభము పంచు యీ కంపెనీలో జీవితము భీమా చేసికొనుము.

NATIONAL INDIAN LIFE INSS. Co. LTD.

మద్రాసు బ్రాంచి 12 సెకండ్ లైన్ బీచ్, మదరాసు.

ఛీఫ్ ఏజెంట్లు:— ఎ. యస్. ఎ. నాడార్, కే. పి. దేశికన్, యస్. కే. జి. పణికర్, తూత్తుకుడి, వెంకటరామ నిటి, తిరువనంతపురం

సబ్ ఆఫీసు బెజవాడ.

"కింగ్సులా వర్తమాని"

(ఇది ఒక వారపత్రిక)

సం॥ చందా పోస్టేజీతో రు 3 లు

ఇందు దేశవార్తలున్ను, ఇండియాదేశములో యుండు 7 హైకోర్టుల తాలూకున్ను, ప్రీవీ కౌన్సిలువారి తాలూకున్ను, ముఖ్యమైనటువంటివన్ని, ఇంగ్లీషు భాష రానివారికి తెలియతగ్గటువంటివన్ని, శిక్షలు, క్రిమినలు, రిజిస్ట్రీ తీర్పుల యొక్క సారము బాలురకుకూడ అర్థమగునటుల వ్యాకరణసూత్రములు విసర్జించి, సులభశైలిని దేశీరివాజు మాటలతో, యీ పత్రిక ప్రచురింపబడును. మద్రాసు యిస్టేట్ల లేండు ఆక్టుపయినిన్ని, గ్రామ ఉద్యోగస్థుల ఆక్టుపయినిన్ని, విలేజి పంచాయితీకోర్టు ఆక్టుపయినిన్ని జారీకాబడు అన్ని తీర్పులయొక్క సారము విధిగ ప్రచురించబడును. ఒక తీర్పుయినను మినహాయించబడదు. కలయోనారు చందా సైరము యీ పిసువ్రాయబడు చిరనామాకు మనీ ఆర్డరు మూలముగ పంపవలెను. వి. పి. పద్ధతిని సౌమ్యవసూలు చేయబడనేందు.

కింగ్ అండు కో., లా పబ్లిషర్సు, 8 వ నంబరు టపాపెట్టె, విశాఖపట్టణము.

మద్రాసు హైకోర్టు

జూడికేచర్

ఆర్డినరి ఒరిజినల్ సివిల్ జూరిస్‌డిక్షన్

సి. యస్. నెం. 47 ఆఫ్ 1929.

వాది:—మల్లిపూరి కట్టయ్య.

ఎదిరి

ప్రతివాదులు:— 1 యస్. వి. వెల్లియప్పన్ చెట్టి, 2 యస్. వి. అరుణాచలం చెట్టి.

ఇందువల్ల తెలియజేయునదేమనగా, దిగువ నుదహరింపబడిన అస్తులు, 1924 సంవత్సరము డిసెంబరు 18 వ తేదీ మంగళవారము సాయంత్రము 4 గంటలకు మద్రాసు పెరియమెట్టు బారక్సు రోడులోని 13, 14 నెంబర్ల ఆవరణములోను, మర్డూం షెరీఫ్ సెకండ్ లైన్‌లోని 11, 12 నెంబర్ల ఆవరణములోను, మద్రాసు ఆఫీషియల్ రిఫరీగారిచే బహిరంగముగా వేలముజేయబడును.

మద్రాసు హైకోర్టు ఆఫీషియల్ రిఫరీగారి ఆఫీసులోను, ప్రతివాదుల తరపు వకీలుగారయిన టి. ఆర్. శ్రీనివాస అయ్యంగార్ గారి ఆఫీసు, మద్రాసు, తంబు చెట్టి వీధిలోని 6 వ నెంబరులోను, ప్రాక్లమేషన్ కాపీలు ఉచితముగా నొసగబడును.

అస్తుల వివరము.

1. కవాట సంఖ్య (ప్రొతది 25) క్రొత్తది 13 గల యిల్లు ఖాళీస్థలము. మద్రాసు పెరియమెట్టు, బారక్సు రోడులోని పశ్చిమభాగపు వరుసలో నున్నది.

2. మునిసిపల్ డోర్ నెం. (ప్రొతది 26) క్రొత్తది 14 గల యిల్లు ఖాళీస్థలము. ఇది మద్రాసు పెరియమెట్టు సెకండ్ లైన్ మర్డూంషెరీఫ్, డోర్ నెంబరు 1 గల బారక్సు రోడులోని పశ్చిమభాగపు వరుసలో నున్నది.

(3) మునిసిపల్ డోర్ నెం. (ప్రొతది 7) క్రొత్తది నెం. 11, 12 గల యిల్లు ఖాళీస్థలము ఇది మద్రాసు పెరియమెట్టులో యిప్పుడు మర్డూంషెరీఫ్ సెకండ్ లైన్ అని పిలువబడుచున్న బారక్సు రోడునందలి ఉత్తరభాగపు వరుసలో నున్నది.

టి. ఆర్. శ్రీనివాస అయ్యంగార్, ప్రతివాదుల తరపు అడ్వకేటు.

శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానము, మంగళగిరి

నూత్తరమునున శ్రీ కృష్ణదక్షిణావర్త శంఖమునకు యీ దేవస్థానము ప్రసిద్ధి చెందియున్నది. భక్తులకు ఆ శంఖమును దర్శించు భాగ్యము లభింప చేయుటకు రా బోవు వైకుంఠైకాదశి ఉత్సవములో 15-12-1934, 16-12-1934, 17-12-1934 తేదీ ను దేవాలయములో నా శంఖము ప్రదర్శింపబడును.

తూములూరి నాగభూషణరావు, యెజ్యూటివు ట్రస్టీ.

బొంబాయి సోషలిస్టు నాయకుని అరెస్టు

మానవ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు యెదుట హాజరు పెట్టబడుట

బొంబాయి, డిసెంబరు 3:—

బొంబాయి చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు వారంటు ననుసరించి పూనాలో అరెస్టు చేయబడిన రాష్ట్రీయ కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ కార్యదర్శి యగు ఎస్. ఎమ్. జోషీగారు నేడు హుడవప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు కోర్టులో హాజరు పెట్టబడెను. ఈయన 124 ఏ. ఐ. డి. సి. ననుసరించి అరెస్టు చేయబడెను. కొంతకాలము క్రిందట ఎమ్. ఎన్. రాయ్‌గారి స్మారకోత్సవముల సందర్భమున ఆయన యొసంగిన ఉపన్యాసము రాజద్రోహకరముగా నున్నదని ప్రాసిక్యూషనువారి వాదము. (అ. ప్రె.)

పంజాబు సోషలిస్టు పార్టీవారి సభ

దేశములో శాఖలు యేర్పఱచుటకు యేర్పాటు చేయుట

లాహోరు, డిసెంబరు 3:—

పంజాబు రాష్ట్రీయ కాంగ్రెస్ సోషలిస్టు పార్టీవారి మొదటి కార్యనిర్వాహకవర్గ సభ నిన్న బ్రాడ్‌లా హాలులో జరిగెను. సోషలిస్టు పార్టీ సభ్యులు భారత శాసనసభలో చేయవలసిన పనియు, దేశములో పార్టీయొక్క శాఖల నేర్పఱచుట ప్రయత్నమును విచారింపబడెను.

తమసంఘములను సోషలిస్టు పార్టీయొక్క శాఖలుగా నంగీకరింపవలసిన దని లాహోరు, ఫిరోజ్‌పూరు, రావల్‌పిండి, రోటక్, మున్నగు ప్రదేశములనుండి వచ్చిన దరఖాస్తు లంగీకరింపబడెను.

రాష్ట్రములో పార్టీయొక్క శాఖల నేర్పఱచు విషయముగూడ విచారింపబడెను. ఇందుకై మున్షి అహమ్మద్ దీన్‌గారును, రామచంద్రన్‌గారును రాష్ట్రమంతటను పర్యటనము గావింపవలెనని తీర్మానింపబడెను.

ఫిరోజ్‌పూరులో రెండు సోషలిస్టుపార్టీల వారికి గలిగిన తగాదా విచారింపబడెను. ఇందు విషయమై మధ్యవర్తి నివేదికను సభవారు విచారించిరి. ఈ విషయమునందు అది నిర్ణయమొసంగుటకు అహమ్మద్ దీనుగారు నియమింపబడిరి.

రాష్ట్రీయకాంగ్రెస్ సోషలిస్టు పార్టీయొక్క క్రొత్త ఎన్నికలు ఈనెల 23 తారీఖున జరుగును. (అ. ప్రె.)

సం॥ రా॥ తాకట్టు ఆస్తి బిల్లు

రెండవ రీడింగు ముగిసెను

లక్నో, డిసెంబరు 3:—

11గంటలనుండి చర్చ జరిగిన పిదప, నేటి దినము 25 సవరణలను చర్చించి, తుదకు 2వ రీడింగు నేటిమధ్యాహ్నము పూర్తియయ్యెను.

చివరకూ రామోదింపబడి చట్టమగు లోపల, తప్పులున్నవని చట్టము నురల శాసన సభకు పంపకుండ, మొదటే చేయవలసిన సవరణలను, దిద్దుళ్లను చేయుట మంచిదని ప్రభుత్వము వారి యభిప్రాయము. నేను 2 మాట్లు ప్రభుత్వమువారి కక్కువ వోట్లువచ్చెను.

డిసెంబరు 6వ తేదీ సంయుక్తరాష్ట్రముల క్రొత్తగవర్నరు ప్రమాణము గైకొనును. చాల మంది శాసనసభ్యు లచ్చటికి పోవచ్చును. కనుక ఆనాడు సమావేశ ముండదని అధ్యక్షుడు ప్రకటించెను. (అ. ప్రె.)

స్త్రీహంతకురాలు తప్పించుకొనిపారిపోవుట

లూథియానా, డిసెంబరు 3:—

మున్నిఅమ స్త్రీ, తన్ను మొదట ప్రేమించి తరువాత అలక్ష్యము చేసిన యువకుని యొక్క 4 యేండ్ల పసిబాలుని చంపినందుకై, కేసు విచారణ కొరకు జైలులోనుంచబడెను. జైలుగోడదూకి ఆమెపారిపోవుట ఇటీవల చాల పంచలకము కలుగచేసినది. ఆమె యెటు బోయెనో ఎవ్వరికి తెలియదు. (అ. ప్రె.)

"జాతి సమితియొక్క వాణిజ్యపులెక్కలు," 1933

పై నూతన సంపుటము జాతిసమితియొక్క ఆర్థిక విజ్ఞానసేవా తత్పరులచే ప్రచురింపబడినది. 85 దేశములలో 1931, 32, 33 సం॥ లందు విదేశవ్యాపారము ఎట్లుండినదో విభాగించుచున్నది. ప్రపంచ మొత్తపు వాణిజ్యములో నూటికి 95 పాళ్లు యింగా జేర్చబడియున్నది.

విదేశవాణిజ్యమున కలయికలు వానిపోకడలు యిటీవలి సం॥లలో ఎట్లు మారియుండెనో అది యు యిందు విశదపరచబడి యున్నది. తత్ఫలితములు వ్యక్తిగత దేశములపై ఎట్లు తేలినియు కరతలామలకముగ జేయబడినవి.

ప్రతిదేశమొక్క ఎగుమతి దిగుమతులను తదితర వాణిజ్యసంబంధమైన విషయములను ఆసంపుటమున పొందుపరచి యుండుటయే గాక వానిని ఇతరదేశములతో గూడ పోల్చి (తారతమ్యములు) జూపింపబడి యున్నది. ప్రపంచ ఆర్థికమును పరిశీలించుటకై యీ సంపుటములోని విషయములే సేకరింప బడినవి.

సకలదేశములకును యీసంపుటము అత్యావశ్యకముగ నుండగలదు.

సుభాష్‌బోసుగారి యాగమనము

తండ్రి మరణవార్తనిని స్తబ్ధుడగుట

ఆరోగ్యము పూర్వముకంటె కొంచెము బాగున్నది

కరాచీ, డిసెంబరు 3:—

పట్నివారి వాయువిమానములో సుభాష్ చంద్రబోసుగారు నేటి సాయంకాలము 6-30 గంటలకు కరాచీలో దిగెను. విమానమునుండి దిగగానే తండ్రి స్థితినిగూర్చి ఆదుర్దాగా ప్రశ్నించెను. మరణవార్త తెలియగానే చాల దుఃఖపడెను.

అసోసియేటెడ్ ప్రెస్‌వారడుగగా తనభావములు వారూహించుకొనవచ్చునని చెప్పి యూరకుండెను.

రాత్రి 10-15 గంటలకు శోద్‌పూరు బయలుదేరి వెళ్లి రాత్రి యచ్చట గడపి మంగళవారము మధ్యాహ్నము కలకత్తా చేరును.

సుభాష్‌బోసుగారు కరాచి చేరగానే సింధు రాష్ట్రీయ కాంగ్రెస్‌సంఘాధ్యక్షుడగు డా॥ చైత్ రామ్‌గారును, కార్యదర్శియగు ప్రొఫెసర్ ఘనశ్యామ్‌గారును, ఇద్దరకు కరాచీ మేయరుగా నుండిన జమ్షెడ్ మెహతాగారును ప్రత్యుత్థాన మొనరించిరి. తండ్రివిషయమై కడపటివార్త చేరినదాయని జమ్షెడ్ మెహతాగా రడుగగా లేదని బోసుగారు చెప్పిరి. అంతే జమ్షెడ్ మెహతాగారు జానకీబోసుగారి మరణవార్త నెరింగించిరి. సుభాషుబోసుగారు దుఃఖపూరితనయనుడై కొంతకాలమువరకు మాటలాడజాలకపోయెను. భారతదేశమునకు తన్ను తిరిగి రానిమ్మని వచ్చినవార్తను ప్రొఫెసర్ ఘనశ్యాముగారు చూపించగా మొదట విషయాన్నాలో కాన్సులు ప్యాస్‌పోర్టిస్వదలపలేదనియు కాని తన తండ్రిస్థితి చాల ప్రమాదకరముగా నున్నదని వచ్చిన వార్త చూపి సరాసరి తాను కలకత్తా వెళ్లెదనని చెప్పినప్పుడు ప్యాస్‌పోర్టిస్వ వసీకరించెననియు బోసుగారు చెప్పిరి.

తన ఆరోగ్య మెట్లున్నదని యడుగగా పూర్వము కంటె యిప్పుడు కొంచెము నయమేగాని కడుపునొప్పి యింకను వచ్చుచునే యున్నదనియు, డిసెంబరులో ఆపరేషను చేసికొనవలెనని యనుకొను చుండెననియు బోసుగారు చెప్పిరి. ఇప్పుడు భారతదేశమునకు వచ్చినాడు గనుక యిచ్చటి వైద్యులను ఆలోచించి కార్యపద్ధతుల నిర్ణయింతునని ఆయన చెప్పెను.

బి. ఎస్. సాస్మల్‌గారి మరణవార్తనిని బోసుగారు చాల దుఃఖించిరి.

అధికారులు బోసుగారి సామానును జాగ్రత్తగా సోదాచేసి 'ఇండియన్ స్ట్రగిల్' అనుపేర ఆయన ప్రచురించుచున్న గ్రంథముయొక్క టైపుచేయబడిన ప్రతులను తీసికొనపోయిరి.

జమ్షెడ్ మెహతాగారు వాయువైరుగాక్రియ మీద బోసుగారితో కొన్ని నిమిషములు సంభాషించిరి. కస్టమ్సు శాఖవారు సుభాషుబోసుగారి సామానులను జాగ్రత్తగా పరికించిరి. సి. ఐ. డి. వారు ప్రకటన నిలుపుండి యుండిరి. కస్టమ్సు ఉద్యోగియొక్క ప్రశ్నలకు బోసుగారు ప్రత్యుత్తరము చ్చుచువచ్చెను. కాని పేరుమాట లేమియు ఆయన మాటలాడలేదు. (అ. ప్రె.)

పాట్నా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ

బొంబాయినుండి నాయకులు బయలుదేరి వెళ్లుట

బొంబాయి, డిసెంబరు 3:—

పాట్నాలో జరుగు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ, పార్లమెంటరీబోర్డు సభలలో పాల్గొనుటకు శ్రీయుతులు వల్లభభాయ్ పటేలు, శ్రీమతి సరోజినీదేవి, నారిమెన్, రాజగోపాలాచారి, భూలాభాయ్ దేశాయ్‌గారలు నేటిరాత్రి కలకత్తా మెయిలులో బయల దేరి వెళ్లిరి. (అ. ప్రె.)

రాయచూర్ జిల్లా

కరువున కేర్పాట్లు

హైదరాబాదు, (డక్కను) డిసెంబరు 3:—

పడమట వానగాలి మోసగించినను, అక్టోబరు నెలలో రాయచూర్‌జిల్లాలో కరువు చోట్లలో మంచి వర్షములు కురిసెను. రాగిపంట పుష్కలముగానే యున్నది. వ్యవసాయదారుల చేతినిండ పనియున్నది. భక్తి కేమి లోటుండదు. కాని, ఒకచేట అట్టి కరువు సంభవించినను ప్రభుత్వమువారందులకు తగు ఏర్పాట్లు చేయుచునే యున్నారని ప్రభుత్వప్రకటన తెలుపుచున్నది. ఆర్థికస్థితి సరిలేని యీ జిల్లాలో పరాకుగానున్న లాభములేదని ప్రభుత్వమువారికి గోచరించెను. ప్రభుత్వమువారు రాకపోకల యభివృద్ధికొఱకు 8 లక్షలు వెచ్చించుచున్నారు. ఈ విధానమువలన కరువు ప్రదేశములవారికి పనులు దొరుకును. జిల్లాబోర్డువారు గ్రామనిర్మాణముల కొరకని 30 నేలవేరే ఖర్చుపెట్టుచున్నారు. 1.01 లక్షల టకావి పంచిపెట్టబడెను. 1.05 లక్షలు ఎక్కువ గ్రాంటొసగబడెను. గ్రామములో నీటివసతుల నేర్పరచుటకు బావులు త్రవ్వించుటకు, రోడ్లుచేయుటకు ముఖ్యముగా ప్రయత్నములు చేయబడుచున్నవి. (అ. ప్రె.)

జవహర్‌లాల్ నెహ్రూ విడుదల

పార్లమెంటులో ప్రశ్నోత్తరములు

బెంగుళూరును మైసూరు సంస్థానమున కొసంగువిషయమై ప్రభుత్వ వైఖరి

లండను, డిసెంబరు 3:—

శ్రీమతి కమలానెహ్రూ చాల జబ్బుగానున్నందున పర్ సామ్యుల్ హోరుగారు తన పూర్వ నిర్ణయమును పునర్విచారించి జవహర్‌లాల్ నెహ్రూగారిని విడుదల చేయించుట హేయముగా నుండునని పార్లమెంటు సభలో హేల్సుగారు చెప్పిరి.

భార్యచెంత నుండుటకుగాను ఎండకాలములో కొంతకాలము జవహర్‌లాల్ నెహ్రూగారు విడుదల చేయబడి యుండిరనియు, వైద్యుల సలహా ననుసరించి ఆమెను వారమున కొకటి రెండు సారులు చూచుటకు గాను ఆమెయుండు ప్రదేశమునకు దగ్గరగా నున్న చెరసాలకు యిటీవల ఆయన మార్చబడెననియు పర్ సామ్యుల్ హోర్‌గారు ప్రత్యుత్తర మొసంగిరి. ఇంతకంటె యెక్కువ హేతుకార్యములను పండితున కొసంగవలెనని తాను ఇండియా ప్రభుత్వము వారికి సలహానీయ సంసిద్ధుడై యుండలేదని ఆయన చెప్పెను.

టాంగసేరీని తిరువాన్‌కూరువారికిచ్చుట

టాంగసేరీని తిరువాన్‌కూరు సంస్థానమున కొసంగకూడదని ఆ పట్టణవాసులు పెట్టిన దరఖాస్తు విషయమై వెజ్జివుడ్‌గారును, ఆథాల్ ప్రభ్వియు ప్రస్తావింపగా ఇండియా ప్రభుత్వమువారు యిందు సమయమై మద్రాసు ప్రభుత్వమువారి యభిప్రాయములకుగాను వేచియున్నట్లు తనకు తెలిసెనని పర్ సామ్యుల్ హోరుగారు చెప్పిరి.

బెంగుళూరును మైసూరుసంస్థానమున కొసంగుట

బెంగుళూరు ప్రజలు బ్రిటిష్ పౌరసత్వమును విసర్జించి మైసూరు పౌరులు కావలెనని కోరు ప్రయత్నములు జరుగుచున్నట్లు తనకు తెలియదని హోరుగారు ఆక్టోల్ ప్రభ్వికి ప్రత్యుత్తరమొసంగును చెప్పెను.

ఘెరేషనులో చేరుటకు ఎరగా బ్రిటిష్ బెంగుళూరును మైసూరువారికి యిచ్చివేయు సూచనకు తీవ్రప్రతిఘటనము కలదని హోరుగారికి తెలియజేశారని సోమర్‌విల్లిగా రడిగిరి.

బెంగుళూరు విషయమై తా ననేక ప్రశ్నలకు ప్రత్యుత్తరమొసంగి యుండెననియు, సోమవిల్లిగారు చెప్పినది యదార్థముకాదనియు హోరుగారు చెప్పిరి.

ఆడిబోరన్ మెంటు ప్రతిపాదనద్వారా బెంగుళూరు, టాంగసేరీల విషయమును తాను ప్రస్తావించెదనని సోమవిల్లీగారు ప్రకటించిరి. (రూటర్)

విమానము రొంపిలో దిగబడుట

మేజర్ మిడ్‌గారిమరణము

కలకత్తా, డిసెంబరు 3:—

కలకత్తాకు అక్కిట్టెటు సర్వేయర్ జనరలను, బెంగాలు విమానపక్షబృందపు సభ్యులను అగు, మేజర్ హెచ్. ఆర్. మిడ్‌గారొంటిగా విమానముపై నెలరుచు యాత్రలోపమువలన విమానము రొంపిలోపడి మరణించిరి.

5 గంటలకు డంకం విమానకేంద్రమునుండి, విమానము బయలుదేరెను. ప్రేక్షకులందరు దాని వంక చూచుచునే యుండిరి. వారి భార్యలూడ వారిలోనుండెను. విమానము భూమివంకకు, నిలువున త్రాలుచుండుట కాననయ్యెను. కన్నుదెబ్బమాత్రమున అదికనబడలేదు. తరువాత విమానకేంద్రాలయాధికారు లేదో యాపదకలిగి యుండవచ్చునని యనుమానపడి వెంటనే ఆవైపుకు పరుగెత్తిరి.

యంత్రము రొంపిలో కొన్ని అడుగుల వరకు దిగబడి యుండెను. మేజర్‌గారి ఒకచెయ్యి మాత్రము కనబడుచుండెను. తరువాత ప్రయత్నపడి, శవమును బయటికి లాగిరి. (అ. ప్రె.)

చక్రవర్తి జూబిలీ

మే 6-వ తేదియు, మరియొకరోజును సెలవు దినములు

క్రొత్త ఢిల్లీ, డిసెంబరు 3:—

చక్రవర్తిగారి సింహాసనారోహణ పంచవింశతి మహోత్సవ సందర్భమున మే 6-వ తేదిని, మే 6 తేదినుండి 18-వ తేదీలోపుగ మరియొకదినమును సెలవొసగబడును. (అ. ప్రె.)

గ్వాలియరు మహారాణి శిశురక్షణ కేంద్ర మేర్పరచుట

క్రొత్త ఢిల్లీ, డిసెంబరు 3:—

రిజెంటుగానున్న గ్వాలియరు మహారాణిగారు కాలముచేసిన గ్వాలియర్ రాజామాతైయగు మేరీ కమలారాజా సింధియా స్మారకార్థము ఢిల్లీలో అత్యావసరమగు శిశురక్షణకేంద్రమును ఏర్పరచుటకు కొంతధన మొసగిరి. ఈ కేంద్రము విలింగ్డను ఆసుపత్రికి సంబంధపడియుండును. దీనికి రాజామరి తనపేరొసగబడును. (అ. ప్రె.)

ప్రభుత్వ నిర్బంధ విధానమునకు అసమ్మతి

యు. పి. రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘము వారి తీర్మానము

విలింగ్డన్‌గారు సభలో ప్రవేశింపగానే సభ్యులు వెడలిపోవలెననుట

లక్నో, డిసెంబరు 3:—

విల్లింగ్డన్ ప్రభువు రాజ్యకాలములో ప్రారంభింపబడిన తీవ్రనిర్బంధ విధానమునకు అసమ్మతి దెలుపుటకు శ్రీ ప్రకాశ్‌గారి యధ్యక్షతను సమావేశమైన సంయుక్త రాష్ట్రీయ కాంగ్రెస్ కార్యనిర్వాహకవర్గమువారు రాజీనామాను సూచించుచు తీర్మానించిరి. భారతశాసనసభా ప్రారంభమున నుపన్యసించుటకు విల్లింగ్డన్ ప్రభువు సభలో ప్రవేశింపగానే కాంగ్రెస్ సభ్యులందరును వెడలిపోవలెనని వారు సలహానిచ్చిరి. ఇందు నిమిత్తమై పార్లమెంటరీబోర్డు వారు తగిన ఉత్తరవులు జారీ చేయవలెనని సభవారు కోరుచున్నారు.

గఫూర్ ఖానుగారు వార్ధా వెళ్లుట

నేటి ఉదయము ఖాన్ అబ్దుల్ గఫూర్ ఖానుగారు వార్ధాకు బయలుదేరి వెళ్లిరి. (అ. ప్రె.)

పోలీసు దళము: గవర్నరు ప్రశంస

కాన్సిటేబులుల పాఠశాలను తెరుచుట

నాగపూరు, డిసెంబరు 3:—

15 ఏండ్లనుండియు నీరాష్ట్ర (మధ్యరాష్ట్ర) చరిత్రను గమనించిన వారందరు, పోలీసువారెట్టి కష్టముల నెదర్కొనవలసి వచ్చినో ఎరుగుదురు. సత్యాగ్రహులతో, ఓపితోను, సహనము కోల్పోవక మెలగవలసివచ్చెను. శాసనోల్లంఘనసమయమున పోలీసువారి కెదురుతిరిగిన జనసమూహాల నెదర్కొనవలసి వచ్చెను. అటువి సత్యాగ్రహులందు అడజాతు లందరు ఏకమై తొందరగలిగించిరి. నివృత్తపాతమునకు ధైర్యమునకు పరీక్షగా సాంఘికద్వేషములు వేరే, చెలరేగెను. వీటినన్నిటిని నిశ్చలముగా నెదుర్కొనిన పోలీసుదళము, ఎట్టి సైన్యముయొక్క పొగడ్తకైనను అర్హము.

ఎంతశక్తి మంతమగు పోలీసు దళమైనను ప్రజలకు దానియందు నమ్మకము లేనంతవరకు సరిగా పనిచేయుట అసంభవము. అక్రమ మొనరించిన వారికే శత్రువుగాని నిరపరాధులకు మిత్రమును, కాపుదలయు నని పోలీసు చర్యల వలన ప్రజలకీ వరకు విశదమైయుండును. కాని క్రింది పోలీసుద్యోగుల కెక్కువ శిక్షణమును, విద్యయున్న కాని ప్రజలలో నట్టి నమ్మకమును సుహృద్భావమును నెలకొనుట అసంభవమను నభిప్రాయము ప్రబలియుండుటచే కాన్సిటేబులుల కొక పాఠశాల యేర్పరుపబడినది." అని గవర్నరుగారు కాన్సిటేబుల పాఠశాలను తెరుచు సందర్భమున నుపన్యసించిరి.

ఎడ్వర్డ్ జాలను ప్రాట్‌గారికి ఇండియన్ పోలీసు మెడలు నొసగిరి.

"ఈ రాష్ట్రములో పోలీసువారికిని ప్రజలకును గల పరస్పర నమ్మకమునకు స్నేహభావమునకు ముఖ్యమగు కారణము, మంచి చదువుకొన్న వారిని పోలీసుద్యోగములలో చేర్చుకొనుటవలన కలిగిన సత్ఫలితము లే. కాన్సిటేబులుల కేర్పరుపబడిన పాఠశాలలో వారి నిర్గుణను, ప్రజలయెడ నెట్లు నడుచుకొనవలసిన విధమును, వారికి ముఖ్యముగా బోధింపబడును." అని ఇన్‌స్పెక్టరు జనరలుగారు చెప్పిరి. (అ. ప్రె)

మెడికల్ విద్యార్థుల సమ్మె

"మేట్రన్" దూషించినందుకు

కలకత్తా, డిసెంబరు 3:—

కాంప్‌బెల్ వైద్యపాఠశాల విద్యార్థులు సమ్మె చేసిరి. విద్యార్థినులను, ఇద్దరు విద్యార్థులు తప్ప తక్కినవా రెవరును తరగతులలో ప్రవేశింపలేదు. దీనికి కారణము, రాత్రిసమయమున వంతు ప్రకారమిరువురు పనిచేయుచుండగా మేట్రన్ వారిని దూషించెను. సూపరింటెండెంటుతో తెలుపుకొనగా మేట్రన్ చర్యలనే సమర్థించెను.

గేట్లవద్ద పోలీసువారు కాపలా గాయుచున్నారు. (అ. ప్రె.)

31 అడుగుల తిమింగలము

అస్థి పంజరము నేలలో దొరుకుట

అలహాబాదు, డిసెంబరు 3:—

అలహాబాదు జిల్లాలో డోరియా సంస్థానమునందు, 31 అడుగుల పొడుగుల తిమింగిలముయొక్క అస్థిపంజరము, గ్రామస్థులు చూపినచోట త్రవ్వగా దొరికెను. కాళ్లు 10 అడుగుల పొడుగున్నవి. వెంటనే దానిని రాజాగారిదగ్గరకు కొనిపోయిరి. దానిని పరీక్షించుటకు జంతుశాస్త్రజ్ఞులు పిలువబడిరి. (అ. ప్రె.)

జూదమునకు 20 అరెస్టులు

అలహాబాదు, డిసెంబరు 3:—

జూదమాడినందులకై పోలీసువారు 20 మందిని అరెస్టుచేసిరి. (యు. ప్రె.)

"పనికిమాలిన రాజ్యాంగవిధానము"

నిమ్నజాతి సభా కార్యదర్శి ఖండనము

భారతీయుల కొసంగబడిన వాగ్దానములు బూటకములు

జస్టోర్, డిసెంబరు 3:—

యునైటెడ్ ప్రెస్‌వారి కొసంగిన ప్రకటనలో అఖిలభారత నిమ్నజాతుల ఫెడరేషను కార్యదర్శి రసికలాల్ విశ్వాస్‌గారిట్లు తెలుపుచున్నారు:

జాయింటు పార్లమెంటరీ కమిటీవారిసిఫారసులు చాల బాగున్నవని అఖిలభారత నిమ్నజాతి ఫెడరేషను వారి పేర చేయబడిన విజ్ఞాపనమును నేను చూచినాను. భారతదేశమునందలి అన్నిపక్షములవారును తీవ్రముగా ఖండించినపంస్కరణములను అభిమానదృష్టితో జూచి నిమ్నజాతిసంస్థవారు చాల సంకుచిత జాత్యభిమానమును ప్రకటించిరని స్పష్టమగుచున్నది శ్వేతపత్రమువలనను సైమన్ కమిషనువారి సూచనలవలనను ఆంగ్లేయులకు గలగు లాభములకంటె ఈ నివేదికవలన వారికి గలుగు లాభములు చాలపొద్దుపట నిస్సందేహము.

సంస్కరింపబడిన రాజ్యాంగ విధానము నేతిబీ కాయవంటిది. బ్రిటిషువారి నిజమైన యుద్దేశ్యములను సఫలపరుచుకొనుట కది యుద్దేశింపబడినది. భారతీయులకు పదేపదే చేయబడిన వాగ్దానములు పట్టిబూటకములని యిందు మూలకముగా తెలియుచున్నది. ఇంతపనికిమాలిన రాజ్యాంగ విధానమును యెవ్వరును అభిమాన దృష్టితో చూడజాలరు. దేశ ప్రజలలో కలహములు పెట్టుట కది యుద్దేశింపబడినది. దేశమునందలి వివిధసంఘములను కలహించుటకు వీలగు రక్షణలు దానిలో చాలిన్ని యున్నవి.

భారత నాయకులు సమయముకు తగినట్లు ప్రవర్తించి భారతీయుల సదభిప్రాయమే ఆంగ్లేయులకును, యితర విదేశీయులకును తగినరక్షణయని స్పష్టపరుతురు గాక! (యు. ప్రె.)

అఖిలపక్ష సమావేశ మనవసర మనుట

కాంగ్రెసువారిపై రంగయ్యరుగారి ధ్వజము

కాంగ్రెసువారి వైఖరివలన రక్షణ లేర్పడినవట!

ఢిల్లీ, డిశంబరు 3:—

యునైటెడ్ ప్రెస్‌వారితో మాటలాడుచు అఖిలపక్షసమావేశమువలన లాభము లేదని సి. ఎస్. రంగయ్యరుగారు చెప్పిరి.

ప్రభుత్వమువారు ప్రతిఘటనమార్గమును విరమింపలపనిచో నిట్టి సభ యావశ్యకము లేదని ఆయన చెప్పెను.

కాంగ్రెస్‌పద్ధతికి వ్యతిరేకముగా నున్న పార్టీలందరును ఏకమై కాంగ్రెసువారిని ప్రతిఘటింపవలసిన యావశ్యకత యెంతయేనియు కలదని ఆయన చెప్పెను.

రాష్ట్రీయ పోలీసుశాఖను స్వతంత్రముగా నుంచెద నని యిటీవలనె విల్లింగ్డన్‌గారు పోలీసు సభలో చెప్పియుండిరి. కావున నూతనరాజ్యాంగ విధానమును భగ్నము చేయు ప్రయత్నములను సాగనివ్వకుండుట విల్లింగ్డన్ గారియుద్దేశ్యమనుట స్పష్టమని ఆయన చెప్పెను.

కాంగ్రెస్ వైఖరివలన ప్రభుత్వమునా రిన్ని రక్షణలను, మినహాయింపులను యేర్పరుపవలసిన వచ్చినదని ఆయన చెప్పెను. హిందువులు కాంగ్రెసు పక్షకంటె బహు కలవారని రుజువైన తప్ప ప్రభుత్వమువారు భారతదేశమునకు స్వరాజ్య మివ్వరని ఆయన చెప్పెను. జాయింటుకమిటీ నివేదికలో గల అనేక రక్షణలు అఖిల భారత హిందూ జాతీయ పార్టీ బలమునకు నిదర్శన మని ఆయన చెప్పెను. రాష్ట్రీయ శాసనసభలలో కాంగ్రెసువారు యొక్కవగా చేరి డీలేరా పద్ధతుల నవలంబింపకుండ చేరుటయే ఈ పార్టీ యుద్దేశ్యమని ఆయన చెప్పెను.

కాంగ్రెసువారు ప్రభుత్వమువారికి సహకారము చేయు పద్ధతి నవలంబించినచో రక్షణలు కాగితముమీద మాత్రమే యుండి యెప్పుడును అమలులోనికి రావని ఆయన చెప్పెను. ఆలస్యముగా కుండ ఫెడరేషనును యేర్పరుపవలె నని ఆయన కోరెను. (యు. ప్రెస్)

కాశీ మహారాజుగారు

మాళవ్యాగారిని చూడవచ్చుట

అలహాబాదు, డిసెంబరు 3:—

కాశీ మహారాజుగారి రిప్పటికివచ్చి, మాళవ్యాగారిని చూచుటకు వారి గృహమునకు పోయిరి.

గంటసేపు మాళవ్యాగారి ప్రక్కన ఉంటివారి ఆరోగ్యమును గురించి కనుగొనుచుండిరి. వారి ఆరోగ్య మిప్పుడు చాల అభివృద్ధి చెందినది.

మలోజాస్టిమరు

బొంబాయి, డిసెంబరు 3:—

లండనునుండి టపాకొనివచ్చుచు డిసెంబరు 2-వ తేదీ ఏడెకలో దిగెను. ఆ మధ్యాహ్నమే యిచ్చటనుండి బయలుదేరెను.

సాధారణ పరిస్థితులలో బొంబాయి, గురువారం రాత్రి 8 గంటలకు చేరవచ్చును. మరుసటిదినము బాలర్డుపియరు నుండి బయలుదేరి ఆస్ట్రేలియాకు పోవును. (అ. ప్రె.)

ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెస్ మహాసభ

విశాఖపట్నములో 30, 31 తారీఖులలో జరుగును

అధ్యక్షుని నామినేషను 15 తారీఖులోగా చేరవలెను

విశాఖపట్నం జిల్లా కాంగ్రెస్ సంఘాధ్యక్షులగు విశ్వనాథంగారు యిట్లు వ్రాయుచున్నారు.

ఈ సంవత్సరము విశాఖపట్నములో రాష్ట్రీయ కాంగ్రెస్ సభను జరుపుటకు ఆంధ్ర రాష్ట్రీయ వర్కింగుకమిటీవారు తీర్మానించిరి. సభ 30-31 తారీఖులలో జరుగును. కావున సభాధ్యక్షుని నామినేషన్లను జిల్లా కాంగ్రెసు సంఘములవారు 15 తారీఖులో గాపంపవలెనని కోరబడుచున్నారు. (తింతి.)

సరిహద్దునకు విశ్వవిద్యాలయము

ఖర్చధికమని గవర్నరు తెలుపుట

పెషావరు, నవంబరు 3:—

సరిహద్దురాష్ట్రమునకు ప్రత్యేక విశ్వవిద్యాలయ మవసరమను కోర్కె ఇస్లామియా కాలేజి వార్షికోత్సవమున వెల్లడింపబడెను. గవర్నరు రాల్ఫ్‌గ్రిఫిత్‌గా రధ్యక్షత వహించిరి. హాలంతయు హర్షధ్వనులతో నిండిపోయెను. ప్రిన్సిపాలు గత సంవత్సర మాపంథ యొనరించిన కార్యములను గూర్చి చెప్పుచు ఉద్యోగముల కొఱకే విద్య యను భావము మానవలెనని తెలిపిరి. కైబరు యూనియనుపాధ్యక్షులు విద్యార్థుల తరఫున గవర్నరుగారికి స్వాగత మొసగిరి. మొత్తమిమీద ఉపన్యాసకు లందరు, రాష్ట్రమునకు ప్రత్యేక విశ్వవిద్యాలయము కావలెనని వెల్లడించిరి.

కాలేజి ఘనకార్యముల కుష్ఠధ్యానుబద్ధమును ప్రశంసించుచు, కాలేజి ప్రత్యేకవిశ్వవిద్యాలయము, హోదా పొందువిషయమున తనకు వారి యెడల సానుభూతిగలదనియు, కాని ఖర్చధికమనియు చెప్పిరి. ఉద్యోగములమీద ఆధారపడు భావమును పిల్లలకు గలుపకూడ దనియు, స్వశక్తిపైన ఆధారపడుట నేర్పవలెనని చెప్పిరి.

మంత్రియగు సర్ అబ్దుల్ ఖయూంగారు, కాలేజీపునాదిరాయి వేసినది ఒకసుప్రసిద్ధ ఆంగ్లేయుడే యనియు, అతనితో సాటియగు ఆంగ్లేయుడే (అనగా గవర్నరే) కాలేజిని విశ్వవిద్యాలయముగా నొనరించవలెననియు, గవర్నరుగారన్నంత వ్యయాధిక్య మిమిడియుండదనియును నుడివిరి.

తరు అబ్దుల్ ఖయూంగారతిథులకందరికి విందొనర్చిరి. (అ. ప్రె.)

డాక్ సమ్మె

2000 మందిక్రొత్తవారిని నియమించుట

కలకత్తా, డిసెంబరు 3:—

పమ్మెదారులలో నొక్కడును పనిలోచేరకపోయినను డాక్‌లో పనిమాత్రము యథాప్రకారము జరుగుచునే యున్నది. 2000 మంది క్రొత్తవారిని నియమించిరి. కాని ఏ స్ట్రీమరులోను నిండుసంఖ్య లేదు. (అ. ప్రె.)

కొచ్చిన్ హార్బరు ఒడంబడిక తాత్కాలికమే

క్రొత్త ఢిల్లీ, డిసెంబరు 3:—

కొచ్చిన్ రేవుపేచ్చు రెవిన్యూ ఆదాయము పంపకమువిషయమున మేము పంపినవార్త సరిగా లేనందుకు విచారము తెలుపుచున్నాము.

క్రొత్త ఢిల్లీ సమావేశము కుదిరిన ఒడంబడిక తాత్కాలికమైనదే. వివిధప్రభుత్వముల యిష్టమప్రకార మదియింకను మార్చుచెందవచ్చును. (అ. ప్రె.)

సంగీత సమావేశము

బాల సరస్వతి' ఈ కృష్ణయ్యరుగార్లకు టాగూరుగారు యోగ్యతాపత్రముల నొసగుట

కాశి, డిశంబరు 3:—

సుప్రసిద్ధ దక్షిణదేశ నాట్యకత్తె యగు బాల సరస్వతీ, నాట్య ప్రదర్శనము నేడు జరిగెను. హిందీలో ఆమె పాడినపాట అందరును చాల మెచ్చుకొనిరి.

ప్రత్యేక ఆహ్వానముపైన అచ్చటికి వచ్చియున్న రవీంద్రనాథు టాగూరుగారు, బాల సరస్వతికిని, ఈ కృష్ణ అయ్యరుగారికిని యోగ్యతాపత్రముల నొసగిరి.

ఓంకార నాథుగారి పాట కొరకు ప్రేక్షకులు క్రిక్కిరిసిపోయిరి, వారి మాలోక్ సంగీతాలాపన చాల రమ్యముగ నుండెను.

డలీప్ చంద్రపేది (పంజాబు), శత్రుంజయ ప్రసాద్, గార్ల గానమును, గోపీనాథ్ పట్వర్ధన్ (పూనా), యూరోపుకు పోయి ఇటీవలనే వచ్చిన రమేశ్‌చంద్ర తాకూరు, వారి సోదరులగు ఓంకారనాథుగార్లతో కలిసి రాగిణీదేవియొనర్చిన నాట్యమును వచ్చినవారికి మంచియుత్సాహము గలిగించెను.

ధరంపూరు మహారాజుగారును, సుల్తాన్ అహమ్మద్‌గారును 1500 రూ. 151 రూ. నేకుదయ మొసగిరి. (యు. ప్రె.)

న్యాయస్థానవార్తలు

కరుంగుళి పార్సెలు హత్యకేసు

ప్రీవీ కౌన్సిలునకు అప్పీలుచేయుట కనుమతి

హైకోర్టువారు నిరాకరించుట

మదరాసు, డిశంబరు 4:—

కరుంగుళి పార్సెలు హత్యకేసునందు ఉరిశిక్ష విధింపబడిన రామానుజ అయ్యంగారను ముద్దాయితరపున ప్రీవీ కౌన్సిలునకు అప్పీలుచేయుటకు అనుమతి నొసగవలెనని కోరుచు, దాఖలుచేయబడిన దరఖాస్తునందు, న్యాయమూర్తులు కార్నిషు, బరన్, లక్ష్మణరావుగార్లు గల ఫుల్ బెంచివారిదమున తీర్పుచెప్పిరి.

ఈకేసు విషయము లిజవరకే ప్రకటింపబడెను. భర్తను వదలి తనతో లేచివచ్చి నివసించుచున్న సీతమ్మ యను యువతిని హానీచేసెనను నేరమునకు గాను ముద్దాయి, హైకోర్టు క్రిమినలు సెషన్సులందు విచారింపబడి, జూరీయం దధిక సంఖ్యాకులచే నేరస్థుడుగ నిర్ణయింప బడెను. ప్రధాన న్యాయమూర్తి సదరు నిర్ణయము నంగీకరించి ముద్దాయికి ఉరిశిక్ష విధించెను. విచారణయం దశాస్త్రీయమగు సాక్ష్యము దాఖలుచేసుకొనబడె ననియు, అందుచే జూరీ, తప్పు నిర్ణయము నొసర్చి యుండవచ్చుననియు, ముద్దాయి తరపున ఆక్షేపణలురాగా, అడ్వకేటు జనరలైన యాక్షేపణల విచారించి, సరి న్యాయశాస్త్ర విషయములు హైకోర్టు వారిచే విచారింపబడినవని అనుమతిపత్రము నొసగెను. ప్రధానన్యాయమూర్తియు మరి ఆర్గురు న్యాయమూర్తులును అవిషయములను విచారణ చేయుట కొక ప్రత్యేకపు కోర్టుగ నేర్పరుపబడిరి. కాని వారిలో ప్రధానన్యాయమూర్తియు మిగిలిన వారిలో అధిక సంఖ్యాకులును, అడ్వకేటు జనరలునకు, అట్టి అనుమతిపత్రము నొసగుట కధికారము లేదని త్రోసివేసిరి. కాని వెంటనే ప్రధాన న్యాయమూర్తి, ఆక్షేపింపబడినసాక్ష్యము శాస్త్రీయమైనదా కాదా, అశాస్త్రీయమైనచో, ఏమి చేయవలను. అను విషయమును విచారించుటకు న్యాయులు కార్నిషు, బరన్, లక్ష్మణరావుగార్లను ఫుల్ బెంచిగ నేర్పరచిరి. వారిలో నిర్వురు, ఆక్షేపితమగు సాక్ష్యము ఎవిడెన్సు ఆక్టు 27 సెక్షను క్రింద శాస్త్రీయమైనదని నిర్ణయించిరి. లక్ష్మణరావుగారు అశాస్త్రీయమైనదని నిర్ణయించిరి. కాని, ఆ సాక్ష్యమును వదలివేసినను, ముద్దాయి నేరస్థుడనిచెప్పుల కితరసాక్ష్యములగలదనియు కనుక శిక్షను మార్చ నవసరము లేదనియు తీర్పుచెప్పిరి. ఆతీర్పుపై ప్రీవీకౌన్సిలునకు అప్పీలుచేయుటకు అనుమతినిగోరుచు ముద్దాయితరపున నీదరఖాస్తు దేబడెను.

న్యాయమూర్తు లీదరఖాస్తుపై తీర్పుచెప్పుచు అప్పీలున కనుమతినొసగుటకు వీలులేదని దెలియజేసిరి. లెటర్సుపేటెంటు 41 వ క్లాజునందు క్రిమినలు కేసులలో ప్రీవీకౌన్సిలున కధికార మొసగబడెను. కాని అంతకుముందుగా హైకోర్టువారి అనుమతియుండవలెనని మరతు గలదు. కనుక, అనుమతినొసగుటకు అవసరమగు లక్షణము లీకేసునందు గలవా లేవాయను విషయము నాలోచింపవలసియున్నది. క్రిమినలు కేసులలో, ప్రీవీ కౌన్సిలును అప్పీలు కోర్టుగ పరిగణింపరాదని, ప్రీవీ కౌన్సిలువా రనేక తీర్పులలో హెచ్చరించియుండిరి. 44 ఇండియన్ అప్పీళ్లు 137 పేజీయందు ప్రకటింపబడిన తీర్పులో వారిటుల జెప్పిరి. "క్రిమినలు దావాలలో ప్రీవీ కౌన్సిలును, సామాన్యపు అప్పీలు కోర్టుగ పరిగణింపరాదు. ముద్దాయి నేరము నొనర్చెనా లేదాయను విషయమును, సాక్ష్యమును బట్టి నిర్ణయించుటలో, క్రింది కోర్టు సరియైన నిర్ణయమునకు వచ్చెనా లేదాయను విషయమున ప్రీవీకౌన్సిలువారు సాధారణముగ జోక్యము గలిగించు కొనరు. కాని న్యాయశాస్త్ర నిబంధనలకు వ్యతిరేకముగనాని, అట్టి నిబంధనల ననుసరింపకుండెనాని, క్రింకోర్టువారు ప్రవర్తించిన యెడల ప్రీవీకౌన్సిలువారు అప్పీలులో జోక్యము గలిగించుకొనవలసి యుండును. అట్టి సందర్భములలో గూడ ప్రతిచిన్న విషయమును జోక్యము గలిగించుకొనరు. అట్టి అశాస్త్రీయప్రవర్తన వలన చాలనష్టము గలిగినపుడును, చాలఅన్యాయము జరుగనున్నపుడును మాత్రమే జోక్యము గల్గించుకొనెదరు. కేవలము అశాస్త్రీయమగు సాక్ష్యము కొంత దాఖలుచేసుకొనబడెనని మాత్రమున ప్రీవీకౌన్సిలువారు జోక్యము గలిగించుకొనరు. అట్టి అశాస్త్రీయమగు సాక్ష్యమును దాఖలుచేసుకొనుట వలన గొప్ప అన్యాయము జరిగినపుడు మాత్రమే ప్రీవీకౌన్సిలువారు అప్పీలులో జోక్యముగల్గించుకొనెదరు."

ముద్దాయితరపు అడ్వకేటు ఈ రెండు కారణములమీద నే ప్రీవీ కౌన్సిలునకు అప్పీలు చేయుటకు అనుమతి గోరియుండిరి. (1) ఎవిడెన్సుఆక్టు 27 వ సెక్షను కు, మేమొనర్చిన వ్యాఖ్యానము తప్పనియు, అట్టి తప్పువ్యాఖ్యానమువలన ముద్దాయి నేరము అంగీకరించెనని ఆరోపించు అశాస్త్రీయమగు సాక్ష్యము దాఖలుచేసికొనబడుట తటస్థించెననియు, (2) ఎవిడెన్సుఆక్టు 167 సెక్షను నీకేసునకు వర్తింపచేయుట అశాస్త్రీయమనియు,

27 వ సెక్షనునకు, మాలో అధికసంఖ్యాకులు గావించిన వ్యాఖ్యానము సరియైనది గాకపోయినను, ఆవిషయము ఇప్పుడీ కేసువందంత ముఖ్యమైనదిగాదు. ఎందుచేత నవగా, ఆక్షేపితమగు సాక్ష్యమును తీసివేసినను, ముద్దాయి నేరమును స్థిరపరచుటకు, తగినంత ఇతర సాక్ష్యము గలదనీ, మేమందర మేకాభిప్రాయులమై తీర్పుచెప్పితిమి. క్రిందికోర్టు నిర్ణయమును ధ్రువపరుచుటకు తగినంత ఇతర సాక్ష్యమున్నయెడల, నిర్ణయమును మార్చ నక్కర లేదల ఎవిడెన్సు ఆక్టు 167 సెక్షను వలన స్పష్టమగును. హైకోర్టు క్రిమినలు సెషన్సులలో జూరీచే విచారింపబడిన కేసుల కది వర్తింపదని ముద్దాయితరపు వాదన. కాని ఆ వాదన ఋజువుచేయుటకు తగినంత బలమగు ప్రమాణము గన్పింపదు.

ముద్దాయితరపు వకీలు చెప్పినటుల, ఈ కేసులో దేబడిన సమస్యలు చాల ప్రధానమైనవే. కాని, 44 ఇండియన్ అప్పీళ్లు 137 పేజీలోని తీర్పులో ప్రీవీ కౌన్సిలువారు నిర్ణయించిన సిద్ధాంతములను సంతృప్తిపరుచుటకు తగిన విషయములులేవు గాబట్టి అనుమతి నొసగుటకు వీలులేదు. విచారణలో దాఖలు చేసుకొనబడిన ఇతర సాక్ష్యము అశాస్త్రీయమైనదని ఆక్షేపింపబడలేదు. ముద్దాయి నేరమును ధ్రువపరుచుట కాసాక్ష్యమేజాలును. కనుక అప్పీలునకు అనుమతిని నిరాకరించుచున్నాము. అని న్యాయమూర్తులు తీర్పుచెప్పిరి.

* * * *

ప్రీవీకౌన్సిలును ప్రత్యేకపు అనుమతిని కోరనుండుట

మదరాసు, డిశంబరు 4:—

కరుంగుళి పార్సెలు హత్యకేసునందు ప్రీవీకౌన్సిలునకు అప్పీలుచేసుకొనుటకు హైకోర్టువారు ముద్దాయికి అనుమతిని నిరాకరించుటచే అప్పీలును దాఖలుచేసికొనుటకు ప్రీవీకౌన్సిలువారికిగల ప్రత్యేకాధికారమును పురస్కరించుకొని ప్రత్యేకపు అనుమతి నొసగవలసినదని గోరుచు ప్రీవీకౌన్సిలునందు దరఖాస్తు దాఖలుచేయబడునని దెలియుచున్నది. ఈ విషయమును ప్రభుత్వమువారికి దెలిపి శిక్షనములుజరుగుటను ఆపియుంచవలసినదని ప్రభుత్వమువారి కిదివరకే దరఖాస్తు చేయబడెను.

* * *

ఆదోనీ హత్యకేసు

ఉరిశిక్షలు తప్పుట

(న్యా॥ కర్టన్ వెక్, కార్నిషుగార్ల యెదుట)

మదరాసు, డిశంబరు 4:—

ఆకోనీ తాలూకా, కల్లుదేవరకొండ గ్రామమునందరిగిన కూనీ నేరమునందు శిక్షింపబడిన ముద్దాయిలు గావించుకొనిన అప్పీలునందు న్యాయమూర్తులు కర్టన్ వెక్, కార్నిషుగార్లు దినమున తీర్పుచెప్పిరి.

ఈకేసునందు ముద్దాయిలు వల్లురు (1) చిన్న అయ్యపరెడ్డి (2) బి. లక్ష్మీరెడ్డి (3) కె చిన్నరాముడు (4) కుర్చాలుల్లుగాదు అనువారు. వీరందరును కల్లుదేవరకొండగ్రామవాస్తవ్యులు. బోయ కర్రోలు అనునతను ఆగ్రామమున పబుయొక్క నేవకుడు. మునసబునకును ముద్దాయిలకును చిరకాలముగా విరోధముగలదు. కర్రోడు నాల్గువత్సరములనాడు, మొదటి ముద్దాయిని చెప్పుతో కొట్టెను. అంతకు 2 వత్సరములనాడు, 1 వ ముద్దాయియొక్క తండ్రినిగూడ అటులనే చెప్పుతో కొట్టెను. గతమే 23 తేదీన 4 వముద్దాయి వచ్చుచుండగా గ్రామచావడివద్ద కూర్చొనియున్న కర్రోడు, కాలుచాచి కాలితో ముద్దాయిని తాకెను. అందుపై నాయిర్వురకును వాగ్వాదము జరిగెను. 4 వ ముద్దాయి వెళ్లిపోయి కొంతసేపటికి మిగిలిన ముద్దాయిలతో తిరిగి వచ్చి కర్రోడిని పట్టి కొట్టిరి. 1, 2, ముద్దాయిలు గొడ్డళ్లతో కొట్టిరి. 3, 4 ముద్దాయిలు కర్రలతో కొట్టిరి. ఆ త్రోవను పోవుచున్న మలకప్ప అను దర్జీ మనిషి అడ్డము రాగా ముద్దాయి లాతనిగూడ కొట్టిరి. కర్రోడు స్మృతి తప్పి పడిపోయెను. తరువాత స్మృతి రాకుండగనే ఆ సాయంత్రము మరణించెను అని పోలీసువారి ఆరోపణ.

తాము నిర్దోషులమనియు, గ్రామమున సబుకు తమపై గల విరోధముచే, ఈ కూనీకేసును తమపై నారోపించెననియు వారించిరి. నేరమును విచారణచేసిన జిల్లా సెషన్సుజడ్జిగారు 1, 3 ముద్దాయిలు కూనీనేర మొనర్చిరని నిర్ణయించి వారికి ఉరిశిక్ష విధించెను. 2, 4 ముద్దాయిలు, మలకప్పను కొట్టి గాయపరచిరని నిర్ణయించి 7, 5 వత్సరములచొప్పున కఠినశిక్షను విధించిరి.

అప్పీలునందు న్యాయమూర్తులు తీర్పుచెప్పుచు, ప్రాసిక్యూషను సాక్ష్యమును, అందు ముఖ్యముగ పోలీసు అధికారుల సాక్ష్యములు పరస్పర విరుద్ధములగ నున్నవనియు, వానిపై నాధారపడి, ముద్దాయిల శిక్షించుట మంచిదిగాదనియు తీర్పుచెప్పుచు, శిక్షలను రద్దుచేసిరి.

ముద్దాయిల తరపున న్యూజెంటు గ్రాంటుగారును, ఎ. గోపాలాచార్లు, టి. ఎం. వేణుగోపాల మొదలియారును, ది. బ. ఎం. గోపాలస్వామి మొదలియారుగార్లు వాదించిరి. పబ్లికు ప్రాసిక్యూటరు తరపున పరకాటు గోవిందమీనను గారు హాజరై వాదించిరి.

స్వదేశీ ప్రదర్శనము

డిసెంబరు 30 మొదలు జనవరి 10 వరకు

విశాఖపట్టణము, డిసెంబరు 3:—

స్వదేశీ ప్రదర్శన కార్యదర్శి యీ క్రింది తంతివార్త పంపిరి.

"5 వ వార్షిక స్వదేశీ ప్రదర్శనము విశాఖపట్టణములో డిసెంబరు 30 తేదినుండి జనవరి 10 వ తేదివరకు జరుపబడును. ప్రదర్శనమును అతివైభవముగా జరుపుటకు సన్నాహము జరుగుచున్నది. వ్యవధి ఎక్కువ లేనందున పరకులను ప్రదర్శింపదలచినవారు త్వరపడవలెను. దుకాణముల కొఱకు దరఖాస్తులను పంపువారు ధరఖాస్తుతో పాటు దుకాణము బాదుగరు 10 పంపవలెను. ప్రత్యేక యేర్పాటు కోరువారు కార్యదర్శితో ఉత్తర ప్రత్యుత్తరములు జరుపవచ్చును. ప్రదర్శనదినములలో సంగీతము పాటకచ్చేరి యేర్పాటు చేయబడును. దేశములో జరుగుచున్న వ్యవహారములను గూర్చిన ఉపన్యాసము లుపంగబడుచుండును. కళలకు గూడ ఇందు స్థానమున్నది." (ఆ. ప్రె.)

తుంగభద్రనీటితగాదా

మధ్యవర్తి లేకయే పరిష్కారమగు సూచన

బెంగళూరు, డిసెంబరు 2:—

మద్రాసు, మైసూరు, హైదరాబాదు, బొంబాయి ప్రభుత్వములు అక్టోబరు 2 తేది బెంగళూరు సెక్రటేరియటులో సమావేశమై తుంగభద్రనీటి తగాదాను పరిష్కారము చేయుటకు ప్రయత్నించెను. అప్పటను పరిష్కారము కుదురలేదు. భారత ప్రభుత్వమును మధ్యవర్తిగా నియమించుకొన నిశ్చయించిరి.

తుంగభద్రలో సంవత్సరమునకు 2,75,000,000,000 ఘ. అడుగులనీరు సప్లయియగునని మద్రాసు ప్రభుత్వమువారు అంచనావేసిరి. మైసూరు ప్రభుత్వము దీనిలో మూడవవంతు అనగా సుమారు 90,000,000,000 ఘ. అడుగుల నీరు తనకు కావలెనని కోరెను. తక్కినప్రభుత్వము లిందులకు సమ్మతింపలేదు. మద్రాసు ప్రభుత్వమువారి అంచనా సరియైనది కాదనియు, నీటికాలువ దినములలోగూడ తుంగభద్రనుండి 3,25,000,000,000 ఘ. అడుగులనీరు సప్లయియగునని మద్రాసు ప్రభుత్వము స్పష్టపఱచెను. తనకు 90,000,000,000 ఘ. అడుగులనీరు చాలునని మైసూరు ప్రభుత్వము తెలిపెను. మైసూరు ప్రభుత్వమువారి అంచనా సరియైనపక్షమున 50,000,000,000 ఘ. అడుగులనీరు మద్రాసు, హైదరాబాదు ప్రభుత్వములకు పంచబడునని తెలియుచున్నది. పై పరిస్థితుల కనుగుణ్యముగా మధ్యవర్తితో అవసరము లేకయే పరిష్కారము కుదురవచ్చునని తెలియుచున్నది.

తుంగభద్రనీటి విషయమై మైసూరు ప్రభుత్వమువారి అంచనా సరియైనదగునా కాదా, అంచనా సరియైనపక్షమున నీటి సప్లయిలో తమ వంతుకు ఎక్కువ వచ్చుచున్నందున మైసూరు ప్రభుత్వము 90,000,000,000 ఘ. అడుగులనీటిని పంచుకొనుటకు మద్రాసు, హైదరాబాదు ప్రభుత్వములు సమ్మతించునా లేదాయను రెండుసమస్యలు తేలవలెను.

సాంఘిక కలహము

మహమ్మదీయ డొకడు ప్రాణాపాయస్థితియం దుండుట

(యునైటెడు)

పాట్నా, డిసెంబరు 4:—

చాప్రబిల్లాలోని ఎంధగ్రామమున బావిలో నీరు చేదుకొను చుండగా అంకురించిన తగాదా సాంఘిక కలహముగా పరిణమించినదని తెలియుచున్నది. పోలీసువారు సమయమునకు వచ్చుట వలన కలహము తీవ్రరూపమును దాల్చలేదు. ముగ్గురు గాయపడిరి. వీరిలో మహమ్మదీయుడొకడు ప్రాణాపాయ స్థితి యందున్నాడు. పోలీసువారు రెండు పార్టీలలోను పలువురిని అరెస్టుచేసిరి.

బొంబాయి కార్పొరేషను

నిరుద్యోగులకు పరిహార మొసంగు సమస్య

(యునైటెడు)

బొంబాయి, డిసెంబరు 4:—

నగరమునందలి నిరుద్యోగులకు పరిహారమొసంగు సమస్యనుగూర్చి చర్చించుటకు ప్రభుత్వ ప్రతినిధులతో కూడిన కార్పొరేషను సమావేశమును జేయవలెనని కార్పొరేషను వారు నిన్నటి సమావేశమున తీర్మానించిరి.

లాల్ బజారులోని మునిసిపలు స్కూలు అనారోగ్య స్థితియందున్నదనియు, దీనిని బట్టి చూడగా ఆరోగ్యాధికారి తన శ్రద్ధ వహించుట లేదని స్పష్టమగుచున్నదనియు, వెల్లడించు తీర్మానము గూడ సభలో ఆమోదింపబడెను.

గమనింపుడు

రికార్డు

9 నిమిషముల కాలము పాడును

యస్. వి. సుబ్బయ్యభాగవతార్ గారి

1934 సంవత్సరపు అఖండ అద్భుతవిజయము

దక్షిణ భారతమంతయు నొకసారి ఆకర్ణించి, మననము చేయుచున్న వారిగానము మరొకసారి వినుడు!

బ్రాడ్‌కాస్టు రికార్డులలో అచ్చముగా వారి సజీవకంఠమును వినగలరు

B. 2026 { పడముడియాదు యినిత్తుయరం — రాగమాలిక
భాగములు 1 & 2

పై రికార్డునందు మంచివద్యమును చక్కగా రికార్డు చేసిరి.

మరియొక అమోఘ సంగీత ప్రదర్శనము

బొంబాయి వైద్యనాథ భాగవతారుగారు

R. T. 4002 { అంబానాదు — తోడి
(భాగములు 1 & 2) — ,,

దక్షిణామూర్తి పిళ్లై

పాల్‌ఘాట్ మణిగార్ల ప్రక్కవాద్యములతో

మీ రికార్డు సంచయమున చేర్చుకోవలసిన నూతన రికార్డులు

అద్దంకి శ్రీరామమూర్తిగారు

B. 2032 { ప్రేమమయురాలు — రాగమాలిక
తివకు లోకోపవాదము — కేదారగౌళ

డాక్టరు శివరామకృష్ణయ్యగారు

B. 2033 { తాత తండ్రుల బోలె — యమన్
జగమునన్ అఘములన్ — మాండ్

కొచ్చెర్లకోట రంగారావుగారు

B. 2035 { వారెవాసారాయి — కామిన్
పేరిగాడి దర్బారు — కామిన్

పై రికార్డులను మా రెండవ రిలీజు యితర రికార్డులతో గూడ విని, మీకు మీరే నిర్ణయించుకొనుడు

మ్యూజికల్ ప్రొడక్ట్సు లిమిటెడ్., 167 మౌంటురోడ్, మద్రాసు. 16 రాంపార్టు, బొంబాయి.

అట్లు నిస్త్రాణగానుండుటయే అపాయకరము

హార్లిక్సు దినమంతటను బలము నొసంగి దేహపుష్టి 1/3 వంతులు హెచ్చించును

పగలు యింకా పగమైనను గడువకముందే నిస్త్రాణగ నుండుట మిక్కిలి విచారకరము. అది ఎంతో అపాయకరమని యేవైద్యుడయినను చెప్పగల్గును. ఒకసారి బలహీనత చెందినచో వ్యాధి త్వరగా సంభవించును.

ఇటువంటి అవస్థ అనుభవించు చెందులకు? సక్రమ మార్గములో తగిన పోషణ సాధనమువలన శరీరమునకు పుష్టిని కలుగజేసికొనుడు. చాలమంది భుజించు యాహారములో బలప్రవృద్ధికరములగు పదార్థములు లోపించును. శరీరము నిస్త్రాణజెందినచో అటువంటి ఆహారమువలన యెట్టి ప్రయోజనము సమకూరజాలదు.

హార్లిక్సు మాల్టెడు మిల్కువలన ఈ సమస్య పరిష్కారమగును. హార్లిక్సు అంతయు పత్యకమగుటయే. అది సులభముగా జీర్ణమగును. ఎటువంటి సున్నితమైన తత్వములందు గూడ హార్లిక్సుయొక్క ప్రతి యణువు జీర్ణము జెందును. (అందువల్లనే జబ్బుపడి కోలుకొనుచున్నవారికి హార్లిక్సు యివ్వవలెనని వైద్యులు చెప్పుచుందురు.)

నేడు హార్లిక్సును ప్రారంభింపుడు. దానివలన కలుగు నూతనలాభమును మీరు పొందగల్గుదురు. హార్లిక్సు నిత్యము తీసికొనుచున్నయెడల ⅓ వంతు బలము అధికముగా చేకూరగలదని పరీక్షనవలన తెలిసికొనబడెను.

కార్యభారము గలవారికి హార్లిక్సు

హార్లిక్సు వలన గలుగు ప్రయోజనమేమనగా, అది అతి శీఘ్రముగా తయారు చేయవచ్చును. బహుశః చోటాసారీ కొట్టైతీసికొనునప్పుడు హార్లిక్సు వాడుట మంచిది. మధ్యాహ్నము మామూలు ఫలహారములతోపాటు హార్లిక్సుగూడ పుచ్చుకొన్నచో కడుపు నిండుగానుండును. రాత్రిళ్లు పుచ్చుకొన్నయెడల మంచి నిద్ర పట్టును. వేడిగాగాని చల్లగాగాని హార్లిక్సు మిశ్రమముతో తయారు చేసినయెడల అది యింకను రుచికరముగా నుండును. ఆ మిశ్రమము స్టోరులనుండిగాని 0-14-0 తపాళబిళ్లలు పంపినచో పో. బా. 2329, కలకత్తా చిరునామా నుండి గాని తెప్పించుకొనవచ్చును.

హార్లిక్సు అనగా నేమి?

హార్లిక్సులో ఆవుయొక్క చిక్కని మీగడపాలు మాల్టెడు బార్లీ, గోధుమలు కలిసియున్నవి. దీనియందు గంజి యేమాత్రము లేదు. ఇంకను బలప్రవృద్ధికరములగు పదార్థములు దీనిలో చేరియున్నవి. హార్లిక్సులో వ్యర్థమైన వస్తువు లేదు

హార్లిక్సు ఒరిజినల్ మాల్టెడ్ మిల్కు —నూటికి నూరుపాళ్లు బలదాయకమైనది.

ADVERTISERS PLEASE NOTE

Advertisers inserting advertisements under Box Nos. are advised that as from 1st January 1934, replies receive will not be delivered by peon. Replies will be forwarded by post if required provided the sum of As. 4/- is paid the time the advertisement is inserted to cover cost of postage.

Replies for which As. 4/- for postage has not been paid will be retained in the Andhrapatrika Office until repli or by the advertiser or his representative.

Replies not claimed within a period of one month from the date of insertion will be destroyed.

వార్తావళి

దేశీయవార్తలు

సుభాషచంద్రబోసుగారు కరాచిలో విమానము దిగినతోడనే పోలీసు సోదాకు లోనయిరి 4

నెల్లూరుజిల్లా రయితుల సభ 10 వ తేదిని కావ్వూరులో జరుగును 9

బొంబాయిలో సోషలిస్టునాయకుని అరెస్టు 4

విదేశవార్తలు 7

జవహరిలాలుగారిని విడువ వీలులేదని ఇండియామంత్రి ప్రత్యుత్తర మొసంగెను 4

స్థానికవార్తలు 8

వ్యాయామక్రీడలు 9

న్యాయస్థానవార్తలు 8

పార్సిలు హత్యకేసులో ప్రీవీ కౌన్సిలునకు అపీలుచేయ అనుమతి నిరాకరింపబడెను 5

ఆంధ్రపత్రిక

1934 సం॥ డిశంబరునెల 4-వ తేది

మంగళవారము

"ప్రావిన్షియలు ఆటానమీ"

జాయింటు సెలెక్టు కమిటీ నివేదికమునందు సూచింపబడిన యంశములలో ప్రస్తుతము అమలులోనికి రాగోరినది 'ప్రావిన్షియలు ఆటానమీ' యందురు. దీనిని తెలుగున 'రాష్ట్రీయ స్వాతంత్ర్యము' అని తర్జుమా జేయుటవలన అతివ్యాప్తి దోష మాపాదించునని దాని నల్లేవాడుట యుక్తమని తలంచెదము. స్వాతంత్ర్యపదమును 'ఆటానమి' పదమును పర్యాయపదములు గాజాలవు. ఇది యొక పెద్దపేరు. ఇదివరలో రాష్ట్రము లందుండిన ద్వంద్వవిధానము బోయి యీ పరిణామ మేర్పడునని సర్ ఏ. పి. పాత్రో గారు దలంచెదరు. పత్రికయందీ నూతన రాష్ట్రీయ పాలనా విధానమును గూర్చి జాయింటు పార్లమెంటరీ కమిటీ నివేదించిన భాగములను ప్రచురించుచుంటిమి. అద్దాని జాగ్రత్తగ జదివి మనము స్వాతంత్ర్యమును రాష్ట్రములం దేమాత్రము బొందగల్గుదుమో పాఠకులే నిర్ణయించుకొనగలరు. మేము చెప్పునది నిష్పాక్షికముగ దేశాభివృద్ధిని గోరువారి దృష్టి నుద్దేశించియే. ఒకవస్తువున కొక్కటేరూపము నిత్యము. భిన్నభిన్నములుగ గాన్పించుట ప్రకృతి సిద్ధము గాదు. అయినను అయ్యది ఆత్మదృష్టిభేదమువలన నేర్పడుచున్నది. ఈ భేదమును భగవంతుడే తప్పించుకొనలేకున్నపుడు వేలకొలది మైళ్లదూరమునసుండి బ్రిటిషు రాజకీయవిజ్ఞులచే నిర్మింపబడిన భారత ప్రభుత్వవిధానము తప్పించుకొన గల్గునా? అందుచేతనే బ్రిటను భావములు సయితము వేరువిధముల ప్రకటితమగు చుండిన నాశ్చర్యము జెంద నక్కర లేదు.

రాష్ట్రీయపునర్నిర్మాణమును ఆటానమీ సిద్ధాంతమును, తదాచరణమును గూర్చి చర్చించి ప్రభుత్వనిర్వహణమునందు గవర్నరుగారికి గల అధికారములగూర్చియు వారికిని మంత్రులకును గల సంబంధమును శాసనసభకు గల సంబంధమును చాల దూరము చర్చించి గవర్నరుల కెందులకు ప్రత్యేకాధికారము లుండవలెనో, నేపుగార్డు లేలయుండవలెనో నివేదికకర్తలునిర్ధరించిరి. "రాష్ట్రములకును రాష్ట్రములకును గల ఆర్థిక, భూగోళ, జాతిభేదములుండుటయు, రాష్ట్రీయవ్యక్తిత్వ ముండవలెననియు.....దూరమున నుండు కేంద్ర ప్రభుత్వముతో సంబంధము లేకుండ ప్రతి రాష్ట్రమును అభివృద్ధి గాంచవలెననియు మా యుద్దేశము" అని నివేదికకర్తలు దెల్పుచున్నారు. అందుకు దగినటులనే రాష్ట్రములు శాసింపదగిన విషయములు వేరుగను, ఫెడరేషను శాసింపదగిన విషయములు వేరుగను, రెంటికిని భేదము రాకుండ సమన్వయముతో నుండునట్టి శాసనములు వేరుగను జేయబడినవి. ఈ మూడవ రకములో అఖిలభారత శాసనములును కార్మిక శాసనములును, అంటురోగములవ్యాప్తి నాపు నారోగ్య విషయములు మున్నగునవి చేరును. ఈమూడు పట్టికలలో జేరకుండ మిగిలిన విషయములు రాష్ట్రీయములుగాని కేంద్ర విషయములుగాని యుండునని తలంచుచు అవసరము వచ్చినపుడెల్ల రాజప్రతినిధి శాసింపవచ్చునని శ్వేతపత్రమునందు సూచింపబడియుండెను. అట్టి అధికారమును రాజప్రతినిధి వినియోగించినపుడు వానికి శాసనబల ముండుట యుక్తమనియు దలంపబడెను. ఈ శ్వేతపత్ర సూచనకు అనుకూల ప్రతికూల వాదముల చర్చించి నివేదికకర్తలు, హిందువులు కేంద్ర ప్రభుత్వమున కీ బాధ్యత యుండవలెననియు, మహమ్మదీయులు రాష్ట్రములకీ అధికార ముండవలె ననుటచేత, శ్వేతపత్ర సూచనలే యంగీకారములని నిర్ణయించిరి.

ఇప్పుడు బెంగాలు, మద్రాసు, బొంబాయి, సంయుక్తరాష్ట్రములు, పంజాబు, బీహారం ఒరిస్సా, మధ్యరాష్ట్రములు, అసాము, సరిహద్దు రాష్ట్రము, బర్మా యని పదిరాష్ట్రములు గలవు. ఇందు బర్మాభారతదేశమునుండి వేరుచేయునట్లును నూత్నముగ ఒరిస్సా సింధురాష్ట్రముల నిర్మించునట్లును సూచింపబడినది. అప్పుడు భారతదేశమున గవర్నరులు రాష్ట్రములు పదునొకండగును. నూత్నముగ నిర్మింపబడు ఒరిస్సా రాష్ట్రములోనికి మదరాసురాష్ట్రమునందలి ఆంధ్రమండలము గంజాంనుండి ముఖ్యమగు భాగము లెటుల నరిహద్దుల నిర్ణయించుటలో నావలకు బోయెనో యిదివరలో వివరించియుంటిమి. ఆభాగము లిటు వచ్చుటకు ఆంధ్రులాందోళనము చేయవలసియున్నది. నివేదికకర్తలు రాష్ట్రీయ పాలనా బాధ్యతను భారమును దెల్పుటకునై భారతదేశమునందలి ప్రధాన రాష్ట్రముల వైశాల్యమును జనసంఖ్యయు, గ్రేటుబ్రిటను, ఫ్రాంసు, ఇటలీ దేశముల వైశాల్యమును జనసంఖ్యయు జూపుచుంటిమని యనుచున్నారు. మద్రాసురాష్ట్రవైశాల్యము 136 వేల చదరపు మైళ్లు; గ్రేటుబ్రిటను వైశాల్యము 89 వేల చదరపుమైళ్లు. మద్రాసు రాష్ట్ర జనసంఖ్యయు, గ్రేటుబ్రిటను జనసంఖ్యయు నొకటే నాలుగు కోట్ల 50 లక్షలు. ఈ పోలికను జూచి రాష్ట్రీయ ప్రభుత్వవిధానమును గ్రేటుబ్రిటను పాలనావిధానము నొకటి యని యెవరును భ్రమియజాలరు. మద్రాసు రాష్ట్రములో ముప్పాతిక భాగమగు గ్రేటుబిటను విశాల భారతదేశము నెటుల బాటనవేలి క్రింద నుంచుకొని పాలించు చున్నదో తెలుసుకొనుటకు నుపయోగింపగలదు.

రాష్ట్రపాలనమున నిపుడు ద్వంద్వ విధానము గలదు. ప్రజాయత్తప్రభుత్వాయత్తశాఖ లున్నవి. నూత్నవిధానమున నాభేదము లేకుండజేసి మంత్రుల నియమించి రాష్ట్రీయ విషయములన్నిటియందును గవర్నరుగారికి సలహా నిచ్చునటుల ప్రభుత్వ విధానమునందు హక్కు గలుగజేయవలెనని శ్వేతపత్రమునందు సూచింపబడెను. ఈమంత్రులు ప్రభుత్వోద్యోగులు గాను. శాసనసభ్యులుగ నుండి తమ బలాబలములకు శాసనసభమీదనే యాధారపడి యుండవలెను. ఈ శ్వేతపత్ర సూచన 'ప్రావిన్షియలు ఆటానమి' గాదనియు, నిజమైన స్వాతంత్ర్యము యీమార్గములనే పరిణామము గాంచగలదనియు నివేదికకర్తలు దెల్పుచున్నారు. అందుచేత ప్రస్తుతము ఇచ్చిన దేమియు లేదు. ఆదర్శముగ నుండు రాష్ట్రీయస్వాతంత్ర్యము వేరే గలదు. అది దీనినుండి పరిణామము గాంచవలయును. భారతదేశమున వివిధజాతిమతములుండుటవలన అధికసంఖ్యాకబలముచే పాలించుట వలను గాదనియు, స్వల్పసంఖ్యాకజాతులనుండి గూడ మంత్రులుండవలె ననియు, దలంపబడెను. ఈ జాతి మతవిభేదములే గవర్నరులకు ప్రత్యేకాధికారము లిచ్చుటకును నేపుగార్డులకును కారణ మైనటుల దెలుపబడినది. ఇటుల మంత్రుల కార్యనిర్వాహకవర్గముతో గవర్నరు రాష్ట్రముల బాలించుటయం దీయబడిన ప్రత్యేకాధికారములును మంత్రులకుండు నధికారములును మరియొక వ్యాసమున చర్చించెదము. కాని ప్రస్తుతము మంత్రులను నియమించు పద్ధతివలన మంత్రులకు సాముదాయికముగ బాధ్యతయుండజాలదని మాత్రము వ్యక్తము గాగలదు. ఇట్టి బాధ్యత ఆచరణయందు రావలెను గాని ప్రభుత్వ విధానమున నేర్పడజాలదని నివేదికకర్తలుతెల్పుచున్నారు. కాని ప్రస్తుత మాచరణయందు బెట్టు మార్గము లందులకు దోడ్పడునా యని సందేహింపవలసి యున్నది.

రాష్ట్రీయ శాసనసభా నిర్మాణము నందు మార్పులు జేయబడినవి. చెన్నరాష్ట్రము నందును, బొంబాయి యందును, బెంగాలు, సంయుక్త రాష్ట్రములు, బీహారములందును రెండు సభలు వచ్చినవి. అనగా ఒకటి లెజిస్లేటివు కౌన్సిలు, రెండవది లెజిస్లేటివు అసెంబ్లి. అసెంబ్లీ చిన్నలసభ కౌన్సిలు పెద్దల సభ. అసెంబ్లీ యెన్నికలకు సాంఘిక పరిష్కార సిద్ధాంతము వర్తింపజేయబడినది. శాసనసభలకు గూడ ప్రత్యక్షముగ నయ్యది వర్తింపకున్నను అది మనసునం దుంచుకొనియే నియోజకవర్గ నిర్మాణము గావింపబడినది. ఇందులగూర్చి దేశమున భిన్నాభిప్రాయము గలదు. సాంఘిక పరిష్కారమును కాంగ్రెసు అంగీకరింపకయు, తిరస్కరింపకయు నుండెను. అయినను అందుల గూర్చి శ్వేతపత్రమున గావించిన సూచనలనే భారతదేశ పరిస్థితుల కవసర మని నివేదికకర్త లంగీకరించిరి. దీనిని మార్చుటకు భారతీయులే అన్ని మతములవారును సమన్వయము గావలసి యుండును. కాంగ్రెసు అట్టిఅభిప్రాయముతోనే తీర్మానమటుల గావించియుండెను. ఈ దేశమున వివిధమతములకును పరస్పర మవిశ్వాస మున్నటుల నివేదికకర్తలు గ్రహించి యీ సిద్ధాంతమును పూర్తిగ అసెంబ్లీలవిషయమున వర్తింపజేయుచు నిర్ణయించిరి. ఈపద్ధతి పోయి సంయుక్తనియోజకవర్గము లేర్పడుట ముఖ్యము. పాలనావిధానమునందు జేయు నేర్పాటుతోనే దేశమున నైక్యము చేకూరవలయును. ప్రత్యేక నియోజకవర్గములతో విభేదము లెక్కువగుట కవకాశములు గలవు. కాని ఐక్యమున కేమాత్రమును లేవు. మహాత్ముని ఉపవాస ఫలితముగ నిన్నజాతుల విషయము నేర్పడిన పూనా ఒడంబడిక మాత్ర మంగీకరింపబడినది. జాతిమత విభేదము లీ నివేదికమునందు బెద్దజేయబడియున్నవి. అందు చేతనే నివేదికమొక అడుగుముందుకు ఒక అడుగు వెనుకకు నడుచుచున్నటుల స్పష్టముగ గాన్పించుచున్నది.

నియోజకాధికార ముపయోజనులగు స్త్రీ పురుషుల కందరకు నుండుటయే కాంగ్రెసు ఆశయమై యున్నది. ఇప్పుడు జేయబడిన సూచనల ప్రకారము బ్రిటిషు ఇండియాలోని జనసంఖ్యయందు నూటికి 14 మంది మాత్రము నియోజకాధికారము గల్గియుండురు. ఇదివరలో నూటికి ముగ్గురకే యుండ ఇప్పు డెక్కువ చేయబడినటుల నొప్పుకొనవలసినదే గాని యియ్యది సరిమైన ప్రాతినిధ్యమేనా యని యోచించినయెడల కాదని వెంటనే తెలియగలదు. నియోజకాధికారము సంకుచితము జేసినపుడు నూరుమందిలో పదునాల్గుమంది మాత్రము అర్హులైన యెడల నయ్యది యేమాత్రమును సంతృప్తి గలుగజేయజాలదు. ఇయ్యది పర్యాయతీ యెక్కువ జేసికొనవలె నన్నను పార్లమెంటు యొక్క యంగీకార ముండవలెను. ప్రస్తుతము వయోజను లందరకును వోటింగు అధికార ముండుటకును వర్గములుగ నేర్పడి ప్రతినిధుల నెన్నుకొను పద్ధతిని బెట్టి ప్రత్యక్షపు టెన్నికలు లేకుండ జేయరాదాయను సూచనను నివేదికకర్తలు ఆలోచించి భారతదేశమున గ్రామములందు గల వర్ణభేదములునుజాతిమతభేదములును పార్టీతగాదాలును జూడయిట్టి నియోజకము పనికిరాదని మానివేసినటుల దెలుపబడినది. సాంఘికపరిస్థితులు మారినయెడల నన్నియు మారు ననియు రాష్ట్రములందు స్థానికస్వపరిపాలనాసంస్థలభివృద్ధి యగుకొలదిని పౌరత్వ బాధ్యత లభివృద్ధి యై రాష్ట్రములం దందరకును నియోజకాధికార మేర్పడగలదనియు నివేదికకర్తలు దెలుపుచున్నారు. అందుచేత యే అభివృద్ధికార్యమునకైనను సంఘపరిస్థితులు అడ్డము వచ్చుచున్నవి. రాజకీయ సంస్కరణములకన్న ముందు సంఘసంస్కరణము గావలెనని వారి యభిప్రాయమీనివేదికయంతటను గాన్పించును. ఏ నిబంధన జేసినను సంఘము బాగుగ లేదు గాన నది చేయబడిన దను సమాధానము వచ్చుచున్నది. అట్టితరి నభివృద్ధి ఎట్టిదో యోచించుకొనవచ్చును.

ఈ విధముగ నేర్పడినశాసనసభ లేయే విషయములందు శాసింపవచ్చునో, యెంపలకు గవర్నరుగారి యధికార ముండవలయునో, శాసన మైనపిదప గవర్నరు అంగీకారము గూర్చియు నిబంధనలు చేయబడినవి. అన్నిటికన్న ముఖ్యము ఆర్థికవిషయములు. వానిపై శాసనసభలకు మితముగనే యధికార మీయబడినది. ఈసారి మంత్రులజీతములు శాసనసభయందు చర్చనీయాంశము కాకుండజేయబడినది. వారిజీతమునందు కోత నుపపాదించి సభ్యులు విమర్శలకు గడంగదు రను కారణము జెప్పుచు నటులజేసిరి. గవర్నరుగారికి ప్రత్యేకబాధ్యతలు గల యంశములందు శాసనసభలకు వోటింగు అధికార మున్నను వారంగీకరింపకున్నదానిని పునరుద్ధరించు నధికారమీయబడినది. ఇతర యంశములందు శాసనసభా నిర్ణయమే పరిపూర్ణముగ నుండును. ఈవిధముగ శాసనసభకు కార్యనిర్వాహకులపై నధికార మీయబడినటుల జెప్పబడినను ప్రధాన వ్యయముల కెట్టి యాటంకమును శాసనసభ గలుగజేయజాలదు. మనీబిల్లులును, గ్రాంటులకు డిమాండులున్న రెండుసభ లున్న రాష్ట్రములందు క్రిందిసభ అసెంబ్లీలో ప్రవేశపెట్టబడును. ఈసభ యేమైన తొందరపడి శాసనము జేసినయెడల పైసభ కౌన్సిలు హద్దు జేయుచుండును. రెండు సభలకును భేదాభిప్రాయము లేర్పడునెడల ఒక సభచేసినది రెండవ సభ త్రోసివేయునెడల గవర్నరుగారు రెంటినగల్పి సభజేసి అధిక సంఖ్యాకనిర్ణయము నిశ్చితమగునటుల నేర్పాటు చేయబడినది. ఈ సభకు పైసభ అధ్యక్షుడే అధ్యక్షుడుగ నుండును. భేద మేయంశములందు గల్గునో యవియే చర్చింపబడును. పైసభ నిర్మాణముయొక్క విధమును జూచినయెడల వారు దేశముయొక్క అవసరముల నెటుల గాపాడగలరో దెలియగలదు. చెన్నరాష్ట్రమున 53 మందికన్న నెక్కువ గాకుండను 54 మందికన్న తక్కువగాకుండ సభ్యులుందురు. ఇందులో 10 మందికి మొక్కువగా కుండను, 8 మందికి తక్కువ గాకుండను గవర్నరుగారిచే నియమింపబడుదురు. 35 మంది సాధారణ సభ్యులు, మహమ్మదీయు లేడ్గురు, యూరోపియనుఒకరు, భారతక్రైస్తవులు ముగ్గురు నుందురు. ఇప్పుడున్న ప్రభుత్వ విధానమున శాసనసభా నిర్ణయములన్నింటికిని గవర్నరుగారిధాటి యుండ, యిపుడు అసెంబ్లి నిర్ణయములకు పైశాసనసభధాటి యుండును. అది కలగాపులగముగ నుండుటతో నొకయభిప్రాయముండదు. రెండుసభ లుండుపద్ధతి అందుచేత నాక్షేపణీయముగ దలంపబడెను. పెద్దలసభ శాశ్వతముగ నుండును. మూడవవంతుసభ్యులు మూడుసంవత్సరముల కొకసారి మారుచుందురు.

పండిత జవహర్లాలు

కానున్నుసభయందు పండిత జవహర్లాలుగారిని విడుదలజేయు విషయమై ప్రశ్నలు తరుచు అడుగబడుచున్నవి. భారతమంత్రి సర్ సామ్యూలుహోరుగారు నూన్నిముగ దెల్పునంశము లేమియును లేకుండ వారివిడుదల కభ్యంతరములు చెప్పుచుండిరి. బాయింటుపార్లమెంటరీ రిపోర్టు వెలువడిన పిమ్మట దానిపై అభిప్రాయమును దెలుపగల విజ్ఞుడాయనయేయని గ్రహింపబడెను. దేశీయమహాసభ నిర్ణయముల కాయన బద్ధుడై యుండునను విషయముగూడ ప్రభుత్వమువారికి దెలియజేయబడెను. మరల నిన్న కామన్సుసభయందు హేల్సుగారు కమాలానెహ్రూపతి యారోగ్యము ననుసరించియైనను దయదలచి విడుదలజేయవలెనని కోరిరి. కాని యింతవరకు ఆమెయుండు పట్టణమునకు దగ్గర జెయిలు కాయనను మార్చి డాక్టరులసలహాపైని వారమునకు రెండుసార్లు భార్యను జూచుట కేర్పాటు చేయబడెననియు అంతకుమించి యేమిచేయుటకు గాని భారత ప్రభుత్వమునకు సలహానీ యజాలమనియు జెప్పిరి. ఈవిధముగ భావములు దెల్పుటతో భారతదేశమునకును బ్రిటనుకును సహకారము దూరముపోగలదన్న నాశ్చర్యములేదు. దయాదాక్షిణ్యములకు వారేమియు దావిచ్చుటలేదు. సద్భావమును జూపుటలేదు. అట్టితరి వారు గోరు సహకారసద్భావము లెటుల సాధ్యమగునో దెలియజాలము.

"డాక్"లో బాంబు ప్రేలుడు

సమ్మెలో చేరని పనివాండ్రకు హెచ్చరిక యని తలంచుట

(అసోసియేటెడు)

కలకత్తా, డిసెంబరు 4:—

"కింగు జార్జిడాక్"లో నేటి ఉదయము కూలీలు సమ్మెకు కాచుకొను మండగా వీరిపై బాంబు పడినది. నలుగురికి తీవ్రమైన గాయములు తలిగినవి. వీరిని ఆసుపత్రి చేర్చిరి. సమ్మెలో చేరని పనివాండ్రకిది హెచ్చరిక యని భావించుచున్నారు.

ఉరిశిక్ష రద్దుచేయబడుట

పాట్నా, డిశంబరు 4:—

టిక్కారు గ్రామములో నొక గోవును చంపినందుకు యిద్దరు మహమ్మదీయులను హత్యగావించిన నేరమునకుగాను, గయా సెషన్సు జడ్జి ఆరుగురు హిందువులకు విధించిన ఉరిశిక్షయును, మరి యిద్దరికివిధించిన ద్వీపాంతరవాసశిక్షయును, నేడు పాట్నా హైకోర్టులో న్యా॥ రౌలాండు, న్యా॥ అగర్వాలాగార్లచే రద్దుచేయబడెను.

ప్రాసిక్యూషను సాక్ష్యములో చాలభాగము నమ్మదగినది కాదని న్యాయమూర్తు లభిప్రాయపడి.

(యు. ప్రె.)

నేటి ప్రత్తిధర

బొంబాయి, డిసెంబరు 4:—

ప్రత్తి మార్వాడీ బజారు బ్రోచ్ ఏప్రిల్-మే ధర మొదట రు 221-4-0 లు వరకు ఉండెను. పోను పోను ధర పెరిగెను. ముగింపుసమయమున ధర లిట్లుండెను.

బ్రోచ్ ఏప్రిల్, మే	రు 221-12-0
బెంగాలు, డిసెంబరు, జనవరి	140-12-0
డిట్టో	144-8-0
ఉమ్రా డిసెం, జనవరి	202-4-0
డిట్టో	199-8 0

(అ. ప్రె.)

కాంగ్రెసు వర్కింగుకమిటీ

అధ్యక్ష, కార్యదర్శుల సంప్రదింపు

పాట్నా, డిశంబరు 4:—

కాంగ్రెసు కార్యదర్శియగు జయరామదాసు దౌలతరాముగారు, నేడదయము వచ్చిరి.

కాంగ్రెసు అధ్యక్షులగు రాజేంద్రప్రసాదుగారి నివాసమున పిలిఖాటీయందు కాంగ్రెసు వర్కింగుకమిటీ సమావేశము రేపు 1 గంటకు జరుగునుగాన యిప్పటినుండియు సందడిగ నున్నది. ముగ్గురు కార్యదర్శులు ఆచార్య కృపాలిని, డా॥ సయ్యదు మహమ్మదు, జయరామదాసు దౌలతరాముగార్లు నేడు అధ్యక్షుని కలసి రేపటి కార్యక్రమముగూర్చి చర్చించుచున్నారు.

బొంబాయి డిల్లీనాయకులు రేపుదయము రానున్నారు. (అ. ప్రె.)

కాంగ్రెసు క్రొత్త నిర్మాణ విధానము

కార్యదర్శి ప్రకటన

కాంగ్రెసు ప్రధానకార్యదర్శి ఆచార్య కృపాలినిగారు యిట్లు ప్రకటించుచున్నారు:—

కాంగ్రెసు నూతన నిర్మాణవిధానము నిబంధనలు వాటి నిర్వచనములు, అర్థములు మున్నగు వాటిని గూర్చి తెలియగోరు జిల్లాసంఘములు తదితరసంఘములు ఆయారాష్ట్ర కాంగ్రెసు సంఘములకు పంపవలెను. రాష్ట్రసంఘములకు యిదివరకే తెలియజేయడ మయినది.

వీరేరు రాష్ట్ర కాంగ్రెసుసంఘమువారు తమ టెలిగ్రాఫికి అడ్రెసు "కాంగ్రెసు" అని యిదివరకే రిజిస్టరు చేయించుకొని యున్నందున, అ. భా. కాంగ్రెసుసంఘపు టెలిగ్రాఫికి అడ్రెసు "ఎ ఐ సి సి" పాట్నాయని యుండును

భారత కాంగ్రెసు కార్యసంఘసభ

రేపు పాట్నాలో జరుగనుండుట

పాట్నా, డిసెంబరు 4:—

ఇచట రేపు భారతకాంగ్రెసు కార్యసంఘసభ జరుగును. ఆసభలో జాయింటుకమిటీనివేదిక చర్చింపబడును. ఇంకను ప్రధాననాయకులు రాలేదు. రాజేంద్రప్రసాదుగారికి కొద్దిగా స్వస్థత కలిగినది. ఆయన జాయింటుకమిటీ నివేదికను శ్రద్ధగా చదువుచున్నారు.

నేడు ఉదయమున కార్యదర్శులు ముగ్గురును అధ్యక్షుడును యిష్టగోష్ఠిగా సంభాషించిరి.

కాంగ్రెసువారు శాసనసభలకు వెళ్లి పదవులనుగూడ స్వీకరింపవలనియే నిర్ణయింపబడునని యే తెలియుచున్నది.

జాయింటు కమిటీలోని సూచనలవలన ప్రజలకెట్టి స్వపరిపాలనాధికారమును లభింపదు. దీనిని తిరస్కరింపవలెను. దేశీయుల కందరికిని సంతృప్తికరముగా నుండు రాజకీయవిధానమును సిద్ధపరుచు విషయమున పనిచేయుటకు జాయింటు కమిటీ నివేదికను కాంగ్రెసువారు సాధనముగ నుపయోగించుకొన వలెనని చాలమంది తెలిపిరి.

రేపు కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సభగూడ జరుగును. వారు అసెంబ్లీలో కాంగ్రెసువారి కర్తవ్యమునుగూర్చి ఆలోచించెదరు. (అ. ప్రె.)

జాయింటు పార్లమెంటరీ కమిటీ నివేదికలోని నూతనలు శ్వేతపత్రములోని సూచనలకంటెను అధ్వాన్నముగానున్నవి. బొంబాయిలో జరిగిన కాంగ్రెసు మహాసభలో శ్వేతపత్రమును తిరస్కరింపవలెనను తీర్మానమామోదింపబడెను. కాన నిపుడు కాంగ్రెసు సంఘమువారు కమిటీ నివేదికనుగూర్చి ఆలోచింప నవసరములేదు. కార్యసంఘసభలో దీనినిగూర్చి యిష్టాగోష్ఠి సంభాషణల జరుగును గాని యెట్టితీర్మానమును చేయబడదు. దీనినిగూర్చి అసెంబ్లీలో తీర్మానమును సిద్ధపరుచుటకు అసెంబ్లీసభ్యులకు కాంగ్రెసువారికి స్వేచ్ఛయుండవలెను గాన నిపుడు కార్యసంఘము వారెట్టి తీర్మానమును చేయగూడదని పలువురు తలచుచున్నారు. నూతన రాజ్యాంగవిధానమును బహిష్కరింపవలెను నద్దేశము కాంగ్రెసువారికి లేదు. ఉద్యోగములను స్వీకరింపవలెనను ఉద్దేశముగూడ లేదు.

ఇతరులనో కలసి తమ యభిప్రాయమును తెలుపుటకు కాంగ్రెసువారి కెట్టి అభ్యంతరమును లేదు.

భారత కాంగ్రెసుసంఘ కార్యాలయమును అలహాబాదులో స్వరాజ్య భవనమున స్థిరముగా నుంచుటకు అందరును అంగీకరించెదరనియే తెలియుచున్నది. (అ. ప్రె.)

యస్. యం. జోషిగారి జామీను విడుదల ఉత్తరవు

బొంబాయి, డిసెంబరు 4:—

ఇం. పీ. కో. లోని 124 ఎ సెక్షను ప్రకారము రాజద్రోహనేరమునకు రాష్ట్రీయ కాంగ్రెసు పాంఘీకవాదపార్టీ కార్యదర్శి యస్. యం. జోషిగారిని పూనాలో అరెస్టుచేసిరి. ప్రధానరాజధాని మేజస్ట్రేటు వీరిని జవిమానుపై విడుదలచేయుటకు అనుమతి యొసంగిరి. జామీను సెక్యూరిటీ రు 2000 లో రు 500 రొక్కము వెల్లింప వలెనని మేజస్ట్రేటు ఉత్తరవుచేసిరి. కేసును డిసెంబరు 13 తేదికి వాయిదావేసిరి. (యు. ప్రె.)

సార్ సమస్యలు

ఫ్రాంకో-జర్మన్ ఒడంబడిక సంతకమగుట

సారుగనులకు 900,000,000 ఫ్రాంకులను ప్రాంసుకు ఇచ్చుటకు జర్మనీ అంగీకరించుట

రోము, డిశంబరు 8:—

సార్ సమస్యలనుగూర్చి ఫ్రాంకో - జర్మన్ ఒడంబడికను ఉదయము ఉభయప్రభుత్వప్రతినిధులును సంతకముచేసిరి. సార్ రాష్ట్రపరిపాలనకు జర్మనీకి అనుకూలముగతటస్థించుచో సార్ గనులనిమిత్తము తదితర బుణముల నిమిత్తము 900000000 ఫ్రాంకుల నిచ్చుటకు జర్మనీ అంగీకరించెను. గనులలో ఇప్పుడున్న 110000000టన్నుల బొగ్గు ఖరీదుకూడ ఈ మొత్తములోనే చేరియున్నయది. ఈ ఒడంబడికను గూర్చి రాయబారములను సల్పుటకు నియమించబడిన సంఘము వారు తమ నివేదికను జాతిసమితికి 5తేదీని అందజేతురు.

(రూటరు)

సార్ రాష్ట్ర ఒడంబడిక

జర్మనీ అభయములు

రోము, డిసెం 8:—

సారులో ఓటులేని వారికిట్టి ఎన్నుచేయకవారి సత్వములను కాపాడెదమనియు కార్మికుల హక్కులు ఛీమాలకు భంగము రానీయ మనియు మతస్వాతంత్ర్యమును మన్నించెదమనియు జర్మనీ తెలియచేసెను. (రూటరు.)

సారుగనుల ఒడంబడిక ప్రకారము ఫ్రాంసుకు 900,000000 ఫ్రాంకులు 11,000000 టన్నుల బొగ్గు అయిదు సంవత్సరములు వార్షాంటులో నున్న రెండు గనులపై రోయల్టీ లభించును. ఈ గనులకు పోవలెనన్న ప్రాంతములో నుండి పోవలెను. కాని ఇవి సార్ రాష్ట్రము క్రిందనిగనే సాగుచున్నవి. అయిదు సంవత్సరముల చివరన జర్మనీ 900000000 ఫ్రాంకులు నీయనిచో రోయల్టీలను ఫ్రాంసు బడయుచునేయుండును. సార్‌లో ప్రచారములోనున్న ఫ్రెంచి నోట్లే ఫ్రాంసు కీయవలసిన సొమ్ము క్రింద ఇవ్వబడును. విదేశములందు సార్ ప్రజలు ఇంతసొమ్మును దాచికొనిరి తెలుపవలెననిరి. ఉభయపక్షములవారికిని ఈ ఒడంబడిక తృప్తికరముగ నున్నదట. (రూటరు)

కిరోవుగారి మరణము

దేశమంతయు విచారసాగరమున మునుగుట

ప్రభుత్వపతాకములను ఆయన గౌరవార్థము ప్రతిచోటున సగము దించుట

మాస్కో, డిసెంబరు 3:—

కిరోవుగారి మరణముచే దేశమంతయు విచారసాగరమున మునిగియున్నయది. ప్రతిచోటున ఆయన గౌరవార్థము ప్రభుత్వ పతాకములు సగము దించబడెను. అప్పుడే ఒక ఫ్యాక్టరీకి కిరోవు గారిపేరు నిడిరి. లెనిన్‌గ్రాడులోనున్న ఉరిటిజీ రాజమందిరమునకు ఇతని శవమును గొంపోవుచుండ దానిని జూచుటకు వేలవేల ప్రజలు వీథులలో గూడిరి. ఇచట గుంపులుగుంపులుగ ప్రజలు వచ్చి శవమును సందర్శించుచున్నారు. స్టాలిన్ ములోటోవు వరోషిలోవు మున్నగు గొప్ప యధికారులు కడసారి కిరోవుగారిశవమును జూచి తమ గౌరవమును వెలిబుచ్చిరి.

హంతకుని అరస్టుచేసిన దాదిగ ఆతనిని ప్రశ్నించుచునే యున్నారు. విప్లవకారులపై తేబడిన నేరము లన్నిటిని అతిరయమున పరిష్కారము చేయవలెనని న్యాయస్థానము లన్నిటికిని ఉత్తరువును పంపిరి. శిక్షకు లగు విప్లవకారుల అపీలును వినజాలము. గాన ఆలస్యముగా కుండవారిని వెంటనే ఉరితీయవలెనని న్యాయస్థానాధ్యక్షుడు ప్రకటించెను. (రూటరు.)

వాషింగ్టన్ నౌకాదళ ఒడంబడిక

ఇటలీ నిరసించదు

రోము, డిసెంబరు 8:—

వాషింగ్టన్ నౌకాదళ ఒడంబడికను ఇటలీ నిరసించదు. జపాను సూచన ఇటలీ త్రోసిపుచ్చెను. (రూటరు.)

ఫ్రెంచి అట్టావా సభ ప్రారంభము

ప్యారిస్, డిసెం 8:—

ఫ్రెంచి అట్టావా సభ ప్రారంభమును బ్రియు గారు గానించిరి. అప్పుడే అయిను వారు సంఘములను నియమించిరి. ఈ సర్వాధ్యక్షులు చేసిన నివేదికపై చర్యను తీసికొనుటకు ప్రభుత్వమునకే అధికారములు. (రూటరు.)

బటేవియారబ్బరు నిబంధనలు

లండన్ ఆక్షన్సర్డం రబ్బరు వర్తకులు ఆమోదించుట

లండన్, డిసెంబరు 8:—

బటేవియారబ్బరు నిబంధనలను లండను ఆమస్టర్డం రబ్బరువర్తకులు ఆమోదించుచున్నారు. డచ్చివారు పూర్తిగ వీటిని అమలుజరుప నిశ్చయించిరని అనుకొనుచున్నారు. రబ్బరును నిలవ చేయరు. నెదర్లండ్స్‌లోను ఈ స్టిండీసులోను రబ్బరు నిలవ యుండుటచే భయపడుచున్నారు. కాని క్రొత్తనిబంధనలు తీవ్రముగనున్నవనుకొనుచున్నారు. రబ్బరు సమస్యను ఈ నిబంధనలకలన చక్కగ పరిష్కరించవచ్చునట. ఈ నిబంధనలను అమలుజరుపుట అంతమలకవ గాకున్నను పరిశీలన సాధ్యమగుటకు చేయవలసిన దాని నంతను డచ్చివారు చేసిరని తలంచుచున్నారు. సింగపూరు శాసనసభవారుకూడ రబ్బరును నిలకచేయరాదని తీర్మానించిరని తెలిసి అందరును సంతృప్తి పడుచున్నారు. అమెరికా వ్యాపారపరిస్థితులు ఉత్సాహకరముగ నున్నయని. అమెరికా సంవత్సరములో 83000 టన్నులు డిసెంబరులో 81000 టన్నులను కొనెదరని ఉత్సాహపడుచున్నారు. (రూటరు.)

రెండు నెలలలో 6 ఉప్పెనలు!!

28 గురు చనిపోయిరి

70 మంది కన్పించుటలేదు

మోటారుపడవ మునుగుట

మ్యాన్లిల్లా, డిశంబరు 8:—

ఉత్తరబూనెను రాష్ట్రములందు రెండునెలలోపుగ 6 వ సారి మహాల ఉప్పెన పట్టెను. మోటారుపడవ తిండ్వర్గు అబుయూకకు దూరముగ మునిగిపోయెను. ఈలోపుగ గతశుక్రవారపు ఉప్పెనలో 28 గురు చనిపోయిరనియు 70 మంది కన్పించుటలేదనియు తెలియుచున్నది. (రూటరు)

బ్రిటిషు రైళ్లు

చవకపయనపు టేర్పాటులు

లండన్, డిసెంబరు 3:—

జనవరి మొదటి తేదీనుండి బ్రిటిషు రైళ్లలో ప్రజలు చవకగ పయనము చేయుటకు ఏర్పాటులు చేయబడును. గతసంవత్సరము వేసవి సెలవులలో పరిశోధనార్థము మైలుకి సెన్నీ చొప్పున టికెట్లను ఇచ్చిరి. అప్పటినే ఈ సంవత్సరమంతయు సాగించెదరు. మూడురోజులలోపుగ పయనమును పూర్తిచేయవలెనను షరతును రద్దు చేసిరి. మైలు 1 కి 3½ సెన్నీల చొప్పున మొదటితరగతి టికెట్లను రానూపోను ఇచ్చెదరు. (రూటరు)

బ్రిటిషు ఐ. సి. ఎస్. ఉద్యోగులు భారతీయులు

వింటర్టన్ ప్రభుని ఉపన్యాసము

లండన్, డిసెంబరు 8:—

కన్సర్వేటివు ఇండియాకమిటీలో మాట్లాడుచు వింటర్టన్ ప్రభువు ఇట్లు నుడివెను. లీకిమిషను సిఫారసులచే ఐ. సి. ఎస్. పరీక్షకు పెక్కుమంది పోటీపడుచున్నారు. క్రొత్తపరీక్షణచే వచ్చుచున్నారు. కాని ప్రభుత్వ పాఠశాలలనుండియా, (పబ్లికుస్కూల్సు) ప్రాత విశ్వవిద్యాలయములనుండి అంతగా వచ్చుటలేదు. మాధ్యమిక పాఠశాలలనుండియా, నూతన విశ్వవిద్యాలయములనుండియు వచ్చుచున్నారు. ఐ. సి. ఎస్. ఉద్యోగులు ధీసంపన్నులు, భారతీయులతోగాని, భారతీయులక్రిందగాని బ్రిటిషు ఐ. సి. ఎస్. ఉద్యోగులు అందులో ముఖ్యముగ యూరపుకులు పనిచేయుటకు కష్టపడుచున్నారనుట నిజముకాదు. పూర్వముపలెగాక ఇప్పుడు బ్రిటిషులు అందరితోను కలిసి పనిచేయుచున్నారు. ప్రతిఖండములోను వారా కారణముచే ఇతర దేశీయులతో బాగుగ పనిచేయ గల్గుచున్నారు. ప్రోవిడెంటు ఫండుకుకూడ కుటుంబ పింఛనుల కొరకబడెడి రక్షణమును ఏలు ఇశ్వరాదాని అడుగగా ఇండియా ప్రభుత్వ ఆదాయమునుండి 18000000 పౌనులను తీసికొనవలసి వచ్చునని యు, దానివలన భారతదేశమునకు కష్టముగ నుండునని యు, అందుచే అట్టి రక్షణము నొసగ వీలులేదని యు వింటర్టను ప్రభువు బదులిడెను. (రూటరు)

సోవియటులు

వారు కొనెడిసరకులకు రొక్కము నే ఇచ్చెదరు

లండన్, డిశంబరు 8:—

పరపతి సౌకర్యములు ఎక్కువ ఖర్చుతో కూడుకొన్నచో తాము కొనెడి సరుకులకు వీలైనంత పరకు రొక్కమునే ఇచ్చికొనుటకు సోవియటులు ఉద్దేశించుచున్నారని రూటరు తెలుపుచున్నాడు. పరపతి సౌకర్యముల ఖర్చులకు లక్షించనిచో రొక్కమునే ఇచ్చెదరు. (రూటరు)

సంస్కరణల నివేదిక

(:o:)

బ్రిటిషు అభిప్రాయములు

అంతా దేవునిచేతిలోనున్నది. మతప్రధాని

లండను, డిసంబరు:—

కాంటరుబరీ ఆర్చి బిషపుగారు, కాంటరుబరీ స్వాతంత్ర్య దినోత్సవమునకు సన్యాసించు, యితర దేశములన్నియు స్వపరిపాలనయందు శ్రద్ధవహింపవలెనట గమనింపదగియున్నదనిరి. 18 నెలలవరకు సెలక్టుకమిటీ చర్చలయందు పాల్గొనిన పిమ్మట అందున్న యిబ్బందులగూర్చి యించుక చక్కతుడనైతిగాని, అంతయు దేవునిచేతిలోనున్నది. ఆతడే విధిని నడిపింపగలడను ధైర్యముతో నుంటినని జెప్పిరి.

బ్రిటను, ఇండియా సఖ్యతసంఘము

బ్రిటను, ఇండియా సఖ్యతసంఘము, గోమను ప్రభువుగారి అధ్యక్షతను సమావేశమయి జాయింటు కమిటీవిశేషకను ఆమోదించుచునే డొన ప్రకటన గావించెను.

ఇండియాలోని ప్రస్తుత పరిస్థితులకు తగిన రాజ్యాంగ సంస్థరణములే సూచింప బడినదని ఈ సంఘమువారి అభిప్రాయము. దేశమంతటికి సంబంధించిన ఫెడరేషను విధానమును బ్రపచిరి.

ఈ శిఫార్సులకును శ్వేతపత్రము శిఫార్సులకు గల వ్యత్యాసమును విచారించి, యిరియే ఉభయ దేశములందును సందేహములను తొలగించునటి గా నుండగలదని దలంచిరి. ఇదు అధికముగ సూచింపబడిన సంరక్షణలు మినహాయింపులు బ్రిటనులో యెంతకాలము వండియే అనుభవము పై యెర్పడుచున్న సాంప్రదాయ సిద్ధములు నిబంధనలకు (కన్వెన్షన్సు) యిని పరిభావువనిరి. పోలీసు, న్యాయశాఖ, మున్నగు ఉద్యోగులకును వర్తకపు హక్కులను నొసంగబడిన సంరక్షణలకు సంతసించిరి. శాసనసభల తిక్క ప్రతిబంధకములకు ఉద్యోగులు లోనగానవసరము లేకుండ గవర్నరులకు అధికారము లొసంగబడిన వనిరి.

కేంద్రశాసనసభకు పరోక్షపు ఎన్నికలుంచుట భారతీయులకు యిష్టముండదుగాని, వాటి అవసరము తీరిన పిమ్మట నూర్పుటకుపయోగకాళము ఉపసంగబడెనని యీసంఘమువారు చెల్పుచున్నారు.

గార్వెనుగారి భయము

జె. ఎల్. గార్వెనుగారు సెలక్టుకమిటీ అల్పసంఖ్యాకర్తల నివేదికను విమర్శించుచు "అబ్జర్వరు" పత్రికలలో కన్సర్వేటివుల ప్రతికూలత భారతదేశమునకు సంస్కరణములు నిరుపయోగమగునట్లు చేయునని. అల్పసంఖ్యాకుల భిన్నాభిప్రాయము బ్రిటిషు స్టేట్సుమెన్లకును, ఇండియాలోని అతివాదుల కనుకూలముగ నుండగలదు, అందు అనుసరింపబడ ప్రత్యామ్నాయ విధానమేమ ఈ సూచింపబడలేదు అందలి సూచనలు విశాశకరముగ నున్నవి. రాష్ట్రములందు నిర్లక్ష్యమును కేంద్రప్రభుత్వమునందు నీరసమును క్షేమకరమని తలంచి అగౌచరమును తెచ్చిపెట్టునని.

సర్ చేంబరులేనుగారు

లండను, డిశంబరు 8:—

కేంద్రప్రభుత్వము శాసనసభలకు జవాబుదారిగ నుండుటయు, లా ఆర్డరులు ప్రజాయత్తమొనరించుటకలవనగల యిబ్బందులను గుర్తించి, దానిని తొలగింప సెలెక్టుకమిటీవారు సూచించిన రక్షణలను విమర్శించుచు సర్ ఆస్టిన్ చేంబరులేను గారు డెయిలీ టెలిగ్రాఫ్ పత్రికలో వ్యాసము వ్రాసిరి.

పదుకొండు స్వతంత్ర రాష్ట్రములనుసృష్టించి కేంద్రప్రభుత్వమును నూర్చకుండ నుంచినచో అట్టి విధానము జయమొందనేరదు. సంస్థానాధీశులు అంగీకరించినందునవే ఫెడరేషను స్థాపించుటకు చెంటనే వీలయినది. వారి తోడ్పాటును నిరాకరించెనేమ నేడు సంస్కరణములు ప్రసాదించుటకు మనకు అధికారములకలవు. కాని ఐదులేకపడ్డేండ్లమునంతరమునకట్టి అధికారముండదును. "కానీ చూదాము" అనుపద్ధతి స్థానిక ప్రభుత్వ చిక్కులు తొలగుటకు ఉపకరించగలదు గాని సామ్రాజ్యమును సంపాదించుటకుగాని సంరక్షించుటకుగాని పనికిరాదు. లా ఆర్డరులు ప్రజాప్రతినిధుల స్వాధీనమునకు నూర్చుటనుగూర్చి కమిటీవారు సూచించిన సంరక్షణలు అవసరమేను అని చేంబరులేనుగారు వ్రాయుచున్నారు. (రూటరు)

జర్మనీ దేశీయవిధానము

బెర్లిన్, డిసంబరు 8:—

పెట్టనులో ఉపన్యసించుచు భావిపరిస్థితులను గూర్చి గోబెలుగా రుపన్యసించిరి. దానివలన చారిత్రమున ఒకఅధ్యాయ మేర్పడునటుచేయదరును ఆవిమయమై ఏమి చెప్పిరని ప్రశ్నింపగ ప్రచారకమంత్రి గోబెలుగా రేమియు క్రొత్తగా దేశీయవిధానమునుగూర్చి చెప్పలేదనియు, ఒకవేళ కార్మికుల బీమావిధానమునుగూర్చి నూట్లాడియుందురనియు ప్రత్యుత్తరం బిడిరి. (రూటరు)

మార్కోనిగారు విశ్రాంతి గైకొనుట

లండన్, డిసెంబరు 8:—

వైద్యులు సంపూర్ణముగ విశ్రాంతిని గైకొనవలెనని మార్కోనీగారికి సలహా నొసగుటచే ఆతడు కొన్నికారములు చికిత్సాలయమున చేర నిశ్చయించుకొనిరి. (రూటరు)

జాయంటుకమిటీ రిపోర్టు

మదరాసు ప్రెసిడెన్సీలో ప్రభుత్వోద్యోగులకు ఉత్తరువు

మదరాసు, డిసెంబరు 8:—

"జాయంటుకమిటీ రిపోర్టులోని విషయములను ప్రభుత్వోద్యోగు లందరును అన్ని శాఖల వారును ప్రజలకు వివరించి చెప్పుచుండవలెను. ఇతరులు అపార్థకల్పనములను చేసినచో వాటిని ఖండించవలెను. అందులకునివేదిక సంగ్రహప్రతులు ఉద్యోగులకందరికిని అందజేయబడెను. ఇది ముఖ్యకర్తవ్యమని ఉద్యోగులందరును భావించవలెను గాని అశ్రద్ధగా చూడగూడదు. "(1) ప్రజలలోకలిగిన సంశయములను తొలగించుట ఇతరులు తెలిపిన అసత్యవిషయములను సవరించుట అరాజకులు చేయుచుట్టి రాజద్రోహ ప్రచారమును ఖండించుట, దొరతనమువారి పద్ధతిని సమర్థించుచు ప్రజలకు వివరించి చెప్పుట, (2) ఇట్టి కార్యములు చేయుటలో ప్రభుత్వోద్యోగులు వీలైనంతవరకు దొరతనమునకు ప్రతికూలురుగానున్న వ్యక్తులను, పార్టీలనుగూర్చి జేమియును తెలుపకూడదు." అని ప్రభుత్వోద్యోగుల ప్రవర్తనము నిబంధనలలో 22-వ నిబంధనలోనున్నది." అని మదరాసు దొరతనమువారు ఉద్యోగులందరికిని సర్క్యులరులను పంపిరి.

* * * *

రిపోర్టుపైని ఇండియా దొరతనమువారి లేఖ ఇంకను పూర్తికాలేదు

డిల్లీ డిసెంబరు 4:—

జాయంటుకమిటీ రిపోర్టునుగూర్చి ఇండియా దొరతనమువారి లేఖ ఇదివరకే లండను చేరినదని కొన్నిపత్రికలలో ప్రకటింపబడెను. ఈలేఖ ఇంకను పూర్తికాలేదు. దనినింకను యిండియా దొరతనమువారు పంపించలేదు. ఈనెల 15 వ తేదిలోగా నిదిపూర్తికాదు. నివేదికకు సంబంధించిన అనేక విషయములనుగూర్చి గవర్నరు జనరలకును యిండియామంత్రికిని నిరంతరమును సంభాషణలు జరుగుచునేయున్నవి. 1935 సెప్టెంబరు అక్టోబరునెలలలోగా యే రాష్ట్రములనుగూడ శాసనసభల ఎన్నికలు జరుగవు. 1938 లోగా ఫెడరేషను యేర్పడదు. (అ. ప్రె.)

పర్లాకిమిడి విభజన

హీరమండలం సభ నిరసనము

పర్లాకిమిడి, డిశంబరు 8:—

గంజికోట సత్యనారాయణ మూర్తిగారు యిట్లు తంతివార్త సంపుచున్నారు:—

2 వ తేదీన హీరమండలంలో ఆంధ్రులు అత్యధికపర సభజేసి అంగరపరు లక్ష్మణమూర్తిగారి అధ్యక్షతను యీ దినపు తీర్మానములను ఏకగ్రీవముగ నామోదించిరి.

(1) పర్లాకిమిడి తాలూకాలో కొంతభాగమును, కేవలము రాజాగారు కోరికను కారణమునసే చారిత్రిక రాజకీయ సాంఘికార్థిక ఆక్షేపణలను ఆంధ్రులు సూచించి వలదనుచున్నను లక్ష్యము చేయక ఒరిస్సాలో చేర్చుటకు జాయింటు పార్లమెంటు కమిటీవారు శిఫార్సు చేసిరని యీసభవారు అభిప్రాయ పడుచున్నారు

(2) ఈసమస్య కేవలము పరిపాలనా సౌకర్యమునకు సంబంధించినది గాని రాజ్యాంగ విధానమునకు సంబంధించినది కాదు గాన, రాజాగారు స్వంత అవసరములనుబట్టి బలపరచినను స్థానిక పరిస్థితు లెరుంగని ఆంగ్లేయులు, సంస్థానమునకు చిక్కులు తెచ్చిపెట్టు యీ సూర్పును దీనరాదు

(3) తెలుగువారు విధికముగనున్న పర్లాకిమిడి తాలూకాను విభజించినచో అన్యాయముగ నుండునని యు, ప్రజల కిష్టముండదనియు పరిపాలనా సౌకర్యమునకు భంగము కలుగునని యు మున్నగు విషయములను బ్రిటిషుపార్లమెంటువారికి ఆంధ్రమహాసభ వారును ఇండియా ప్రభుత్వమువారును మదరాసు ప్రభుత్వమువారును విన్నవింపకోరబడిరి. (4) పై తీర్మానమును అధికారులకును, పత్రికలకును పంపుటకు గ. సత్యనారాయణగారికి అధికార మొసంగబడినది.

బెజిలులో ప్రత్తిపంట

అమెరికా ఎగుమతిదారుల ప్రయత్నములు

న్యూయార్కు, డిసంబరు 8:—

ప్రపంచములో తమ వర్తకముకూడ ఇతరులతో సమానముగ సాగుటకు అమెరికా ప్రత్తి ఎగుమతి వర్తకులు బ్రేజిలులోను మరితర దేశములలోను ప్రత్తిని పండించుటకు పెట్టుబడి పెట్ట ఆలోచించుచున్నారు. (రూటరు.)

స్టాకుమారకము

లండన్, డిసంబరు 8:—

స్టాకుమారకము ఉత్సాహముగానే ఉన్నది. జర్మను బుణములు త్వరలోనే పూర్తిఅయెను. దీనికి కారణము సారుగనులనుగూర్చి ఫ్రాంకో జర్మను ఒడంబడిక కుదురుటయే. గోధుమలు మొక్కజొన్న ధర నిలబడెను ఆస్ట్రేలియాఅర్జంటైను పంట బాగులేకుండుటయే వీటిధర పెరుగుటకు కారణము. (రూటరు)

చార్లస్ జేమ్సు ఓడనెలుగారు చనిపోయిరి. (రూ. ప్ర. తం. కా.

జైరాందాసు దౌలతరాంగారు

పాట్నా చేరుట

(యునైటెడ్)

పాట్నా, డిసెంబరు 4:—

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి జైరాందాసు దౌలతరాంగారు సియాల్దా-ఢిల్లీ యక్సుప్రెస్‌లో నేటి ఉదయము పాట్నా విచ్చేసిరి. ఆచార్య కృపాలినిగారు మది కొందరు కాంగ్రెసు ప్రముఖులు వీరికి స్టేషనుదగ్గర ఘనముగ స్వాగత మొసంగిరి. దౌలతరాంగారు రాజేంద్రబాబుగారి యింట బసచేసిరి.

బీహారు స్త్రీల సమావేశము

స్త్రీలఅనర్హతలను తొలగింపగోరుట

పాట్నా, నవంబరు 30:—

అఖిల భారత మహిళా మహాసభ యొక్క బీహారు శాఖయొక్క వార్షిక సమావేశము నిన్న సాయంకాలమున శ్రీమతి కృష్ణసుగారి యధ్యక్షతక్రింద జరుపబడెను. కరాచిలో జరుగనున్న అఖిలభారత మహిళా మహాసభయొక్క 9వసమావేశమునకు ప్రతినిధులు యెన్నుకోబడిరి.

హిందూ న్యాయశాస్త్రములో ప్రస్తుతము స్త్రీలకు గల అనర్హతలు తీసివేయబడుటకును, యిందు నిమిత్తమొక అఖిల భారత కమిటను నియమింపబడుటకును, సమావేశము యేకగ్రీవముగ తీర్మానించెను. (అ. ప్రె.)

బీహారుశాసనసభ

పాట్నా, నవంబరు 30:—

బీహారు, ఒరిస్సా శాసనసభయొక్క శీతకాలపు సమావేశము పాట్నాలో 1935 నిబ్రవరి 13 తేదీన ప్రారంభమగును. కొద్దికాలపు విరామములతో మార్చి 24 తేదివరకు జరుగును. బడ్జెటు విచారణకొరకు కొప్పువకాలము వినియోగింపబడును. (అ. ప్రె.)

యస్. యం. జోషిగారిని రిమాండుసం దుంచుట

బొంబాయి, డిసెంబరు 4:—

రాష్ట్రీయ కాంగ్రెసు సాంఘిక వామ పార్టీ కార్యదర్శి అగు యస్. యం. జోషిగారిని పూనాలో అరెస్టు చేసిరి. వీరిని రాజధాని మేజస్ట్రేటు ఎదుట హాజరు పెట్టిరి. జోషిగారిని ఒకరోజు పోలీసు నిర్బంధమునం దుంచుటకు మేజస్ట్రేటు అనుమతి యొసంగిరి.

జోషిగారిని చేతి పంకెళ్లతోను, త్రాళ్లతోను మైలుకు పైగా నడిపించిరను నేరము పోలీసువారిపై ఆరోపింపబడెను. (యు. ప్రె.)

ఒకస్త్రీ అవమానము భరింపజాలక ఆత్మహత్య గావించుకొనుట

మేరుపురా, నవంబరు 30:—

24 సం॥ వయసుగల యొక హిందూ యువతి యొక బాలికాపహరణపు కేసులో సాక్ష్య మివ్వవలసివచ్చెను. క్రాసుపరీక్షలో నామెకు కలిగిన అవమానమును భరింపజాలక ఆమె తన గృహమునకు బోయి వెంటనే యొక గోడమీద కొయ్యనుండి యొక త్రాడును ఉరిపోసుకొని ఆత్మహత్య గావించుకొనెను. ఆమె శవమువద్ద తనసిబిడ్డను కూర్చొనియుండెను. శవపరీక్ష గావింపబడి, ఆమెమెడను చెరుటవలన ఆత్మహత్య యొనర్చుకొనినట్లు పంచాయితి తీర్పు గావించెను. (అ. ప్రె.)

పత్రికాకార్యాలయమును పోలీసులు సోదాచేయుట, సంపాదకుని అరెస్టుచేయుట

న్యూఢిల్లీ, డిశంబరు 1:—

ఇచ్చట నొకవారపత్రికయొక్క కార్యాలయమును సి. ఐ. డి పోలీసువారు ముద్రణశాసనము 18 సెక్షనుక్రింద సోదాచేసి సదరుపత్రికయొక్క 2000 ప్రతులను స్వాధీనపరచుకొనిరి. ఈ పత్రికయొక్క సంపాదకుడు దీక్షలేమను గానింపకుండ పత్రికను ప్రకటించెననియు, భోపాలుసంస్థానము గూర్చి కొన్నివ్యాసములను తన పత్రికలో ప్రకటించెననియు తెలియుచున్నది. ఇతనిని పోలీసువారు అరెస్టుచేసిరి. (అ. ప్రె.)

మోటారుకంపెనీ తగులబడుట

న్యూఢిల్లీ, డిశంబరు 1:—

మోటారు వ్యాపారస్థులగు నారాయణకంపెనీ యొక్క భవనములో నేటిఉదయమున అగ్ని పుట్టి భవనమంతయు పూర్తిగ తగులబడెను. ఫైరుబ్రిగేడు వచ్చి ఒకగంటలో అగ్ని చల్లార్చెను. (అ. ప్రె)

సారుగనుల ఖరీదు నిమిత్తము ఇచ్చెదమన్న మొత్తమును జర్మనీ విస్తారముగ నగదు రూపముగ నీయదు 11000000 టన్నుల బొగ్గును బుణపరిష్కారార్థము ఇచ్చును. ఇది ఒక సంవత్సరపు బొగ్గుకు సమానము. (రూటరు.)

ఇండియా స్టేట్సు బ్యాంకు కుట్ర నేరము

ముద్దాయిలను సెసన్సు విచారణకు పంపుట

(అసోసియేటెడు)

అలహాబాదు, డిసెంబరు 4:—

ఆగ్రాలోని ఇండియాస్టేట్సుబ్యాంకు ద్రవ్యమును అపహరించిన నేరము బి. యస్. విద్యార్థి ఏ. బి. తండాయి, కె. ఆర్. గోపీనాథసింగు, గోవిందప్రసాదు, కె. బి. టాండన్ గార్లపై ఆరోపింప బడెను. చాల కాలమునుండి పైకుట్ర నేరము విచారింపబడుచున్నది. ముద్దాయిలనందరిని సెసన్సుకోర్టు విచారణకు పంపిరి.

నిరాకరించుట మంచిదికాదు

సర్ సప్రూగారు సమష్టి చర్యనుగూర్చి చెప్పుట

సెలెక్టు కమిటీగూర్చి అభిప్రాయము

లాహోరు, డిశంబరు 4:—

రోర్టు పనిమీద వచ్చిన సర్ సప్రూ గారిని సందర్శించి జాయింటు కమిటీ రిపోర్టును గురించి ప్రశ్నింపగా ముందుకర్తవ్యము గూర్చి యిట్లు చెలిపిరి.

"దేశీయులందరిని ఏకాభిప్రాయమునకు తెచ్చుట కష్టసాధ్యమని నాభయము. అయినను ప్రయత్నము చేయవలెను. ఇండియాలో పార్టీలనాయకత్వము వహించువారు యీ విషయమున ముందంజ వేయవలెను. కాని ప్రతిపక్షము తమ అభిప్రాయమే నెగ్గవలెనని పట్టుతో ఒడంబడికకుదురుట కష్టమైని వారు జ్ఞాపకముంచుకొనవలెను.

"నివేదిక ఆశాభంగముగ నున్నదని గాని, అసంతృప్తికరమనిగాని, "నిరాకరింపవలెన" నిగాని ఊరక చెప్పిన చాలదు. "నిరాకరించవలె"నను పదముగూడ "అసంతృప్తికరము" అను అర్థములోనే ఉపయోగించుచో చాలపొరబాటులకు కారణమగును. నిరాకరించుట యనగా సంస్కరణ విధానములందు పాల్గొనకుండుట యని అర్థమగుచో ఆపదము పయోగించువారు ఆఅర్థముతో ఉపయోగించలేదనియే నాయభిప్రాయము. మన అసంతృప్తితో పాటు, కొన్ని అభివృద్ధికరమగు సిఫార్సులను అమలుజరుపుట మంచిదని నాయభిప్రాయము." (యు. ప్రె)

రైతుల ఋణవిమోచన చిత్తుచట్టము

మరల శాసనసభవారి విమర్శకు పంపబడు సూచన

(యునైటెడు)

లాహోరు, డిసెంబరు 4:—

క్రిందటి శుక్రవారము శాసనసభవారి ఆమోదమును బడసిన రైతులఋణవిమోచన చిత్తుచట్టములో కొన్ని సవరణలను సూచించి గవర్నరు దీనిని మరల శాసనసభవారి విమర్శకు పంపెదరను సంగతి స్పష్టమైనది

భారత ప్రభుత్వముతో సంప్రదింపులు జరుగుచున్నటుల తెలియుచున్నది. చిత్తుచట్టము మరల శాసనసభవారి విమర్శకు వచ్చినపక్షమున రూరల్ పార్టీవారు ఇదివరలోమాదిరి కాకుండా ఎక్కువ సహనమును చెల్లించెదరని తెలియుచున్నది.

అబ్దుల్ హమీద్ గారు

ఎఱవాడ చెరసాలనుండి నిన్న విడుదలైరి.

బొంబాయి, డిసెంబరు 4:—

ఉరుదు దినపత్రిక "హిలాల్" యొక్క సంపాదకుడగు అబ్దుల్ హమీద్ గారు 2 వం॥ కారాగృహవాసము పూర్తిగా అనుభవించి నిన్న విడుదలైరి. వీరు నేడు బొంబాయి వచ్చిరి. నాయకులు వీరిని కాంగ్రెసు భవనమునకు తీసికొని వచ్చిరి. (యు. ప్రె.)

సార్ ఒడంబడిక

వారంటు బొగ్గుగనుల సమస్య

ఫ్రెంచివారికి జర్మనీవారు రాయల్టీనిత్రయేర్పాటుచేసికొనుట

రోమ్, డిసెంబరు 4:—

వారంటు బొగ్గుగనులను రెండింటిని జర్మనీవారు రిపేండ్లవరకు ఉపయోగించుకొనునట్లున్నను, ఫ్రెంచివారికి జర్మనీవారు రాయల్టీని యిచ్చునట్లున్న సార్ ఒడంబడికలో యేర్పాటుచేయబడినది. మొత్తమునిరువు 110 లక్షల టన్నుల బొగ్గుగనులనుండి ఉత్పత్తి భాగములదనియు దానివలన 450 లక్షల ఫ్రాంకులవరకు అందనా వేయబడెనని యు తెలియుచున్నది. జర్మనీవాలే గనుల నుపయోగించుకొని, ఫ్రెంచివారికి రాయల్టీనిచ్చెదరు. బొగ్గు జర్మనీవారికి చెందియున్నట్లు తెలియుచున్నది. (యు. ప్ర. తం.)

కడపటివార్తలు

మహాత్ముడు డిల్లీకి రానుండుట

మహాత్మునకు బసను యేర్పాటుచేయుట

ఢిల్లీ, డిసం 1:—

ఈనెల 15 వ తేదీకి మహాత్ము డిచటికివచ్చును. పాతఢిల్లీలో కింగ్స్‌వేరోడ్డులో కట్టవలచిన హరిజనాశ్రమమునకు లాయ్యగా మహాత్ముని బసకొరకొక చిన్న గృహమును తొందరగా నిర్మించుచున్నారు. దానిలో రెండు గదులును వంటగదియును స్నానముల గదియును మూడువైపుల వసారాలును యుండును. డక్కా గ్రామము దీని కెదురుగా నుండును. కింగ్స్ వేపరోడ్డు ఆవలి ప్రక్కన మునిసిపాలిటీవారి క్షయరోగ చికిత్సాలయమున్నది. మహాత్ముడు ప్రతి సంవత్సరమును మూడునెలల పాటు ఢిల్లీలో హరిజనాశ్రమములో నివసించుచుండవలెనని చాలమంది మహాత్ముని కోరిరి. మహాత్ము డిపుడు ఢిల్లి వచ్చినచో ఇంతరోజులకు తక్కువగాకుండ నిచటనుండును. (స్వ. ప్ర.)

బోసుగారు అలహాబాదు వచ్చుట

విమానముమీద వచ్చిరి

అలహాబాదు, డిశంబరు 4:—

డబ్బి విమానముమీద సుభాషచంద్రబోసుగారు నేడు బ్రాయోలీ విమానశాల దగ్గఱ దిగి నేడు మధ్యాహ్నము కలకత్తా వెళ్లిరి. ఆ విమానముమీద యితర ప్రయాణికు లెవరును రాలేదు. బోసుగారొక్కరే వచ్చిరి. బోసుగారి కింకను ఆరోగ్యము సరిగా కలుగలేదు. పాసు పోర్టును గూర్చి తగాదాగా నున్నదని బోసుగారు చెప్పిరి. పండిత గోవింద మాలవ్యాగారు బోసుగారిని చూచుటకు వెళ్లి పండిత మదనమోహన మాలవ్యాగారి ఆరోగ్యమును గూర్చి బోసుగార డిగిరి. (అ. ప్రె)

చిత్తూరు మునిసిపల్ సంఘసమావేశము

చిత్తూరు డిసంబరు 2:—

చిత్తూరు పురపాలకసంఘ సభ్యులు 28-11-34 వ తేది సమావేశమై అసెంబ్లీ ఎన్నికలయందు ఖండవిజయము గాంచిన ఎం. అనంతశయనంగారిని అభినందించుచు నొక తీర్మానము గావించిరి. క్రొత్తగా నెన్నుకొనబడిన చేర్మను బి. ఆర్. నంబెరమాళ్ చెట్టిగారు అధ్యక్షత వహించిరి. నాటి కార్యక్రమ విషయమై కమీషనరుగారు చేర్మనుగారికి ముందుగా తెలిపియుండనందున నాటి సమావేశ మంతటితో ముగిసెను.

1-11-34 వ తేది మరల సమావేశమై పరశు వెంకట మునస్వామి చెట్టిగారి వైను చేర్మనుగ నెన్నుకొనిరి.

భహిరంగసభ

మదరాసు, డిశంబరు 3:—

సాయంకాలము 6 గంటల యప్పుడు పెరంబూరు రైల్వేస్టేషనున కెదురుగా నుండు భహిరంగభూములలో వి. వి. గిరిగారిని, మత్తురంగ ముదలియార్ గారిని వాళ్ళరి బియ జము పై అభినందించుటకై పెరంబూరు వాసస్థులాక భహిరంగ సమావేశము గావించెదరు. సాయంకాలము 5-30 గంటల యప్పుడు యూనియన్ బోర్డు భవనములయందు సెంబియిన్ యూనియన్ బోర్డువారు గిరిగారికిని, మత్తురంగ ముదలియారుగారికిని అభినందన పత్రమును సమర్పించెదరు.

జా. పా. క. రిపోర్టు:

పాట్న న్యాయవాదుల ప్రతిఘటనము

పాట్న, డిసెంబరు 4:—

భారత దేశమున ఐ. సి. యస్. ఉద్యోగులనే ప్రధాన న్యాయమూర్తులుగా నియమింపవలెనని జాయింటు పార్లమెంటరీ కమిటీ రిపార్టులో సూచింపబడెను. పాట్న హైకోర్టు న్యాయవాదులు నేటి ఉదయము సభ చేసి పై సూచన ప్రతిఘటించు తీర్మానించిరి. (యు. ప్రె.)

రోగికి విమానముద్వారా మందుసప్లయి

కలకత్తా, డిసంబరు 4:—

పనితుల జిల్లాలోని (అస్సాం) తేయాకుతోట మేనేజరు హెచ్. ఓలర్‌గారికి అస్వస్థగానున్నది. వ్యాధి ఎక్కువైనది. ప్రాణవాయువు అవసరమైనది. కలకత్తానుండి పనితులకు మామూలుగా 36 గంటల ప్రయాణము. విమానముద్వారా 6 గంటలలో రోగికి అవసరమైన మందును కలకత్తానుండి తెచ్చిరి. (యు. ప్రె)

హెడ్‌మాస్టరు తలగుడ్డను దారిదొంగలు లాగుకొనుట

లాహోరు, డిశంబరు 4:—

క్వెట్టాప్రదేశపు హైస్కూలు హెడ్‌మాస్టరు సంకవ సాహెబ్ అను గ్రామమునుండి తనపిల్లలతో ఇంటికివెళ్లుచుండగా దారిలో దొంగలు వీరినెదిరించి, వీరిస్వాధీనము నందున్నరు 7లను అపహరించిరి. మీదు మిక్కిలి తలగుడ్డను గూడ లాగుకొనిరి. (అ. ప్రె. ప్రె)

"స్వరాజ్య" పత్రిక ఆగిపోలేదు

ఆంధ్రకేసరి ప్రకాశంపంతులుగారు

శ్రీయుత గొల్లపూడి సీతారామశాస్త్రిగారు ఖద్దరు సంస్థానమునుగురించి వ్రాయుచు, "స్వరాజ్య" పత్రిక ఆగిపోయినదనిన్ని, రామశాస్త్రిగారు తిరుగవస్తున్నారనిన్ని వ్రాసినారు. "స్వరాజ్య" పత్రిక ఆగిపోలేదు. నీకోమెషిన్ల మీద పనిచేసే, ఆపరేటర్లు మెస్సర్ కొంతమంది, పమ్మెకట్టు చేసియుండుటచేత పని ఆపుచేయవలసి వచ్చినది. కొద్దికాలములోనే "స్వరాజ్య" పత్రిక యింగ్లీషులోనే కాకుండ, అరవ వారపత్రిక కూడ పారంభించి, రాబోవు రాష్ట్రీయ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థుల తరపున పనిచేయుటకు సిద్ధముగానుండును. డైరెక్టర్లు యీనెల 15 వ తారీఖున మీటింగుచేసి, ఏ ఏ మాసములలో ఏ ఏ పత్రిక ప్రారంభించబడునది ప్రచురింపనున్నారు.

రక్షణ ఎవరికి?

"ఇంగ్లాండులోని బ్రిటిషు వర్తకులకే"

స్వామి వెంకటాచలం శ్రేష్ఠిగారి అభిప్రాయము

(యూనైటెడు)

గుడివాడ, డిసెంబరు 3:—

"రక్షణలవలన భారతదేశములోని ఆంగ్లేయ వాణిజ్య ప్రముఖులకుగూడ లాభములేదు. ఇవి ఇంగ్లాండులోని బ్రిటిషు వర్తకులకుమాత్రమే వినియోగపడును" అని భారత శాసన సభ్యుడగు స్వామి వెంకటాచలం శ్రేష్ఠిగారు జాయింటు పార్లమెంటరీ కమిటీ రిపోర్టులోని వ్యాపార రక్షణలపై అభిప్రాయమును వెల్లడించిరి.

భారతదేశమున ఎగుమతి వ్యాపారములో ఎక్కువభాగము ఆంగ్లేయుల చేతులలోనే యున్నదనియు, అట్టావా ఒడంబడికమూలమున భారతదేశమునుండి ఇంగ్లాండుకుగప్పి రిక్కిన విదేశములకు ఎగుమతివ్యాపారము తగ్గినదనియు, ఇట్టి పరిస్థితులలో రక్షణలవలన ఆ విదేశవ్యాపారము అడుగంటునననియు శ్రేష్ఠిగారు స్పష్టపఱిచిరి.

వాతావరణస్థితి

1934 సం॥ డిసంబరునెల 4 వ తేది మంగళవారము ఉదయము 8 గంటలు

పట్టణములు	అత్యధికోష్ణము	అల్పోష్ణము	గత 24 గంటలలో వర్షము	నవంబరు 1-వ తేదినుండి వర్షపు మొత్తము	సామాన్యము కన్న ఎక్కువ, తక్కువ వర్షము
గోపాలపూర్	80	59	0	2 7	—1.4
విశాఖపట్టణము	79	65	0	4 1	+0.2
కాకినాడ	79	68	0	4.1	—1.6
మచిలీపట్టణము	80	68	0	7.7	+1 8
కర్నూలు	85	67	0	2 0	+0.8
బళ్లారి	84	60	0	1 0	—1.3
కడప	84	62	0	3.2	—0.5
నెల్లూరు	83	67	0	2.4	—9.4
కడలూరు	81	69	0	10.2	—5 9
వెల్లూరు	81	62	0	2.7	+ 0
సేలము	85	69	0	3.6	—0 8
కోయంబుత్తూరు	84	68	0	1 1	—2.9
తిరుచునాపల్లి	82	71	0	6.1	+0 1
నాగపట్టణము	82	72	0	8.9	—10.6
మధుర	87	71	0	2 9	—2.3
పాంబన్	82	76	0	4.2	—9 5
పాలంకోట	0	0	0	0 6	—7.6
తిరువేంద్రము	87	77	0	6.5	—0.6
కొచ్చిన్	88	72	0	8.1	—3 9
మంగళూరు	91	71	0	1.8	—1.5
మెర్‌కార	75	59	0	2.0	—1.8
మద్రాసు	83	68	0	1.9	—13.4
చెంగల్పట్టు	78	57	0	1.2	—1 8
కూనూరు	67	51	0	5 6	— 0
కొడైకెనాల్	65	49	0	5.1	—4.0
కాలికట్టు	80	73	0	6 6	+1.0
కొలంబో	85	74	0	21 7	+8.7
బొంబాయి	89	69	0	3 7	+3 3
కలకత్తా	81	59	0	0 9	+0.2
కాన్పూరు	81	47	0	0	—0.4
ఢిల్లి	83	46	0	0	—0.1
కరాచి	87	65	0	0	+ 0
లాహోరు	78	42	0	0	—0.1
లాక్నో	82	49	0	0	—0.2
బాగపూర్	78	50	0	1.3	+0.6
పెషావర్	80	45	0	0.1	—0.3
రంగూన్	87	68	0.1	1.2	—1.6
సిమ్లా	62	48	0	0	—0 6

సంగ్రహము:—మద్రాసు రాజధానిలోను, మైసూరులోను ఆకసమున కొద్ది మేఘములుగలవు. దక్షిణమద్రాసులో కొద్దివర్షము కురియవచ్చునని సూచింపబడినది. (అ. ప్రె.)

(P. P. B.)

మైలాపూరునం దున్న మూగబధిరపాఠశాలయందు విద్యార్థులు తయారుచేసిన వస్తువుల ప్రదర్శన ప్రారంభోత్సవమును గవర్నరుసతి జరిపెను. ఆమె మధ్య నిలిచియున్నది.

హిందీ ప్రచారవారము

అన్ని యెడలను ఉత్సాహము

మదరాసు, డిసంబరు 3:—

దక్షిణఆర్కాటు హిందీప్రచారసభ, కోయంబుత్తూరు హిందీ ప్రచారక్షేత్రటుటికొరాన్ హిందీ ప్రేమీ మండల్, తిరుచూరు హిందీ విద్యార్థుల వీరందరును వారోత్సవమును విశేష కార్యక్రమములతో అత్యుత్సాహముతో జరుపుచున్నారు. దక్షిణ ఆర్కాటుజిల్లా హిందీ సంఘమును కడలూరు హిందీసంఘమును ఇప్పుడిప్పుడే స్థాపింపబడియు అనేక సమావేశములను గూర్చ గలిగి అత్యుత్సాహముతో పనిచేయుచుండుట ప్రశంసనీయాంశ విషయము. కోయంబుత్తూరు హిందీసభవారు గౌరవనీయులు వి. సి. వెల్లింగిరి గౌండరుగారు టి. ఎ. రామలింగం చెట్టియార్ ఎం. ఎల్. సి. గారు మొదలగు గొప్పగొప్పవారి దస్కత్తులతో నొక వేడికోలుపత్రమును తయారుచేయించి హిందీప్రచార వార్షికోత్సవమును జరుపుటకై ప్రోత్సహించ దొడంగిరి. టుటికొరాన్ హిందీప్రచార సభవారు హిందీప్రచార వార్షోత్సవము అచ్చటి యనేక విద్యాసంస్థలయందు జరుపబడుటకై కార్యక్రమపట్టికను ముద్రింపించి పంచిపెట్టిరి. తిరుపత్తూరు, కానిట్టం, నేయతిన్‌కార, పాలకోళ్, ఉండి, వారును అనేకవిధములైన ప్రచార మార్గములచే పురజనుల నాకర్షింపగలిగి యున్నారు.

మదరాసునం దెన్నియో స్థలములయందు సమావేశములు గావింపబడుచున్నవి. 8-11-34 వ తేది శనివారమునాడు ధనసహాయమునకై కొన్ని హ్రస్వరంగములను ప్రదర్శించుటకై తమ వీర్పాటులు గావింపబడినవి. ఉత్తర భారతీయులును, దక్షిణ భారతీయులును కొందరు ఈహ్రస్వరంగములయందు పాల్గొని తమ కౌశలములను చెల్లించుటకు సమ్మతించియున్నారు. బంగాళీ, గుజరాతీ దేశముల నాట్యములుగూడ ప్రదర్శించబడును.

ఎందరో వాలంటీరులును విద్యార్థులును పతాకముల నమ్మిన హిందీప్రచారసభకు సభ్యులను చేర్చప్రయత్నించు చున్నారు.

అన్ని పట్టణవారును సమావేశములను గావించి జాతీయభాషయైన హిందీభాషయొక్క ఉపయోగమును ప్రజల కెఱింగించును యుపన్యాసములను గావింప వలయునని కోరుచున్నారు. ఈవారము ముగియులోపల హిందీబోధనాలయములను స్థాపింపవలయునని యున్నారు. నాపేరు చేరగోరువారు ముందే తెలుపవలయును.

తిరుచునాపల్లి

తిరుచునాపల్లి, డిసెంబరు 3:—

హిందీ ప్రేమ మండలి యాజమాన్యమున జరిగిన హిందీ ప్రచార వారము ప్రారంభోత్సవమును యస్. గోపాలదాసుగారు జరిపిరి. పురమందిరమున శ్రీమతి కల్యాణి అమ్మాళ్‌గారి (డాక్టరు టి. వి. యస్ శాస్త్రిగారి పతీమణి) అధ్యక్షతను బహిరంగసభ జరిగినది.

కోయంబత్తూరు

కోయంబత్తూరు, డిసెంబరు 3:—

హిందీవార మహోత్సవము నిన్న ప్రారంభమైనది. పురపాలక సంఘ ఉపాధ్యక్షుడగు టి. రాఘవాచారియారుగారి అధ్యక్షతను పురమందిరమున బహిరంగసభ జరిగినది. హిందీని జాతీయభాషగా పరిగణించి, అందరు హిందీ నేర్చుకొనవలెనని కోరుచు పలువురు సభలో ఉపన్యసించిరి. (అ. ప్రె.)

అన్నపూర్ణాదేవి వార్షికోత్సవము

శ్రీ అన్నపూర్ణాదేవిగారి వార్షికోత్సవము ఇనివరలో జరుగవలసియుండి కారణాంతరములచే ఈనెల 8 వ తేదికి మార్చబడెను. ఇంగ్లాండు పీఠవనిత, భారతదేశమునకు అపారసేవ చేయుచున్న కడిన్సు సతిగారు అధ్యక్షత వహించెదరు. డాక్టరు రామచంద్రరావు, కోలవెన్ను రామకోటేశ్వరరావు, అడపా బాపిరాజు, దుగ్గిరాల బలరామకృష్ణయ్య, వి. యల్. శాస్త్రి, తుర్లపాటి రాజేశ్వరమణి, ఉన్నవ లక్ష్మీబాయమ్మ మున్నగు ప్రముఖులుపన్యసించెదరు. కార్యక్రమ వివరములు మందు ప్రకటించబడును.

ఇట్లు: అన్నపూర్ణాదేవి స్మారకసంఘసభ్యులు:— దాసు నారాయణరాజు, ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ, మాగంటి బాపినీడు, మల్లూరి చుక్కమ్మ, మోతే వారాయణరావు, పసుమర్తి పురుషోత్తం, కలగర పిచ్చమ్మగార్లు.

పోలీసులతో కొట్లాడినందులకు జరిమానా

మదరాసు, డిసంబరు 4:—

రాయపురవాసులు నటరాజన్ చెంగన్న కణ్ణుగార్లు 2054, 772 నెంబర్లుగల ఇరవురు పోలీసువారలను వారు డ్యూటీపయినుండు నపుడు భంగపరచినందులకై 2 వ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటుగారు టి. ఆర్. కృష్ణస్వామి అయ్యంగారు వారిగవురికి ఒక్కొక్కనికి రు 15 రూపాయల జోమానా వేసిరి. జరిమానా పైకమును వారు కట్టలేక పోయిన ఒకనెల కఠిన శిక్షను పొందవలయును.

నటరాజన్ అను వాతను 2954 నెంబరు పోలీసువాని తలపై నొక మట్టిసుండను విసరి గాయము గావించెను. రెండవవాడు వెనుకనుండి యాతనిని కొట్టెను. ఈ పోలీసువా రెప్పుడో నటరాజన్ తండ్రిపై నేరము కనిపెట్టినందున వానికి పోలీసువానిపై వానికి పగ యుండునట్లు తెలియవచ్చుచున్నది.

కాశీమోసు జాలరికత్తులు

మదరాసు, డిశంబరు 4:—

కాశీమోసునందలి జాలరిపండ్ల రెండుకక్షులును సిటీ పోలీసుకమిషనర్ మొదలగువారి సహాయమున తమ తగాదాలను వీడి స్నేహభావమును దాల్చిరి.

మంగళూరునుండి

రిజర్వు బ్యాంకు డైరెక్టర్లు

కలకత్తా, డిసెంబరు 4:—

ఇకముందు యేర్పాటు చేయవలసిన రిజర్వు బ్యాంకుకు మంగళూరునుండి సర్ ఎడ్వర్డు జెకాథాల్, సర్ బ్రదరాసు గోయంకాగార్లను డైరెక్టర్లుగా గవర్నరు జనరలు నియమించినట్లు తెలియుచున్నది. (యు. ప్రె.)

సర్ షణ్ముఖంచెట్టిగారు

కోయంబత్తూరు, డిసెంబరు 3:—

భారత శాసనసభాధ్యక్షుడగు సర్ ఆర్. కె. షణ్ముఖంచెట్టిగారు మదరాసు నుండి నేడు కోయంబత్తూరు వచ్చిరి. (అ. ప్రె.)

నూతన షెరిఫ్

మద్రాసు, డిసెంబరు 4:—

జే యం. జస్టిస్టుగారు నూతన మద్రాసు షెరిఫ్‌గా రావోవు వత్సరమునకు నియమింపబడిరి. వీరు డిసెంబరు 25 తేదీన తమ ఉద్యోగమును స్వీకరించెదరు. వీరు పి. ఆర్. అండు చున్న డైరెక్టర్లలో నొకరు.

హిందీ-ఆంధ్రము

(ఉన్నవ లక్ష్మీనారాయణగారు)

ఇటీవల ఆంధ్రపత్రికలలో హిందీప్రచారమునుగూర్చి వాదోపవాదములు జరుగుచున్నవి. వానిని పరిశీలించగా దేశమంతకును అర్థమగునొక భాషయొక్క ఆవశ్యకతనుగూర్చి అందరును ఏకాభిప్రాయమునే కలిగియున్నారు. ఇంగ్లీషు అట్టి స్థానము నాక్రమించగలదని యెవ్వరును దెప్పవాహపించరు. కొందరు లేఖరులు దేశభాష కావలయునుగాని హిందీ పనికిరాదని వాదించినవారును ఒకరిద్దరున్నట్లు కన్పట్టునుగాని మఱి యేభాష పనికివచ్చునో సూచించలేదు. మహమ్మదీయులు కొందరు ఉర్దూ కావలయునందురుగాని దానికిని హిందీకిని విశేష భేదములే కండుటచే హిందువులకు హిందీయే తగియున్నది. హిందీతచ్చినవారు సాధారణముగ ఉర్దూ నుగ్రహింపగలరు. రాష్ట్రాభిమాన మెక్కువగల పేరుపడిన బంగాలీ లెవరియినను బంగాలీ రాష్ట్రభాషకావలయునన్నను ఎవ్వరును హర్షించరు. హిందీభాష ఎనిమిదికోట్ల భారతీయులకు మాతృభాషగనుండి ఉత్తర హిందూస్థానమంతటను దక్షిణ హిందూస్థానములో ఘూర్జర మహారాష్ట్ర హైదరాబాదు రాష్ట్రములలోను అర్థమవుతూ విశేష సంస్కృతపదభూయిష్ఠ మగుటచే హిందువులకును చాల అరబ్బీ ఫార్సీమాటలను గలిగియుండుటచే మహమ్మదీయులకును అంగీకరింపదగియున్నది. హిందూదేశములో రాష్ట్రభాషయగుటకు హిందీకంటె ఎక్కువ హక్కులుగల భాష మఱియొకటి లేదు.

ఐరోపాఖండమందు న్నిశేషములలోను ఫ్రెంచి సర్వసామాన్యముగ విద్యావంతు లందరిచేతను చదువబడుచున్నది. జర్మనీదేశీయులు బహుమంది వర్తకభాషయను కారణముచే ఆంగ్లభాషనుకూడ చదువుచుందురు. జడ్డీకములో మిడతపోటన్నట్లు హిందీప్రచారము సాగుచున్న మొదటిరోజులలోనే హిందీసమ్మేళనములు జరుగగూడనని చందాలివ్వగూడదని ఆందోళన పుట్టించుటతో చరిపని.

హిందీప్రచారమువలన ఆంధ్రాభిమానము తగ్గినదట. దేనివిబట్టి ఈ ఊహ? పాఠశాలలసంఖ్య తగ్గినదా? ఆంధ్రము చదువు బాలురసంఖ్య తగ్గినదా? హిందీభాషకూడా వచ్చినయెడల తెలుగునకు తీపిలేస్తదా? చాలమంది తెలుగువచ్చినవారు హిందీ చదువుట మిక్కిలి ముచ్చటగనున్నది లోకములో వివిధ వాఙ్మయముల నుండియు ప్రకృతి శాస్త్రములను తత్వశాస్త్రములను కావ్య నాటకములను హిందూదేశములోని ప్రతిభాషలోనికిని తర్జుమా చేయుట దుస్తరము. అతి వ్యయముతో గూడినపని. తర్జుమా చేసినను చిన్న భాషలలో తగినన్ని ఖర్చుసు కష్టము. ప్రపంచములోని ఉద్గ్రంథముల నెల్లను ప్రతి హైందవ భాషలోనికిని తర్జుమా చేయుట సాధ్యమయిన పనిగాదు. ఏకో ఒకటి రెండు పెద్ద భాషలలోనికి మాత్రమే అట్టి ఉద్గ్రంథములను తర్జుమా చేయుట సాధ్యమగును. ఇతర హైందవ భాషలు మాట్లాడువారు పయితము లోకములోని ఉద్గ్రంథములను హిందీభాషలోనికి మార్చుటకు తోడ్పడవలసిన ధర్మమైయున్నది. అట్టి భారమును ఒక్క హిందీవారిపై పెట్టుట ధర్మముగాదు.

మాకు జాతీయ ప్రభుత్వమె యుండి కమెల్ పాషావంటి మహానాయకుడే యున్నచో ప్రతి హైందవుడును హిందీని చదివియే తీరవలయునని చట్టమే చేసియుండును. దానికి ప్రత్యామ్నాయముగ మహాత్ముడు ప్రతి కాంగ్రెసు ప్రతినిధియు హిందీలో సంతకము చేయవలయునని చట్టము చేయించియున్నాడు.

ఆంధ్రులలో కొందరికిగల అమితాభిమానమే భారత, కోయ, లంబాడీ, ఎరుకల మున్నగు తెగలవారికి కూడా కలిగి తెలుసుమీదటండెత్తి తెలుగు భాష చదువకూడదని ప్రచారము సాగించినయెడల చేయవలసినదేమి? ఈ తెగల భాషలకు ప్రత్యేక లిపులు క్రొత్త వ్యాకరణములు సృష్టించువారు కూడ బయలుదేరుదురు. అప్పుడు గతి యేమి! చట్టమే శరణ్యమగును. అందుచేతనే బరోడాలో చట్టము హిందీని రాజభాష చేసినది.

అభిప్రాయ భేదములకును ప్రచారములకును మితియుండవలయును. హిందీ సమ్మేళనములు జరుగగూడదని చందాలివ్వగూడదని జరుపు ప్రచారములకు తగిన విలువయే యిత్తురని దేశీయులను ప్రార్థించుచున్నాము.

స్థానికవార్తలు

చెన్నపురియందు

దీపములు వెలిగించువేళ

రేపు 5 వ తేదీ సాయం. 6-12 గం.
6 వ తేదీ సాయం. 6-12 గం.

మద్రాసు కార్పొరేషను

రేడియో సంగీతకార్యక్రమము

రేపు 5 వ తేది సాయం. 4 నుండి 4-30 గం. వరకు తెనియసు కథ (బడిపిల్లలకుగాను).

సాయం. ఎం. తురాబాలీగారి హిందూస్థానీ సంగీతము (గాత్రము).

6 వ తేదీ సాయం. 4 నుండి 4 30 గం. వరకు బడిపిల్లలకుగాను సంగీతపాఠము.

సాయం. 5-30 గం. శ్రీనివాస రాజుగారు-దక్షిణదేశపు సంగీతము (వీణ).

నియామకము

మదరాసు, డిశంబరు 4:—

అనంతపూరు బయ్యప్పరెడ్డి ఎం. ఎల్. సి. గారిని అనంతపురము పబ్లిక్కు ప్రాసిక్యూటరుగా నియమించినట్లు తెలియవచ్చు చున్నది.

సౌతుఇండియన్ చేంబర్సు సమావేశము

మదరాసు, డిశంబరు 4:—

సౌతుఇండియన్ చేంబర్సు కమిటీవారు రైలు రేటిల్సు మొదలువాటిని గురించి సర్ అర్నెస్టుబాడ్ (జనరల్ ఆడిటర్) గారితో కలిసి చర్చించుటకై రేపు సమావేశమయ్యెదరు.

ఒక సంవత్సరము కఠినశిక్ష

మదరాసు, డిశంబరు 4:—

అప్పామదలియార్ అను 32 ఏండ్లవాడు మాంటురోడ్డు నందలి ఒక అంగడినుండి కొన్ని వెండి పాత్రములను దొంగిలించినందులకై ప్రధాన ప్రెసిడెన్సీ మేజస్ట్రీటు అబాస్ అలీగారు వానికి ఒక సంవత్సరపు కఠినశిక్ష విధించిరి.

విందు

మదరాసు, డిశంబరు 4:—

కె. శ్రీనివాసన్‌గారు యునైటెడ్ ఇండియా లైఫు అష్యూరెన్సు కంపెనీ భవనములయందు నిన్న మధ్యాహ్నము కె. శ్రీనివాసన్‌గారు తిరువాన్‌మూరు దివాన్‌గారైన మహమ్మదు హబీబుల్లాగారికి విందొసంగిరి.

ట్రాము ప్రమాదము

మదరాసు, డిశంబరు 4:—

నిన్నరాత్రి 20 ఏండ్ల బాలాజీ యను వాతడు ట్రిప్లికేన్ హైరోడ్డునం దొక్క ట్రామునెక్కుచుండి కాలుజారి క్రిందబడి గాయస్థుడయ్యెను. అతనిని జనరల్ ఆసుపత్రికి కొంపోయిరి, పోలీసువారి విషయమై విచారించుచున్నారు.

శవపరీక్ష

మదరాసు, డిసంబరు 4:—

పరుశవాకము నందొక గృహమునందలి బావిలో చచ్చి తేలుచుండిన పట్టమ్మాళ్ యొక్కయు, ఆమె బిడ్డయొక్కయు శవములు పరీక్షింపబడినవి. ఆమె తనభర్త చచ్చినది మొదలు దుఃఖపూరితయై యనథ యైకుందున తనబిడ్డను బావిలో మంచి తానును ఆత్మహత్య గావించికొనెనని తీర్మానింపబడినది.

కార్పొరేషను ఆరోగ్యప్రచారము:—

ఈ క్రింది కార్యక్రమము ననుసరించి మాజిక లాంతరు సహాయముతో ఆరోగ్యవిషయిక ఉపన్యాసము లొసగబడును.

ఉత్తరరేంజి:— రేపు 5 వ తేదీ సాయం. 6-30 గం. "తళగలు" వినాయకపురం 2 వ డివిజను. "కలరా" మలయప్పన్ వీధి 10 వ డివిజను.

దక్షిణరేంజి:— "స్ఫోటకము" నారాయణగాడుచేరి "కలరా" కార్పొరేషను బాలుర పాఠశాల, గోవిందన్ వీధి మాంబళము.

రాకపోకలు

మదరాసు, డిశంబరు 4:—

మేజరు కె. ఆర్. కె. అయ్యంగారు, డా॥ జి. జి. పండిట్‌గార్లు నేటి యుదయము కలకత్తా నుండి మదరాసుకు వచ్చిచేరిరి.

సర్ రాజా పెరియకారుగారు కడచిన రాత్రి మదరాసునుండి కూనూరు వెళ్లిరి.

సర్. మహమ్మదు హబీబుల్లాగారు నిన్నరాత్రి మదరాసునుండి తిరువేంద్రం వెళ్లిరి.

దివాన్‌బహదూర్ కె. రాజా అయ్యరుగారు నిన్నరాత్రి కడప వెళ్లిరి.

జి. వి. రావుగారు నిన్నరాత్రి మదరాసునుండి గుంతకల్లు వెళ్లిరి.

వ్యాయామక్రీడలు

క్రికెట్

బొంబాయి క్వాడ్రాంగులరు కడపటి పోటీ

ముస్లిములు హిందువులను ఓడించుట

సి. కే. నాయుడుగారు అద్భుతముగ ఆడుట

బొంబాయి, డిశంబరు 8:—

బొంబాయి క్వాడ్రాంగులరు పందెముల కడపటి పోటీలో రెండవ రోజున హిందువులు తమ మొదటి ఇన్నింగులో 189 పరుపులకు అంకురు అవుటయిరి. ఆరోజున సాయంకాలము ఆట ముగియు కాలమునకు మహమ్మదీయుల 2 వ ఇన్నింగులో మస్గురికి 152 పరుపులు జేసియుండిరి. హిందువుల మొదటి ఇన్నింగు ఆటలో మేజరు సి. కే. నాయుడుగారు అత్యద్భుతముగ ఆడి, దురదృష్టమున 8 పరుపులతో పంద పరుపులు చేయుట తప్పిరి. వీరు గావించిన 97 పరుపులలో ఆతడు ఒక సిక్సరు 7 బౌండరీలను కొట్టెను. నిస్సార్ గారు బహు చక్కగ బౌలు చేసి 69 పరుపులకు 6 గురిని అవుటు గావించిరి. మహమ్మదీయులు వారి రెండవ ఇన్నింగులో ప్రారంభమున బాగుగ ఆడుచు 54 పరుపులకు ఒకరే అవుటయియుండిరి. ముస్లిం జట్టు కేప్టెనగు వాజిర్ ఆలీగారు సాయంకాలము ఆట ముగియు కాలమునకు 44 పరుపులతో అవుటు కాకుండిరి.

మూడవ రోజున ఆట ఆశ్చర్యకరముగ పరిణమించెను. ప్రారంభములో బాగుగ ఆడిన ముస్లిములు 2 వ ఇన్నింగులో 198 పరుపులకే అంపరు అవుటు గావింపబడిరి. అమర్సింగు, గోడాంబే, అమరనాథ్ గార్లు చక్కగ బౌలుచేసి ఆట కాండ్రను అవుటు గావించిరి. అమర్సింగు 70 పరుపులకు 4 గురిని గోడాంబేగారు 56 పరుపులకు 4 గురిని, అమరనాథ్ గారు 23 పరుపులకు యిద్దరిని అవుటుజేసిరి. ఈ ఇన్నింగునందు వజీర్ ఆలీగారు 44 పరుపులును, వాజిర్ ఆలీగారు 32, నిస్సార్ గారు 20 పరుపులు గావించిరి.

హిందువులు ఓడింపబడుట

గెలుపునకు 218 పరుపులు చేయవలసి యుండి హిందువులు తమ 2 వ ఇన్నింగును ప్రారంభించిరి. ప్రారంభములో వారు నిలుకడతో ఆడి ఫలాహార కాలమునకు ఒకరు అవుటయి 42 పరుపులు జేసియుండిరి. ఫలహారానంతరము హిందువులు ఆట సాగించినపుడు ఆశ్చర్యకరము గ ఆటకాండ్రందరు 127 పరుపులకే అవుటయి పోయిరి. తతిమ 9 మంది కలిసి 85 పరుపులు మాత్రమే చేయగల్గిరి. నౌఅమాల్ గారు 33 పరుపులును సి. కే. నాయుడుగారు 53 పరుపులును గావించిరి. నిస్సార్ గారు అద్భుతముగ బౌలు జేసి 56 పరుపులకు 4 గురిని, ముష్టాక్ ఆలీగారు 28 పరుపులకు ముగ్గురిని, బాకాజిలానీగారు 15 పరుపులకు ముగ్గురిని అవుటుజేసిరి.

మహమ్మదీయులు పోటీని 91 పరుపులతో గెలుపొందిరి.

పరుపుల వివరములు

మహమ్మదీయుల 1 వ ఇన్నింగు 209

మహమ్మదీయుల 2 వ ఇన్నింగు

వైయిజ్ అహ్మద్ (యల్. బి) (బి) అమరనాథ్ 24

ముష్టాక్ ఆలీ (సి) సి. కే. నాయుడు (బి) అమరనాథ్ 31

బాకాజిలానీ (సి) మేజరునాయుడు (బి) అమర్సింగు 23

వాజిర్ ఆలీ (సి) వేనొకడు (బి) గోడాంబే 44

వాజిర్ ఆలీ (సి) నౌఅమాల్ (బి) గోడాంబే 31

హుసేను (సి) అమరనాథ్ (బి) గోడాంబే 0

విలవార్ హుసేను (సి) సి. కే. నాయుడు (బి) అమర్సింగు 8

బాపారియా (సి) పాటియాలాయువరాజు (బి) అమర్సింగు 2

యం. ఇ. షేక్ (అవుటు కాలేదు) 6

నిస్సార్ (యస్. టి.) నావలే (బి) అమర్సింగు 20

షాహబుద్దీన్ (సి) నావలే (బి) గోడాంబే 1

ఎక్స్ట్రాలు 8

మొత్తము 198

హిందువులజట్టు 1 వ ఇన్నింగు 189

హిందువులజట్టు 2 వ ఇన్నింగు

నావలే

నౌ అమాల్ 33

మర్చంటు 0

అమర్‌నాథ్ 2

పి. కే. నాయుడు 53

పాటియాలా యువరాజు 6

యల్. పి. జై. 4

లాల్ సింగ (అవుటు కాలేదు) 13

అమర్సింగు 1

గోడాంబే 0

గోపాలన్ 1

ఎక్స్ట్రాలు 4

మొత్తము 127

(అ. ప్రె.)

బొంబాయి క్వాడ్రాంగులను కడపటి పోటీ ముగిసిన మీదట హిందువులజట్టు నాయకు డగు పాటియాలా యువరాజుగారి సంతకమును ఒక బాలిక పుచ్చుకొనుచున్నది.

ముస్లిము జట్టు నాయకు డగు వజీర్ ఆలీగారు 2 వ ఇన్నింగులో అందరికన్నను ఎక్కువగ 44 పరుపులు గావించిరి.

మేజరు సి. కే. నాయుడుగారు

క్వాడ్రాంగులరు కడపటి పోటీలో అత్యద్భుతముగ ఆడి 1 వ ఇన్నింగులో 97 పరుపులు 2 వ ఇన్నింగులో 53 పరుపులు జేసిరి.

అమరనాథ్ గారు మహమ్మదీయుల రెండవ ఇన్నింగులో బాగుగ బౌలుజేసి యిరువురు ఆట కాండ్రను అవుటు గావించిరి. (సి. బి.)

షెఫీల్డు షీల్డు క్రికెటు పోటీ

బ్రిస్బేన్, డిశంబరు 3:—

గత నవం॥ 30 వ తేదీన క్వీన్సులాండు జట్టుకును, దక్షిణ ఆస్ట్రేలియా జట్టుకును ప్రారంభమైన షెఫీల్డు షీల్డు క్రికెటు పోటీలో నేటి సాయంకాలము ఆట ముగియు కాలమునకు యిరుజట్లవారు యీ క్రిందివిధముగ పరుపులు జేసియుండిరి. దక్షిణ ఆస్ట్రేలియాజట్టు 281 క్వీన్సులాండు జట్టు 401 (వాక్సెవ్వామ్ 70, గ్రిమ్మెట్ 138 పరుపులకు 6 గురిని అవుటుజేసిరి) దక్షిణ ఆస్ట్రేలియా 7 గురికి 295 (లోనెర్గాన్ 69, వెయిటు 77.) (రూటరు)

* * * *

అంతర్విశ్వవిద్యాలయ రగ్బీపందెము

లండన్, డిశంబరు 3:—

నాళోవు 11 వ తేదిని ట్విక్నేహామునందు కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయపు జట్టుకును, ఆక్సిఫర్డు విశ్వవిద్యాలయపు జట్టుకును జరుగుచున్న రగ్బీపోటీలో కేంబ్రిడ్జిజట్టు తరపున యీక్రింది ఆటకాండ్రు ఆడెదరు.

పార్కరు, జాన్‌స్టన్, చాండ్లరు, ఊర్, ఫైఫ్, కోన్సగ్రౌనింగు, డబ్ల్యూలెవర్ (కేప్టెన్) థామస్‌లార్డు, లీస్‌లాబోర్డు, బారింగు, బ్రెయిత్ వెయిట్సు, డిన్విడీగార్లు (రూటరు)

ఆంగ్లదేశమున సహకారోద్యమము

వస్తువిక్రయ సహకారసంఘములు

వి. రామదాసు పంతులుగారి ఉపన్యాసము

మద్రాసు, డిసెంబరు 3:—

ఇరవయ ఆంగ్లదేశమున జరిగిన, అంతర్జాతీయ సహకార మహాసభకు భారతదేశము తరపున ప్రతినిధిగజని, అచటి సహకారోద్యమపరిస్థితుల పరిశీలించి వచ్చిన వి. రామదాసు పంతులుగారు నిన్న ఉదయము, తిరువల్లిక్కేణి నగరసహకార విక్రయసంఘమునకు త్యాగరాయనగరమున గల కార్యాలయమునం దుపన్యసించుచు, ఆంగ్లదేశమున, వెచ్చపుసరకుల విక్రయముల విషయమున సహకారోద్యమ వ్యాప్తినిగురించి ముచ్చటించిరి. తిరువల్లిక్కేణి స్ట్రోక్సుసంస్థాపకులలో నొకరగు రా. బ. టి. ఎస్. సుబ్రహ్మణ్యయ్యరుగారధ్యక్షత వహించిరి. త్యాగరాయనగరపు బ్రాంచి ప్రారంభదినోత్సవము సందర్భమున నీసభ యేర్పరుపబడెను.

అల్పాహారములతోను, భగవత్ప్రార్థనలతోను సభ ప్రారంభ మయ్యెను. త్యాగరాయనగరపు బ్రాంచి పంచాయితీ అధ్యక్షుడు గత వత్సరము, సాధింపబడిన అభివృద్ధిని వివరించిరి.

రామదాసుపంతులుగారు

రామదాసు పంతులుగారు, ప్రసంగించుచు తమ పర్యటనమునం దొకముఖ్య విషయమును గుర్తించితిమని దెలిపిరి. ఆంగ్లదేశమునందును, ఇతర ఐరోపారాష్ట్రములందుగూడ, తాము చెల్లిన ప్రదేశములందలి సహకారోద్యమావలంబకులు, అత్యంతాభిమానము గన్నరచి సోదరభావముతో నాదరించిరి. ప్రపంచమం దన్నిప్రాంతముల సహకారోద్యమావలంబకులలోను, జాతిదేశ విభేదముల కతీతమగు సోదరభావము వ్యాపించియున్నది. ఏదేశమునుండి సహకారోద్యమావలంబకు లరుదెంచినను, వారిని తమలో నొకరిగ భావించి ఆదరించెదరు. ఈ సోదరభావము, కడు ఆశ్చర్యకరమయినది. భారతదేశమందలిసహకారోద్యమావలంబకులలోగూడ నిట్టిభావ మభివృద్ధిజెందు నని ఆశించుచున్నాను.

సరకుల విక్రయ సహకారసంఘముల నేర్పరచుకొనుట, వస్తువుల నుత్పత్తిచేయువారికి సరియగు వెలలరాబట్టి, వాని నుపయోగించుకొనువారికి సరియగు వెలల కాసరకుల నందచేసి, వస్తువిషయమునకు తోడ్పడుటయే, విక్రయ సంఘముల ఆదర్శము. ఇట్టి సంఘములలో మూడుతరగతులు గలవు. (1) చిల్లర విక్రయసంఘములు (2) టోకు విక్రయ సంఘములు (3) ఉత్పత్తి సంఘములు. తమ సభ్యులకుచిల్లరగవిక్రయించు సంఘము, తాము చౌకగా వస్తువుల కొనగల్గుటకుగాను టోకు విక్రయసంఘములనేర్పరచుకొనుచున్నవి. టోకు విక్రయ సహకారసంఘములందలి సభ్యులందరును, చిల్లర విక్రయ సహకార సంఘములే టోకు విక్రయ సంఘములు, తామన్నిసరకులనితరులవద్దనుండి కొని, కొంత లాభమును వారికొనుగోలు కంటె, తమలోనే కొన్నిసంఘములు కలసి ఒక సంఘముగ నేర్పడి, కావలసిన సరకుల నుత్పత్తిచేయించుకొనుచున్నవి. ఈ మూడు తరగతులలో, చిల్లర విక్రయసంఘములు చాల ప్రధానమైనవి. ఆంగ్లదేశమున గల చిల్లర విక్రయసంఘములలో 70 లక్షల సభ్యులు గలరు 25, లక్షల పౌనుల మూలధనము గలదు. సం॥కు 2080 లక్షల పౌనుల సరకులు వానిలో విక్రయమగుచున్నవి. వీనిలో 820 లక్షల పౌనుల విలువగల సరకులు మాత్రమే టోకు వర్తకసంఘముల నుండి కొనుచున్నారు. సంఖ్యలనుబట్టి, చిల్లర విక్రయసంఘముల బలమున, ప్రాముఖ్యమును దెలియగలదు.

ఆంగ్లదేశమున విక్రయసంఘములు వ్యవహార నిర్వహణమునందు ముఖ్యముగ నాల్గు సూత్రముల నవలంబించు చున్నవి. (1) ఇష్టమైనవారందరును సభ్యులగుట కవకాశ మిచ్చుట (2) సంఘ నిర్వహణమున సభ్యుల అధికారము (3) లాభములు పంచుకొనుట (4) సరసమగు ధరలు పిని కుపాంగముగ మరిమూడు నియమములు గలవు' (1) రొక్కబేరములు (2) వత్త, రాజకీయముల యందు తాటస్థ్యము (3) సంఘశ్రేయము. వీనిలో రొక్కబేరముల పద్ధతి. ఈ దేశమున మనకు అవలంబనీయము లగువానిలో రొక్కబేరముల పద్ధతి చాల ముఖ్యమైనది.

సరసమగు ధరల నిర్ణయించుటలో వసలు ఖరీదుకు విక్రయింపవలెనా లేక బజారుధరకు విక్రయింపవలెనా యను విషయమున ఒకపద్ధతి యవలంబింపబడుచున్నదని చెప్పుటకు వీలులేదు. రెండుపద్ధతులవారును గలరు.

ఉపన్యాసకులపై నుదహరింపబడిన సిద్ధాంతములను, పాశ్చాత్యదేశములందు వాని ఆచరణను వివరించిచెప్పి కొన్నిదేశములయందు రాజకీయ మతతాటస్థ్యము లేదనియు, సహకారసంఘము ఆస్ట్రియా మొదలగు దేశములలో రాజకీయపక్షములకును, మరికొన్ని దేశములలో మతకక్షులకును అనుబంధములుగ నొనర్చబడుచున్నవని దెలిపిరి. కాని ఈదేశమున ప్రభుత్వమువారు వివాదాస్పదమగు ఆర్థికసిద్ధాంతములకు సంబంధించిన విభేదములపై తమ రాజ్యాంగవిధానమును నిర్మించుట కత్తిన్చినవేదప్ప చాలకాలమువరకును సహకారోద్యమమున మత రాజకీయవిభేదములకవసరము గన్పింపదు.

ప్రభుత్వమువారికిని, సహకారసంఘములకును గల సంబంధమునుగురించి ఉపన్యాసకులు ప్రసంగించుచు, ఆంగ్లదేశమున సహకారసంఘముల రిజిస్టరుజేయుట తప్ప తరువాత వాసంఘముల నిర్వహణవిషయములలో దేనాత్రమును జోక్యము గల్గించుకొనుటలేదని దెలిపిరి. ఈదేశమున మాత్రమటులుగాదు. ప్రతి విషయమును తమకు దెలిసినంతగ ఇతరులకు దెలియదని అధికారులు భావించుచుందురు. ఉపన్యాసకులు ముగించుచు, ఆంగ్లదేశమందును, ఇతర ఐరోపా రాష్ట్రములందును తాము జూచిన వానిలో ముఖ్యమైనది. "స్వాతంత్ర్య వాతావరణము"ని నుడివిరి. అచట అధికారులు, ప్రభుత్వమంత్రి మొదలు, చిన్న ఉద్యోగివరకును, ప్రజలలో సామాన్యుడైన వారి యెడల గూడ గన్నగుచు మర్యాద, గౌరవము, ప్రశంసనీయము. ఆదేశములలో, ప్రతి వ్యక్తియు, తనకు పనియున్న యెడల మంత్రి వద్దకు పోయి, కబురంపి, మాటలాడవచ్చును. పనిమీద వచ్చువారికి దర్శన మొసగి, సమాధాన మొసగుట తన విధియని అచటి మంత్రులు భావింతురు. సమాధాన మడుగు హక్కు తనకుగలదని ప్రజలకు దెలియును. వారా అధికారము నుపయోగించుకొనుచుందురు. భారతదేశమునకును, పాశ్చాత్యదేశములకును, ఈ విషయమున గల వ్యత్యాసమాశ్చర్యకరము. అని నుడివిరి.

సభ్యులలో కొందరడిగిన ప్రశ్నలకు ఉపన్యాసకులు సమాధాన మొసగిన పిమ్మట సభ ముగిసెను.

లెబాంగు కేసు తీర్పు

మనోరంజన్ కురిశిక్షు తప్పుట

కలకత్తా, డిశంబరు 3:—

రవీంద్రనాథుని మరణశిక్షను ఖాయపఱచుచు ప్రధానన్యాయమూర్తిగారిట్లు చెప్పిరి:—"వీంద్రనాథుని మనస్సులో గలిగిన మార్పుల నిక్కమైనదిగ కనుపించుచున్నది కాని న్యాయాధిపతి స్థానములోనున్న నేను చట్టప్రకారము క్రిందికోర్టువారు విధించిన మరణశిక్షను ఖాయపరచక తప్పదు. దయచూపు నధికారము జిరోకరికున్నదిగాని కోర్టువారికి లేదు.

• మనోరంజనునికి మరణశిక్ష విధించుటకు వీలులేదు. ఏలన హత్యకు సహాయభూతులనిమాత్రమే వారిపై నేరము మోపబడెను. 14 ఏండ్ల కారాగృహశిక్షమాత్ర మాసేమునకు విధించవచ్చును. ఆయుధముల సంపాదించుటకు కుట్రపన్నెనను నేరమునకు యావజ్జీవ ద్వీపాంతరవాసశిక్షమాత్రమే విధించవచ్చును. ఆయుధచట్టము 20-ఏ శెక్షనుక్రింద కేసుబెట్టిననే మరణదండన విధించుట కర్హతగలదు.

రవీంద్రనాథ భవానీభట్టులపై ఆ శెక్షనుక్రింద నేరముకొనివచ్చి కమిషనరు మనోరంజనుని పైన ఆ శెక్షనుక్రింద కొనిరాకపోవుట ఆశ్చర్యకరముగానున్నది. న్యాయమూర్తులు విచారణయొనరించి నేరము మార్చవలెననిన మార్చవచ్చుననిమాత్రము అడ్వొకేటుజనరలు చెప్పెను. కాని అట్లుచేయుటకు వీలులేదు. క్రిందికోర్టులో విచారణసమయమున ఆనేరము మోపబడలేదు. ఇకమీద ఆనేరమునుగురించి అతడు ప్రతివాదనలుపుటకు వీలులేదు. అట్టి అవకాశ మొసగకుండ క్రొత్తనేరము మోపి శిక్షించుట న్యాయపరిపాలనకు విరుద్ధము. కాని మనోరంజన్ గూడ హత్యకు కారకు డనియే మా అభిప్రాయము.

ఉ-జ్జల:—ఉ-జ్జల కన్యవిషయము చాల పరితాపకరము మనోరంజనునితో వ్యభిచార మొనర్చి అతనితో ఈ కుట్రలో ఆమె పాల్గొనెను. (అ. ప్రె. స్పె.)

బియ్యపు మిల్లు ప్రమాదము

ఒకనిమరణము

రంగూన్, డిసెంబరు 3:—

3 గురు హిందూ కార్మికులు, పజుండగులో నొక బియ్యపుమిల్లునందు పనిచేయుచుండగా ప్రమాదవశమున యంత్రములలో నిరుకుకొని ఒడలంతయు గాయము లయ్యెను. 4 గురిని ఆసుపత్రికి కొనిపోయిరిగాని ఒకడు వెంటనే మరణించెను. (అ. ప్రె. స్పె.)



పి. నటేశ మొదలియార్
ఇనుపపెట్టెల వ్యాపారము
(ప్రొప్రైటర్లు)
నటరాజన్
ఇంజనీరింగ్ వర్క్సు,
రైసువాల్లకుల యొక్కటియు, పిండి మిల్లులయొక్కయు విడిభాగములను తయారుచేయువారు.
ఆఫీసు: 59 బ్రాడ్వే, మద్రాసు.
కర్మాగారము: లాస్ చిన్నతంబి మొదలివీధి, కొండితోపు, మద్రాసు.
బ్రాంచి: 18 యెర్రబాలు చెట్టి వీధి, మద్రాసు.

శ్రీ దుర్గా కళామందిరము.
బెజవాడ.
1934 సం॥ డిసెంబరునెల 4-వ తేది మంగళవారం మొదలు
(మదన్ తియేటర్సువారి గొప్ప హిందీటాకీ)
సత్యహరిశ్చంద్ర
ముఖ్యపాత్రదారులు
మాస్టర్ నవాబ్, మిస్. కజ్జాన్.
రాబోవుచున్నది! త్వరలో రాబోవుచున్నది!!
కలకత్తా ఈస్టు ఇండియా కంపెనీవారిచే తయారుచేయబడిన
నూతన ఫక్కి తెలుగు టాకీ.
లవ — కుశ

బొంబాయి కార్పొరేషన్

కలహముల నణచుటకు ప్రత్యేక పోలీసు దళము

నిరుద్యోగ సమస్య

బొంబాయి, డిశంబరు 3:—

బొంబాయి కార్పొరేషన్‌వారు, 1929 లో వలె కలహములు జరుగకుండ ప్రత్యేక కాన్స్టేబులుదళము నేర్పరుపవలె ననియు, అందుకొరకే సుప్రసిద్ధపురుషులు సభ్యులుగా ఒక్కక్క వార్డుకు కమిటీ నొకటి నేర్పరుపవలె ననియును, ఆంబ్యులెన్సుల నెక్కువ చేయవలె ననియు తీర్మానించెను.

నగరమునందు నిరుద్యోగ సమస్యను ఎదుర్కొను విషయము నాలోచించుటకు ప్రభుత్వ ప్రతినిధులను, తమ ప్రతినిధులను సమావేశపరచవలె ననియును ప్రభుత్వమును కోరెను. ఇటువలెనే, ఇదివరకు కోరగా, ఈనిరుద్యోగ సమస్య కేవలము మ్యునిసిపలువ్యవహార మని చెప్పి ప్రభుత్వమువా రట్లుచేయుటకు నిరాకరించిరి. కార్పొరేషను తనడబ్బెట్లు ఖర్చుపెట్టవలెనో, సలహా యిచ్చుటకు కావలెననిన, తమ ప్రతినిధి నొకని పంపెదమని చెప్పి యాండిరి. (అ. ప్రె. స్పె.)

బ్రేసీకారల్స్‌లేక్‌గారు

బొంబాయి వచ్చుట

బొంబాయి, డిసెంబరు 5:—

ఆసియాఖండక గలవారందరికి చిరపరిచితులగు, బ్రాసీకారల్స్‌లేకుగారు నేడుదయము బొంబాయికి వచ్చిరి. బొంబాయిలో నున్న కాశ్మీర మహారాజుగారివద్దకు పోయెదరు. వైస్రాయి, సార్వభౌముల కప్పులకు మాత్రమే పోటీచేసెదరు. (అ. ప్రె.)

రోడ్లకాంగ్రెసు

ఫ్రాంకునాయిస్‌గారు ప్రారంభింతురు

క్రొత్త ఢిల్లీ, డిశంబరు 3:—

డిశంబరు 10-వ తేదీ "ఇండియను రోడు కాంగ్రెసు"ను మధ్యాహ్నం 11 గం॥ ఫ్రాంకు నాయిసుగారు ప్రారంభింతురు.

తరువాత పారిశ్రామిక కార్యదర్శులు మిచ్చెల్ గారధ్యక్షత వహింతురు. కాంగ్రెసు ఉద్దేశ్యములు చర్చింపబడును. కాంగ్రెసు స్థిరనిర్మాణ నిబంధనల తయారు చేయుటకు, ఒక కమిటీని ఏర్పరతురు.

తరువాత, చీఫ్ ఇంజనీరు, బ్రెబ్నరుగారి అధ్యక్షతను కాంగ్రెసు జరుగును. రోడ్ల అభివృద్ధిని గూర్చియు, ఢిల్లీరోడ్ల గూర్చియు నుపన్యాసములు చదువబడును.

మధ్యాహ్నసమయమున ఫ్రాంకు నాయిస్‌గారు కాంగ్రెసు ప్రతినిధులకు విందొసగెదరు.

నగరము, రోడ్లను పరిశీలించిన పిదప రాత్రి జింఖానా క్లబ్బులో పిక్నిక్ విందు జరుగును.

1?,13 తేదీలలో ఎక్కువ చర్చలు జరుగును.

శుక్రవారమునాడు, కమిటీ రిపోర్టును చర్చింతురు. (అ. ప్రె. స్పె)

ఇండియా వస్తువులను విదేశ హిందువుల కమ్ముట

మార్కెట్లను ఏర్పరచుటకు సంచారము

మద్రాసు, డిసెంబరు 3:—

ఇండియాలోని వస్తువులను, ఇతరదేశములలోనున్న 40 లక్షల హిందువుల కమ్ముటకు ఆయా ప్రదేశములలో నెచ్చట మార్కెట్లనేర్పరిచిన బాగుండునో, కనుగొనివచ్చుటకై. ఇండియన్ కలోనియల్ రెవ్యూ అను పత్రికకు సంపాదకులగు స్వామినాథన్‌గారు విదేశసంచారమునకు పూనుకొనిరి.

ఈ మాసాంతమున సంచారము ప్రారంభింతురు. భారతీయ పారిశ్రామికులు, వారితో సంప్రతించవలెననిన, తామస్‌కుక్ అండు కంపెనీ పేర మద్రాసునకు వ్రాయవలెను. (యు. ప్రె.)

డా॥ మహమ్మద్ ఆలమ్‌గారిభార్యకుజబ్బు

లాహోరు, డిసెంబరు 3:—

కొంతకాలము నుండియు జబ్బుగానున్న డా॥ మహమ్మద్ ఆలమ్‌గారి భార్య నిన్న కొందరు సుప్రసిద్ధవైద్యులచే పరీక్షింపబడెను. ఆపరేషను జరుగవలెనని నిశ్చయింపబడెను. (అ. ప్రె.)

నెల్లూరుజిల్లా రైతుల సమావేశము

కొవ్వూరులో డిసెంబరు 10 తేది

నెల్లూరు, డిసెంబరు 4:—

నెల్లూరుజిల్లా రైతులసమావేశము కార్యదర్శి ఈక్రింది తంతిని వర్తపంపిరి.

"పేలేటి జంకటసుబ్బారెడ్డిగారి అధ్యక్షతను నెల్లూరు జిల్లారైతుల సమావేశము డిసెంబరు 10 తేది కొవ్వూరులో జరుగును. గోదావరిజిల్లావాస్తవ్యులగు మల్లింపూడి పల్లంరాజుగారు సమావేశప్రారంభోత్సవమును జరిపెదరు. పన్నప్పరెడ్డి సుబ్బారామరెడ్డిగారి అధ్యక్షతను ఆహ్వానసంఘము యేర్పడినది. ప్రతినిధులకు భోజనపదార్థ సదుపాయములు యేర్పాటు చేయబడును. రైతునాయకులు, భారతశాసనసభ్యులు సమావేశమునకు హాజరు కావచ్చును. జిల్లాలోని రైతులందరు ఆహ్వాన సంఘసభ్యులుగా చేరి సమావేశమును జయప్రదముగా సాగించుటకు తోడ్పడుదురుగాక. ప్రతినిధి రుసుము నాలుగు అణాలు"

జాతకము - సాముద్రికము

మాస్టర్ శాస్త్రి

ప్రాక్‌పశ్చిమ శాస్త్రముల ననుసరించి భూత, వర్తమాన, భవిష్యత్తులను సహేతుకముగ చెప్పబడును. జాతకముగాని, జననకాలముగాని, చేతిరేఖల ముద్రగాని పంపుడు.

సంవత్సర ఫలితములు రు 3 లు యావజ్జీవ ఫలితము (స్థూలముగ) రు 6 లు పూర్ణజాతకము దశ, అంతర్దశ, స్వాదశభావములతో రు 25 లు.

వివరములకు:—

మాస్టర్ ఇ. వి. శాస్త్రి, ఆస్ట్రోపామిస్టు,
(తణుకు, ప. గో. జిల్లా.)

మద్రాసు మార్కెటు

(స్వకీయవిలేఖరి)

వేరుసెనగలు

చెన్నపురి, డిసెంబరు 4:—

విశాఖపట్నం, కృష్ణ, బెల్లారి, నెల్లూరిజిల్లాలలో క్షేత్రకాలముపంట కోతకు వచ్చినది. బండి శిరాయి ముస్తాగునవని తక్కువగా నుండుటచే చాల వరకు ఆయా ప్రాంతముల ధరకు క్షీణించినప్పటికి, కళింగపట్నం రేవులకు పంపబడునని దెలియుచున్నది. విశాఖపట్నంలో గతవారం వ్యాపారము మితముగా జరిగెను.

వేరుసెనగల ధరలు పెరుగుదలలో నున్నవి. గత సోమవారము డిసెంబరు ఎనుమతి ధర పౌ 11-0-0 లు వరకున్ను, కొరమాండెల్ తీరపు వేరుసెనగలు మిషిన్‌తో తయారు కాబడినవి. జనవరి యెనుమతి ధర పౌ 11-1-8 లు వరకున్ను ధరలు ఉండెను. మంగళవారమునాడు కొరమాండల్ తీరపు వేరుసెనగలు మిషిన్‌తో తయారు కాబడిన రకము డిసెంబరు యెనుమతి ధర పౌ 11-3-6 లు వరకున్ను జనవరి యెనుమతి ధర పౌ 11-2-6 వరకున్ను పెరిగెను. ధరలలో మార్పుదల లేమియు లేవు. గురువారమునాడు డిసెంబరు విక్రేతలు ధర పౌ 11-5-0 వరకున్ను జనవరి చెల్లించినవి. పౌ 11-7-6 లు వరకున్ను ఉండెను. శుక్రవారమునాడు ధరలు ఇంకను పెరుగుదలలోనే ఉండెను. డిసెంబరు ఎనుమతి ధర పౌ 11-6-3 లు వరకున్ను జనవరి ఎనుమతి ధర పౌ 11-7-6 లు వరకున్ను ఉన్నట్లు దెలియుచున్నది. శనివారమునాడు కూడ బెట్టు సరిగానే ఉండెను. డిసెంబరు ఎనుమతి పౌ 11-10-0 లు వరకున్ను, జనవరి ధర పౌ 11-13-9 లు వరకున్ను ఉన్నట్లు దెలియుచున్నది. విదేశ ధరలు కొంచెము పెరుగుదలలో నుండుటచే యెనుమతిదార్లు ప్రేంచి పుట్టికి మిషిన్‌తో తయారుకాబడిన వేరుసెనగలకు రు 26-13-0 లు నుండి రు 29-8-0 లు వరకున్ను, చేతితో తయారుకాబడిన వేరుసెనగలకు రు 25-0-0 లు నుండి రు 28-0-0 లు వరకున్ను ధరలను పెట్టుచున్నారు. ఫ్రెంచి పుట్టి 1 కి మిషిన్‌తో తయారుకాబడినవి రు 32-0-0 లు వరకున్ను చేతితో తయారు కాబడిన వేరుసెనగలు రు 30-8-0 లు వరకున్ను ధరలు పెరుగు వరకు వ్యాపారము అంతగా జరుగదని తలంపబడుచున్నది. నవంబరునెలలో లండన్ ధర చాల మందముగానున్నప్పుడు బొంబాయి వర్తకులు జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ డిలివరీసరకును పౌ 10-2-6 లు నుండి పౌ 10-12-6 లు చొ॥ 50,000 టన్నుల గింజలను ఖరీదుచేసిరి. అందు చేతనే ధర వెంటనే పెరిగినదని తలంపబడుచున్నది. ఏదియెట్లున్నను ఈతూరి హిందూదేశములో పంటకూడ తగ్గినందున ధరలు పెరిగి యుండవచ్చును.

వేరుసెనగనూనె ధర కొంచెము తగ్గుదలలో నున్నది. శాయిచూర్ రకముగల పుట్టి 1 కి రు 58-0-0 లు వరకున్ను చెక్కురకము రు 57-8-0 లు వరకున్ను, విరుదునగర్ రకము రు 64-0-0 లు వరకున్ను ధరకలదు. వేరుసెనగ పిండికి కొంచెము గిరాకెకలదు. పిండిటన్ను 1 కి యెక్ స్పెల్లర్ రకము రు 55-0-0 లు వరకు ధరకలదు.

డిసెంబరు 1 వ తేదితో అంతమైనవారము లోపుగ మద్రాసు మార్కెటునకు 7010 బస్తాల వేరుసెనగలు వచ్చియున్నట్లు తెలియుచున్నది.

ఈ సంవత్సరం అక్టోబరు నెలలో 35076 టన్నుల వేరుసెనగలు మద్రాసు రాజధానినుండి యెనుమతికాబడెను. క్రిందటి సంవత్సరంఅక్టోబరులో 47912 బస్తాలవరకు యెనుమతి కాబడినవి.

ఫ్రాన్స్, నెదర్ లాండ్స్ జర్మనీ, ఇటలీ దేశములకు యీ సంవత్సరము కొంచెము తక్కువగా యెనుమతి కాబడుటచే యీ పంట సంవత్సరము నెరసి యెనుమతి కొంతవరకు తగ్గినది. వేరుసెనగ పిండికి మంచి గిరాకెకలదు. గత అక్టోబరు నెలలో మదరాసు రాజధానినుండి 9204 టన్నుల పిండి యెనుమతి కాబడినది. గత సంవత్సరము అక్టోబరునెలలో మదరాసు రాజధాని నుండి 1591 టన్నులవరకే వేరుసెనగ పిండి యెనుమతి కాబడినదని దెలియుచున్నది.

* * *

తోళ్లవ్యాపారము

స్థానికమార్కెటులో పదునుచేసిన ఆవుచర్మముల ధర పెరుగుదలలో నుండెను. పౌను 1 కి 3 దమ్మిడీలవరకు పెరిగెను, మద్రాసు ధరల నమునరించి లండన్ ధరకూడ పౌను 1 కి ½ పెన్నీవరకు పెరిగెను. హిందూదేశపు యెనుమతిదార్లు తక్కు ధరకు సరకును విక్రయింప దలచుటచే ధరకొంచెము తగ్గెను. నవంబరునెలలో మద్రాసునుండి పదునుచేసిన ఆవుతోళ్లు 2, 947 జేళ్లు, 179 జేళ్లు ఆవుదూడ చర్మములు 175 జేళ్లు గేదె చర్మములు, 55 జేళ్లు గేదెదూడ చర్మములు యెనుమతి కాబడెను. నవంబరులో యెనుమతి కాబడిన ఆవు చర్మములలో నూటికి 40 వరకు రెండవ రకము తునకల్ కలవని దెలియుచున్నది.

కలకత్తా మార్కెటులో తోళ్లధరలు నిలకడగా నుండెను. ఉప్పుతో యెండిపబడిన డక్కాచర్మములు రు 4-0-0 చొప్పున, దగ్ధంగ, పూర్ణిమా తునకలు 20 పౌనులు రు 4-4-0 లు చొప్పున అమ్మినట్లు తెలియుచున్నది. తడి తునకలు 1 కి 0-2-8 లు నుండి 0-3-0 లు వరకున్ను అందులో మంచిరకము పౌను 1 కి 0-3-0 లు నుండి రు 0-4-0 లు వరకున్ను అమ్మినట్లు దెలియుచున్నది. ఇప్పుడు మార్కెటునకు సుమారుగ సప్లయి కాబడుచున్నది. స్థానిక మార్కెటులో ధర లీ క్రిందివిధమున నున్నట్లు దెలియుచున్నది. 100 తునకలు మేకచర్మములు పదును చేయబడిన బెంగ్లూరు తునకలు రు 80-0-0 లు నుండి రు 90-0-0 లు వర్ణన్ను బెజవాడవి రు 70-0-0 లు నుండి రు 81-0-0 లు వరకున్ను, గొర్రెచర్మములు బెంగ్లూరువి రు 70-0-లు నుండి రు 90-0-0 లు వరకున్ను, బెజవాడవి రు 50-0-0 లు నుండి రు 80-0-0 లు వరకున్ను అమ్ముచున్నట్లు దెలియుచున్నది.

మార్కెటునకు పదునుచేసిన గేదె చర్మములు సమారుగ సప్లయి కాబడుచున్నవి. సరకును మంచి గిరాకి మాత్రము కలగు. ఆవుదూడ చర్మములకు, గేదెదూడ చర్మములకు మంచి గిరాకి కలదు. ధరలుకూడ నిలుకడగా నున్నట్లు దెలియుచున్నది.

పదునుచేసిన చర్మముల వ్యాపారము మందముగా నున్నది. కొంచెము అగి సరకును ఖరీదు చేయుట మంచిదని వర్తకులు ఉపేక్షించుచున్నారు. వేలము డిసెంబరు 5 వ తేదివరకు అపుదల చేయబడినది. మద్రాసు మేక చర్మములు 950,000 తునకలు, బొంబాయి మేక చర్మములు 140,000 తునకలు, మద్రాసు గొర్రెచర్మములు 550,000 తునకలు బొంబాయి గొర్రె చర్మములు 90,000 తునకలు విక్రయమునకు సిద్ధముగనున్నవి.

నవంబరు నెలలో మద్రాసునుండి 1111 జేళ్లు పదునుచేసిన మేక చర్మములు, 700 జేళ్లు పదునుచేసిన గొర్రె చర్మములు యెనుమతికాబడినవి. నవంబరు 29 వ తేదితో అంతమైన వారములోపుగ మద్రాసునుండి యీ క్రింది విధమున సరకు యెనుమతికాబడినట్లు దెలియుచున్నది. యూనైటెడ్ కింగ్‌డంనకు 84 జేళ్లు పదునుచేసిన గేదె చర్మములు, 879 జేళ్లు పదునుచేసిన ఆవుచర్మములు, 44 జేళ్లు పదునుచేసిన ఆవుదూడ చర్మములు 10 జేళ్లు పదునుచేసిన గేదెదూడ చర్మములు 241 జేళ్లు పదునుచేసిన మేక చర్మములు, 261 జేళ్లు పదునుచేసిన గొర్రెచర్మములు, అమెరికాకు 17 జేళ్లు పదునుచేసిన మేకచర్మములు, ఇటలీకి 3 జేళ్లు పదునుచేసిన మేకచర్మములు, ఫ్రాన్స్‌కు 2 జేళ్లు పదునుచేసిన మేకచర్మములు, 1 జేలు పదునుచేసిన గొర్రె చర్మములు ఎనుమతి కాబడినవని దెలియుచున్నది.

మితవాద సమావేశము

హృదయనాథ కుంజ్రూగారిని అధ్యక్షులుగా నెన్నుకొనుట

పూనా, డిసెంబరు 1:—

పూనాలో డిసెంబరు 27 తేదీ, జరుగనున్న 15 వ మితవాద సమావేశమునకు ఏర్పాట్లు చురుకుగ జరుగుచున్నవి. మితవాద సంఘముల సిఫార్సుపై, అధ్యక్షపదవి కొప్పుగాన వలసినదని కోరుచు, సన్మానసంఘమువారు హృదయనాథ కుంజ్రూగారిని కోరిరి. వారును తమ సమ్మతిని తంతిమూలముగా తెలిపిరి.

ఇటీవల కోల్హాపూర్ జహంగీరుగారు తెరిచిన గోఖేలుహాలులో ఈ సమావేశము జరుగును. దేశములో నున్న మితవాద సంఘములును, సమావేశమునకు ప్రతినిధుల నెన్నుకొని, సంఖ్యలను సన్మానసంఘమువారి కెంత త్వరలో తెలియచేసిన, వారికి ఉండుటకు భోజనమునకు వసతు లేర్పాటుచేయుట కెక్కువ అవకాశ ముండునని సన్మాన సంఘమువారు వివిధ మతవాద సంఘములకును తెలియబరచిరి. (అ. ప్రె)

హిందూసభా సమావేశము

బర్మీయుని అధ్యక్షులుగా కొందరు సూచించుట

క్రొత్తఢిల్లీ, డిసెంబరు 1:—

హిందూ మహాసభా సమావేశము కాన్పూరులో డిసెంబరు 24 నుండి 26 వరకు జరుగును.

సేలం విజయరాఘవాచారిగారు, బర్మా ఇండియానుండి విడదీయుటకు పరిపాలకులు గోయుచున్న ఈ సమయమున బర్మీయుని హిందూసభ కధ్యక్షునిగా నెన్నుకొనిన బాగుండునని రెవ రెండు ఉత్తమన్ గారి పేరును సూచించు హిందూ సభా కేంద్రకార్యాలయమునకు, శాంతివార్తపంపిరి. జయకరుగారు ఇండియావదలి పోనుండుట చేత నధ్యక్షపదవిని నిరాకరించిరి.

సేఠ్ జుగల్ కిశోర బిర్లాగారి నధ్యక్షులుగా నెన్నుకొన పోగా వారు తమకు బదులు ఉత్తమన్‌గారినే సూచించిరి.

వాలుగవపేరు ఎం. ఎస్. ఆనేగారిది.

పైనలుగురిలో రాష్ట్రీయ మహాసభల వారొకరి నెన్నుకొని, తమ నిర్ణయములను కాన్పూరులో నున్న సన్మానసంఘమువారికి పైవారము ముగియు లోపల తెలియబరచవలసి యుండును. (అ. ప్రె. ప్రె.)

కలకత్తా మార్కెటు

కలకత్తా, డిశంబరు 3:—

నారమరల వాటాలు పెరుగుదలలో నుండెను. బొగ్గుగనులవాటాలలో మంచివ్యాపారము జరిగెను. తేయాకువాటాలు పెరుగుదలలో నుండెను. మిశ్రమములలో మార్పుదల లేమియు లేవు. గవర్నమెంటు సెక్యూరిటీలు బెట్టుపోగ నుండును.

గవర్నమెంటు సెక్యూరిటీలు		
8% క్రొత్తఋణము	1941	100-12-0
4½% గవర్నమెంటు పేపర్		87-3-0
3½% డిటో		96-1-0
3½% ఋణము	1947/50	102-12-0
6½% ప్రెజరీబాండ్లు	1945	1 2-13-0
బ్యాంకులు		
ఇంపీరియల్ బ్యాంకు పూర్తిగా చెల్లించినవి		1595-0-0
కొంతవరకు చెల్లించినవి		403-0-0
దూది వాటాలు		
న్యూ విక్టోరియా ఆర్డినరి		1-11-0
బొగ్గుగనుల వాటాలు		
బెంగాల్		237-8-0
బ్రుర్రాఢెమో		4-10-0
బొకారో అండ్ రాంగర్		8-12-0
యీస్టిటబుల్		25-10-0
నజిరా		7-12-0
న్యూ బీర్భూమ్		13-8-0
న్యూమాన్‌భూమ్		75-4-0
తాల్చేర్		2-1-0
యూనియన్		15-8-0
నారమరల వాటాలు		
అడాంజీ ఆర్డినరి		14-13-0
ఆంగ్లో ఇండియా		467-0-0
ఆక్లండు		251-8-0
అల్లయన్సు		371-0-0
బాటీ		224-0-0
బార్నాగూర్		193-0-0
బిర్లా		16 9-0
బెల్విడీర్		426-0-0
కలకత్తా జ్యూట్‌మాన్యుఫాక్చరింగ్ ఆర్డినరి		25-8-0
చందానీ		202-0-0
చిట్టివలస		24-0-0
క్లైవ్ ఆర్డినరి		24-15-0
డల్‌హౌసీ		404-0-0
డెల్టా		415-0-0
ఫోర్టుగ్లోస్టర్		635-0-0
ఫోర్టు విలియం		828-0-0
గొండల్‌పార		889-0-0
గౌరిపూర్		679 0-0
హౌరా		59-10-0
హుసంచంద్		17-2-0
ఇండియా		890-0-0
కమర్‌హత్తి		619-0-0
కంకినార		526-0-0
కెల్విను		626-8-0
లాన్స్‌డౌన్		200-0-0
లోధియన్		314-0-0
సైహాతి		465-0-0
సేమనల్		26-4-0
న్యూ సెంట్రల్		41-8-0
నార్త్‌బ్రూక్		51-0-0
నడ్డియా		57-0-0
ఓరియంట్		223-0-0
ప్రెసిడెన్సీ		6-0-0
రిలయన్స్		50-12-0
యూనియన్		513-0-0
గనుల వాటాలు		
బర్మా కార్పొరేషను		8-5-0
కెమికల్ ఇండస్ట్రీ		81-0-0
విద్యుచ్ఛక్తి, టెలిఫోన్ వాటాలు		
ఆగ్రా యెలక్ట్రిక్		138-0-0
బేరిలీ యెలక్ట్రిక్		13-12-0
బెనారసు యెలక్ట్రిక్		14-8-0
కటక్ యెలక్ట్రిక్		7-8-0
అస్సగుజన్సు యెలక్ట్రిక్		11-8-0
యు. పి. యెలక్ట్రిక్		158-0-0
ఇంజనీరింగ్ కంపెనీలు		
ఆర్థరు బట్లరు ఆర్డినరి		158-0-0
బెంగాల్ ఐరన్		4-3-0
డిటో ప్రిఫర్డు		7-12-0
బర్మా అండ్ కంపెనీ ఆర్డినరి		288-8-0
డిటో 6% ప్రిఫర్డు		115-0-0
ఇండియన్ గాల్వనైజింగ్		9-2-0
ఇండియన్ ఐరన్ అండు స్టీల్		8-0-0
ఇండియన్ స్టాండర్డువాగన్		55-8-0
డిటో ప్రిఫర్డు		121-0-0
మిశ్రమములు		
టి. ఐ. కార్పొరేషను ఆర్డినరి		2-10-0
డిటో ప్రిఫర్డు		148-0-0
ఐవాన్‌జోన్స్		3-8-0
మెర్‌ఫార్లేన్ అండ్ కంపెనీ		4-8-0
చమురు వాటాలు		
బ్రిటిషు సిలోన్ కార్పొరేట్ ఆ		10-5-0
హౌరా ఆయిల్		12-10-0
పేపరు మిల్లులు		
ఇండియన్ పేపర్‌పల్ప్		146-8-0
రియల్ ప్రాపర్టీ అండ్ జమీందారి		
హుమాయూన్ ప్రాపర్టీస్		11-4-0
మిడ్నాపూర్ జమీందారి		74-8-0
రబ్బరు వాటాలు		
కానిమార		1.64 సి. టి.
ఇంద్రగిరి		1.25 సి. టి.
చక్కెర వాటాలు		
బలరాంపూరు		18-14-0
కారూ అండ్ కంపెనీ		21-6-0
రోటాస్		10-0-0
సమస్తిపూర్		12-0-0
తేయాకు వాటాలు		
బేరిలీ		6-12-0
భేట్‌కావా		61-8-0
బిశ్వనాథు		34-10-0
సెంట్రల్ కాచార్		100-0-0
డిమాకుసి		36-0-0
ఎథెల్బారీ		13-14-0
గంగారాం		349-0-0
హంతిపార		475 0-0
హత్తిఖిర		32-4-0
హాసిమార		48-12-0
హన్సుకా		12-0-0
హాల్దిబారి		31-0-0
లాకదీర		19-4-0
లీబా		8-2-0
నాగాహిల్సు		54-14-0
న్యూసదుబాగ్		35-0-0
న్యూడీర్		14-12-0
కాడ్లబారీ		83-12-0
రాజ్‌భట్		45-4-0
రుటిమా		14 0-0
శాపాయ్		12-0-0
శాగాన్		15-4-0

బంగుళూరు మార్కెటు

బెంగుళూరు, డిసెంబరు 4:—

సెక్యూరిటీలు

ఇండియా గవర్నమెంటు సెక్యూరిటీలు వన్నె వేయబడినవి

నోటికి	ఇంకలు	రేటు
8%	1941	100-9-0
8½%		95-8-0
8½%	1947/50	102-10-0
4%	1934/37	
4%	1943	105-11-0
4%	1960/70	109-15-0
4½%	1984	
4½%	1955/60	114-14-0
5%	1935	101-11-0
5%	1940/43	109-8-0
5%	1943/44	108 9-0
6½%	1935	112-14-0
5½%	1938/40	109 8-0
5%	1945/55	118 0-0

మైసూరు గవర్నమెంటు సెక్యూరిటీలు వన్నె వేయబడినవి

		సరాసరిరుసుం	
6½%	1941/51	8-8-0	120-0-0
6½%	1940	8-6-0	118 6-0
5½%	1938	2-9 8	111-5-0
5%	1955	3-8-0	119-2-0
4%	1953/63	3-7-6	108 2-0
3½%	1951/68	3-6-8	103-2-0
మైసూరా రైల్వే			104-15-0
5% కొచ్చిన్	43-53		109-0-0
మైసూరు ఎల్. ఎం. 5%	1960		109-0-0
4½%	1960		106-14-0

వాటాలప్రకటనము

బ్యాంకులు (చెల్లించిన పెట్టుబడి)		చేటి ధరలు
ఇంపీరియల్ యస్. బి. రు	500	1598-0-0
ఇంపీరియల్ శాంటి	125	400-0-0
ఇండియా	50	119-8-0
మైసూరు	100	271-0-0
బెంగ్లూరు	10	12-8-0
ఇండస్ట్రియల్	25	11-0-0
దేవాంగ	10	8-8-0
సెంట్రల్	25	40-8-0
క్వియిలన్	25	27-2-0
స్టేట్ ఎయిడెడ్		16-0-0
ట్రావెంకూరు నేషనల్	50	52-8-0
ఇతరములు		
బి. సి. రైల్వే	25	19-8-0
బెంగుళూరు ప్రెస్	100	62-0-0
బాట్లబాయ్స్ ఆర్డినరి	10	7-0-0
డిటో ప్రిఫర్డు	10	7-14-0
బ్రిన్సర్స్ ఆర్డినరి	10	9-14-0
డిటో ఏ ప్రిఫర్డు		10-14-0
డిటో బి ప్రిఫర్డు	10	12-12-0
బ్రెవరీస్ ఆర్డినరి	75	122-0-0
డిటో ప్రిఫర్డు	100	107-0-0
కాకా హైడ్రో ఆర్డినరి		163-0-0
డిటో ప్రిఫర్డు		136-0-0
కాకా యినుము ఆర్డినరి		99-4-0
,, డిఫర్డు		424-0-0
,, సెండటి ప్రిఫెర్డు		178-8-0
,, రెండవది		157-0-0
ఇన్సూరెన్సు		
యేషియాటిక్ రు	5	5-0-0
ఓరియంటల్స్	200	4014-0-0
రిలయన్సు	50	నామకము
న్యూ ఇండియా	15	39-8-0
వాల్కన్	10	8-15-0
డిబెంచర్లు		
కోలార్	100	99-14-0
మైసూర్	100	100-6-0
హర్పుర్	100	104-10-0
మైసూరు సుగర్	6%	6-12-0 ప్రి
మిల్లులు		
బెంగ్లూరు ఆర్డినరి	100	186-8-0
,, ప్రిఫర్డు		106-8-0
బకింగ్‌హాం ఆర్డినరి	100	208-8-0
,, ప్రిఫర్డు	100	152-0-0
గోకక్	100	175-8-0
కైసర్‌హింద్	2½	1-0-0
మినర్వా	100	61-0-0
మహారాజా	100	98-14-0
కృష్ణరాజేంద్ర	25	4-0-0
పీటరాస్	100	68-8-0
మైసూరు సుగర్	రు 10	19-1-0 పి. డి.
గనులు		
చాంపియన్	పి. 10	1-12-0
మైసూర్	,, 10	1-1-0
నందిద్రూగ్	,, 10	2-18-2
ఊర్గాం	,, 10	0-9-3½
సోనెరిలర్		27-6-0
తెలియపరా		525-0-0
లేక్‌పూర్ ఆర్డినరి		12-8-0
డిబెంచర్లు		
5%	1958-87	కలకత్తా పార్టుట్రస్టు 118-8-0

శ్రీ భావ సంవత్సర కార్తిక బహుళ ౧౪ బుధవారం రాత్రి ఆంధ్రదేశమందు చూడదగిన గ్రహనక్షత్రోదయాస్తోచ్చకాలములు.

1934 సం॥ డిసెంబరునెల 5, 6 తేదీలు.

ఉదయకాలము				ఉచ్చకాలము				అస్తకాలము			
గ్రహం లేక నక్షత్రం పేరు	తేది	గం॥	ని॥	గ్రహం లేక నక్షత్రం పేరు	తేది	గం॥	ని॥	గ్రహం లేక నక్షత్రం పేరు	తేది	గం॥	ని॥
ఆర్ద్ర	డిసెం 5	18	21	పూర్వాభాద్ర	డిసెం 5	18	7	అభిజిత్	డిసెం 5	18	58
పునర్వసు	,,	20	15	ఉత్తరాభాద్ర	,,	19	18	ఉత్తరాషాఢ	,,	19	19
పుష్యమి	,,	21	28	రేవతి	,,	19	32	శ్రవణం	,,	20	7
ఆశ్లేష	,,	21	32	అశ్వని	,,	20	19	పూర్వాషాఢ	,,	20	19
మఘ	,,	22	54	భరణి	,,	21	6	ధనిష్ఠ	,,	22	7
పూర్వఫల్గుని	,,	23	51	కృత్తిక	,,	21	54	శతభిషం	,,	22	7
ఉత్తరఫల్గుని	,, 6	0	25	రోహిణి	,,	22	32	పూర్వాభాద్ర	,,	23	7
హస్త	,,	1	5	మృగశిర	,,	23	24	ఉత్తరాభాద్ర	,, 6	0	54
చిత్త	,,	1	57	ఆర్ద్ర	,,	23	44	రేవతి	,,	1	13
స్వాతి	,,	2	40	పునర్వసు	,, 6	1	38	అశ్వని	,,	2	0
విశాఖ	,,	3	42	పుష్యమి	,,	2	46	భరణి	,,	2	47
అనూరాధ	,,	4	7	ఆశ్లేష	,,	2	55	కృత్తిక	,,	3	35
జ్యేష్ఠ	,,	4	38	మఘ	,,	4	17	రోహిణి	,,	4	13
మూల	,,	5	39	పూర్వఫల్గుని	,,	5	14	మృగశిర	,,	5	5

	తెనాలికి		నెల్లూరుకు		విశాఖపట్టణమునకు		బరంపురంకు		లండనపట్టణమునకు	
	గం॥	ని॥	గం॥	ని॥	గం॥	ని॥	గం॥	ని॥	గం॥	ని॥
సూర్యోదయకాలము	6	17	6	11	6	19	6	23	7	47
సూర్యాస్తకాలము	17	24	17	33	17	22	17	19	15	55



ప్రకటన

ఈ దినమందు సూర్యాస్తమయకాలము మొదలు, సూర్యోదయకాలమువరకు గనుపించు నక్షత్రములయొక్కయు, గ్రహములయొక్కయు కాలములు వ్రాయబడినవి. వీటికి ఫలముగా ఈనెల 6, 7 తేదీలందు వేరుసెనగపప్పు ధర తగ్గి, 8 తేది తిరిగి ధర పెరుగుటయు, ఈ 5 తేదీన ప్రత్తి ధర పెరుగుటయు, వెండి ధర పెరుగుటయు తలస్థించును.

చివుకుల వేంకటరమణశాస్త్రి
వేమూరు, గుంటూరుజిల్లా

ఆర్థిక, వ్యాపార విషయములు

బంగారు వెండి ధరలు

చెన్నపురి, డిసంబరు 4:—

పవరను 1 కి (టోకుధర)	21-15-0
,, (చిల్లరధర)	21-15-6
వెండి తు 100 కి	67-12-0
,, తు 1 కి	0-11-0
మింటుబార్‌గోల్డు తులము 1-కి	34-13-6
,, (డిసంబరు వాయిదా)	34-15-6
మూసా	34-8-0

బొంబాయి, డిసంబరు 3:—
(అసోసియేటెడ్ ప్రెస్)

వెండి 100 తులములకు తయారు	67-7-0
మొదటి వాయిదా	67-9-0
రెండవ వాయిదా	67-13-0
టంకశాల బంగారు తయారు తు 1-కి	34-13-6
మొదటివాయిదా	34-14-3
రెండవ వాయిదా	34-15-3
పవరము ఒకటికి	21-14-3

మార్కెటు నిలుకడగా నుండెను.

(రూటరు) లండను, డిసంబరు 3:—

	కడపటిధర	నేటిధర
వెండి హాజరు	24-5/8	24-11/16
వాయిదా	24-3/4	24-13/16
కొన్నబార్ బంగారు పా.	6-19-9½	7-0-2

వేరుసెనగలు

చెన్నపురి, డిసంబరు 4:—

కోరమాండల్ మెషిన్ పప్పు ఫ్రెంచి గ్రాత్త వేసవిపంట రు	30-0-0
సాదా, వేరుసెనగపప్పు చేతితో తయారు కాబడినది రు	28-8-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులుగలది 1-కి) ఎక్సుపెల్లర్ స్టాకులేదు	
రేచూరు	58-0-0
గానుగరకము	57-8-0
విశదువగరు రకము	64-0-0
పెంకాయనూనె కొచ్చిరకము కాండి 500 పౌనులు గలది పెల	54-8-0
నువ్వులనూనె (392½ పౌనులు తూకము గల డబ్బా) వరంగల్ రకము	6-2-9
,, ఏలూరు ,,	4-10-0
,, వానియంబాడి	స్టాకులేదు
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లర్ ఫర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది	57-0-0

నేలం ఆముదపుగింజలు 164 పౌ॥ బు॥ కి 9-0-0

(రూటరు) లండన్, డిసంబరు 3:—

	కడపటిధర	నేటిధర
కోరమాండల్ తీరపు వేరుసెనగ టన్ను 1-కి		
,, డిసంబరు	11-10-0 విక్రేతలు	12-0-0 విక్రేతలు
,, జనవరి	11-13-9 విక్రేతలు	12-0-0 విక్రేతలు

చక్కెరధరలు

చెన్నపురి, డిసంబరు 4 —

జావారెడీ (2 హండ్రెడ్ వైట్లబస్తా 1 కి) మొత్తం ధర రు	26-12-9
చిల్లర ధర ,, ,, రు	26-14-9
బీట్ పంచదార	స్టాకులేదు
స్వదేశీకృష్టల్ పంచదార (రూటరు)	,,

లండను, డిసంబరు 3:—

	కడపటిధర	నేటిధర
మాండ్రెడ్ వెయిట్ పెల		
జావా చక్కెర, మంచి తెలంపు, డచ్ స్టాండర్డు నె 26 రు కలకత్తా చేర్పుదల.	×	×
	డిసం-జనవరి	
డిసం-జనవరి	×5/7½	×5/7½
బొంబాయి చేర్పుదల డిసం-జనవరి	×5/4½	×5/4½
కరాచీ చేర్పుదల డిసం-జనవరి	×5/4½	×5/4½

× విక్రేతలు

విదేశ ధరలు

(రూటర్ ప్రత్యేకసర్వీస్)

లండను స్టాకుమారకము

లండన్, డిసంబరు 3:—

	కడపటిధర	నేటిధర
కూపాయుపత్రములు 8½%	పౌ 70/-	70/-
కాకసోల్సు	2½%	పౌ 90½	90¼
కన్వర్షను లోను	3½%	పౌ 109⅝	109½
యుద్ధపత్రములు	3½%	పౌ 107½	107¼
ఫండింగు లోను	4%	పౌ 118¾	118¾
విక్టరీపత్రములు	4%	పౌ 116¾	116¾
వార్టర్డుబ్యాంకి బి. ఎ. అండ్ సి.	16/-	16⅛
తూర్పురకి బ్యాంకు		పౌ 6⅞	6⅞
హాంకాంగ్ స్యాంగేబ్యాంకు		పౌ 135½	135½
నేషనల్ బ్యాంకు ఆఫ్ ఇండియా		44½	44½

లండను మారకము

లండను, డిసంబరు 3:—

తంతెమీద	కడపటిధర	నేటిధర
లండను-న్యూయార్కు	4.97 7/16	4.95-11/16
లండను-బ్యూనస్	75.40	75.21
లండను-బ్రెజిలు	12.93	12.84½
లండను-మాంట్రియల్	86.31	86.28
లండను-మాంట్రియల్	4.85⅝	4.86
లండను-ఆమ్స్టర్‌డమ్‌కు	7.35½	7.33½
లండను-బ్రుస్సెల్సుకు	21.29½	21.20½
లండను-మిలానుకు	58.28	58.12
లండను-బరకాకు	15.30½	15.27½
లండను-బొంబాయికు	1/6-1/16	1/6-1/16
లండను షాంగాయికు (కా)	1/4½	1/4-1/4
లండను-షాంగాయికు (అ)	1/4-5/8	1/4 3/4

ఇండియా దూది

లివర్‌పూల్, డిసంబరు 3:—

	నిన్నటిధర	నేడు
బ్రోచ్ శ్రేష్ఠము (మంచిరకం)	5.51	5.55
,, అతిశ్రేష్ఠము ,,	5.66	5.70
,, మేలు రకము ,,	5.81	5.85
ఉప్రా శ్రేష్ఠము (నెం. 1 మీరకి)	5.20	5.24
,, అతి శ్రేష్ఠము	5.35	5.39
,, మేలు రకము	5.50	5.54
బెంగాలు శ్రేష్ఠము	3.47	3.47
,, అతి శ్రేష్ఠము	3.57	3.57
,, మేలు రకము	3.67	3.67
సింధు అతి శ్రేష్ఠము	3.57	3.57
,, మేలు	3.67	3.67
,, అతి మేలు	3.77	3.77

లివర్‌పూల్ దూది

లివర్‌పూల్, డిసంబరు 3:—

		నిన్నటిధర	నేడు
డిసంబరు	1934	6.69	6.72
జనవరి	1935	6.71	6.73
ఫిబ్రవరి	,,	6.70	6.72
మార్చి	,,	6.69	6.71
ఏప్రిల్	,,	6.67	6.69
మే	,,	6.66	6.63
జూన్	,,	6.64	6.66
జూలై	,,	6.63	6.65
ఆగస్టు	,,	6.55	6.58
సెప్టెం	,,	6.50	6.52
అక్టోబరు	,,	6.45	6.47
నవంబరు	,,	6.44	6.46
డిసంబరు	,,	6.43	6.45
జనవరి	1936	6.43	6.45
మార్చి	,,	6.43	6.45
మే	,,	6.43	6.45
మధ్యరకము హాజరు		7.00	7.00

ఈజిప్టు దూది

లివర్‌పూల్, డిసంబరు 3 —

		నిన్నటిధర	నేడు
సాకెల్లారిడిస్			
డిసంబరు	1934	8.67	8.72
జనవరి	1935	8.70	8.75
మార్చి	,,	8.69	8.74
మే	,,	8.66	8.71
జూలై	,,	8.63	8.69
అక్టోబరు	,,	8.55	8.59
నవంబరు	,,	8.55	8.59
ఎఫ్. జి. ఎఫ్. హాజరు		9.11	9.16

ఎనుపదేశం చరకు

డిసంబరు	1934	7.43	7.44
జనవరి	1935	7.40	7.44
మార్చి	,,	7.41	7.44
మే	,,	7.43	7.47
జూలై	,,	7.34	7.37
అక్టోబరు	,,	7.30	7.34
నవంబరు	,,	7.31	7.33
యఫ్. జి. యఫ్. హాజరు		7.63	7.65

మార్కెటు నిలుకడగా నుండెను.

న్యూయార్కు దూది

న్యూయార్కు, డిసంబరు 3 —

		కడపటిధర	నేటిధర
జనవరి	1935	12.52	12.39
మార్చి		12.59	12.44
మే		12.59	12.44
మధ్యరకము హాజరు		12.75	12.65

అవిసినూనె

లండన్, డిసంబరు 3 —

	కడపటిధర	నేటిధర
పాట్టు తీసినది లండన్-మాంట్రియల్ పైటు		
,, డిసంబరు	18/7½ విక్రేతలు	18/10½ విక్రేతలు
,, మే-అగస్టు	18/6 విక్రేతలు	18/10½ విక్రేతలు

మార్కెటు నిలుకడగ నున్నది.

లండను ధాన్యాదులు

(రూటరు) లండను, డిసంబరు 3 —

	కడపటిధర	నేటిధర
ఈస్టీడ్, టోరెయో టన్ను	పౌ 11-7-6 విక్రేతలు	11-10-0 ¶ విక్రేతలు
గోధుమపుగింజలు బొంబాయి టన్ను	10-5-0 విక్రేతలు	10-12-6¶ విక్రేతలు
బొంబాయి ప్రత్తిగింజలు తేరంతేరు శేరంలేదు		
ఉష్ణప్రదేశపు	6-6-3 డిసంబరు విక్రేతలు	6-11-3 విక్రేతలు
,, పాకిస్థానీకి	6-1-3 డిసంబరు విక్రేతలు	6-6-3 విక్రేతలు
జూట్ కరాచీ, లండను	21/3 విక్రేతలు	22/- ¶ విక్రేతలు

¶ డిసంబరు-జనవరి

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, డిసంబరు 3:—

ఈనాడు స్టాక్ మారకమున తాతా ఉక్కు వాటాలు పెరుగుదలలో నుండెను. 3½% పత్రములు రు 96-0-0 లు వరకు పెరిగెను.

మారకము

తంతిద్వారా	పౌ 1-6-1/32
మూడునెలలదర్శనము వాయిదా	పౌ 1-6-1/32
డిమాండు బ్యాంకి బిల్లు	పౌ 1-6-1/32
మూడునెలల దర్శనము (ఆప్షు)	పౌ 1-6-1/8
న్యూయార్కు టి. టి.	268
తంతిద్వారా (తయారు)	పౌ 1-6-3/64

ఎప్పటి కప్పుడుహాజరు వడ్డీ 1¼%

బ్యాంకుల వాటాలు

సెంట్రల్ బ్యాంకి	34-12-0
ఇంపీరియల్ బ్యాంకి (పూర్తిగా చెల్లించినది)	1595-0-0
,, కొంతవరకు చెల్లించినది	405-0-0
ఇండియా బ్యాంకి	119-8-0
అజ్మీర్	10-12-0
బొంబాయి సుబర్బన్	170-0-0

గవర్నమెంటు సెక్యూరిటీలు

3% బుణము 1941	100-8-0
3½% పేపర్	96-0-0
3½% బుణము 1947/50	102-9-0
4% బుణము 1943	105-12-0
4% బుణము 1950/60	110-0-0
4½% బుణము 1955/60	114-14-0
5% బుణము 1935	101-11-0
5% బుణము 1939/44	108-6-0
5% బుణము 1940/43	109-7-0
5½% బుణము 1938/40	109-5-0
5% బుణము 1945/55	118-1-0
6½% బొంబాయి అభివృద్ధి బుణము 1935	103-11-0

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు	301-4-0
బొంబాయి కలంకారి	321-4-0
సెంట్రల్ ఇండియా	331-14-0
సెంచరీ	316-4-0
కొలాబ	131-4-0
గోకాక్	175-0-0
ఇండియన్ స్లీపింగ్	151-4-0
ఇండోర్ మాల్వా	113-4-0
కోహినూర్	216-4-0
లక్ష్మి	823-8-0
మోరార్జి	1470-0-0
మైసూరు	100-6-0
ఫోనిక్స్	315-0-0
సోలాపూర్	2900-0-0
సింప్లిక్స్	101-14-0
స్వదేశీ	232-8-0
విష్ణు	1590-0-0

మిశ్రమములు

అల్‌కాక్	201-4-0
కొలాపూర్ సుగర్	253-12-0
బొంబాయి, బర్మా ట్రేడింగ్	418-2-0
,, ప్రాపర్టి	138-12-0
బొంబాయి స్టీం	295-10-0
బొంబాయి టెలిఫోన్	116-0-0
బొంబాయి ట్రామ్	160-0-0
ఇండియన్ రేడియో (డె) డిటో (అర్డినరి)	525-0-0
	500-0-0
స్కిందియా	14-11-0
న్యూ ఇండియా	39-8-0
ఆంధ్రవల్లి	1665-0-0
తాతా స్టీల్ నిల్సు (డిఫర్డు)	445-0-0
తాతా (అర్డినరి)	104-4-0
తాతా కెమికల్స్	81-0-0
తాతా హైడ్రో	164-6-0
తాతా పవర్	1397-8-0

సిమెంటు

బాండి సిమెంటు	32-12-0
ఇండియా సిమెంటు	340-0-0
కాత్మి (డిఫర్డు)	1142-8-0
కాత్మి (అర్డినరి)	327-8-0
పంజాబు సి. ,,	23-8-0
పోర్టుబాను	336-14-0
తాతాస్టీల్ 6% 1 వ బుణము	172-8-0
డిటో 7½% 2 వ బుణము	160-0-0

చెన్నపురిధరలు

మదరాసు, డిసంబరు 4:—

మారకము

టి. సి. రేటు తంతి	పె 18
టి. సి. రేటు దర్శనము	18
బ్యాంకు తంతిమారకము	18-1/32
అమ్మకము (లండనకు)	18 1/32
బ్యాంకు దర్శనము, కొనుగోలు	18⅛
బ్యాంకు (కొనుగోలు) 3 నెలల వాయిదా	పె 18-5/32
,, 6 నెలల వాయిదా	పె. 18-7/32
ఫ్రాన్సు బ్యాంకుల (అమ్మకము) దర్శనము	550 ఫ్రాంకులు రు 100 కు
జర్మనీ బ్యాంకుల (అమ్మకము) దర్శనము	68 మార్కులు రు 100 లకు
అమెరికాడాలర్సు బ్యాంకులు(అమ్మకము)దర్శనం	రు 271 లకు 100 డాలరులకు
అమెరికాడాలర్సు బ్యాంకు(కొనుగోలు)దర్శనము	రు 260 లకు 100 డాలరులకు
సింగపూరు డాలర్సు బ్యాంకులు (అమ్మకము) దర్శనము	రు 157-4-0 లు 100 డాలరులకు
సింగపూరు డాలర్సు బ్యాంకులు (కొనుగోలు) దర్శనము	రు 150 లు 100 డాలరులకు
హాంకాంగ్ బ్యాంకు (అమ్మకము)దర్శనము లేక తంతి	రు 119 లు 100 డాలరులకు
షాంగాయ్ బ్యాంకులు (అమ్మకము) దర్శనము లేక తంతి	రు 98-0-0 లు 100 టేలర్సుకు
జపాను బ్యాంకులు (అమ్మకము) దర్శనము లేక తంతి	రు 100 యెన్ 81-0-0
జపాను బ్యాంకులు (కొనుగోలు) దినములకు చూపుపద్ధతి నామకము	
జావా బ్యాంకు (అమ్మకము) దర్శనము లేక తంతి	రు 100 లకు 53 గిల్‌డర్స్
జావా బ్యాంకు (కొనుగోలు) తంతి నామకము	
పౌండ్సు లండన్ బ్రాంచ్	75.21 ఫ్రాంకులు పౌను స్టర్లింగులకు
లండన్ - న్యూయార్కుకు	4.95 11/16 పౌను స్టర్లింగులకు

వడ్డీ రేటు

ఇంపీరియల్ బ్యాంక్ వడ్డీరేటు	3½%
బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు	2%
న్యూయార్కు ఫెడరల్ రిజర్వు బ్యాంకు రేటు	1½% (1-2-1934 నుండి)
బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్సు రేటు	2½% (31-5-1934 నుండి)
"కాత్రిక" 100-కి చెన్నపురిలో వడ్డీ	0-8-0
రంగూన్‌లో	0-4-6

గవర్నమెంటు పత్రములు

3% ఇండియా గవర్నమెంటు 1941 పత్రములు	రు 100-5-0 నుండి 100-13-0
3½% ఇండియా గవర్నమెంటు రూపాయి కాగితము	రు 95-11-0 నుండి 96-3-0
3½% ఇండియా గవర్నమెంటు 1947-50 బుణములు	రు 102-6-0 నుండి 102-14-0
4% బుణము 1943	105-7-0 నుండి 105-15-0
4% ఇండియా గవర్నమెంటు 1960-70 బుణములు	రు 109-12-0 నుండి 110-4-0
4½% ఇండియా గవర్నమెంటు 1955-60 బుణపత్రములు	రు 114-12-0 నుండి 115-4-0
5% ఇండియా గవర్నమెంటు 1935 బాండ్లు	రు 101-7-0 నుండి 101-15-0
5% ఇండియా గవర్నమెంటు 1939-44 బుణములు	రు. 108-2-0 నుండి 108-10-0
5% ఇండియా గవర్నమెంటు 1940-43 బుణములు	రు 109-2-0 నుండి 109-10-0
5% ఇండియా గవర్నమెంటు 1945-55 బుణములు	రు 117-12-0 నుండి 118-4-0
5½% ఇండియా గవర్నమెంటు 1938-40 బాండ్లు	రు 109-1-0 నుండి 109-9-0
6½% గవర్నమెంటు ట్రెజరీ బాండ్లు 1935	రు 102-8-0 నుండి 103-0-0
3½% మైసూరు స్టేటు బుణములు 1951-58	రు 102-2-0 నుండి 102-10-0
5% హైదరాబాదు స్టేటు 1955-58 బుణములు	రు 107-6-0 నుండి 108-2-0
5% హైదరాబాదు సంస్థానపు 1955 బుణపత్రములు	రు 118-2-0 నుండి 118-14-0
5½% హైదరాబాదు ప్రభుత్వ 1930 బుణము	రు 110-10-0 నుండి 111-6-0
3½% మైసూరు ప్రభుత్వ 1940 బుణము	రు 117-2-0 నుండి 117-14-0
3½% మైసూరు ప్రభుత్వ 1941-51 బుణపత్రము	119-2-0 నుండి 119-14-0

మద్రాసు ఇనుము ఉక్కు మార్కెట్టు ధరలు

4-12-1934

రోల్డు స్టీలుగర్డర్సు

		రు.అ.ప	రు.అ.ప
తాతా	హెవీ	6-8-0	7-4-0
డార్కిక్లాంగ్	,,	7-8-0	8-8-0
రోల్డు స్టీలు ఛానెల్సు			
డార్కెక్లాంగ్	హెవీ	6-12-0	9-0-0
బ్రాంతెంబుల్		8-8-0	9-0-0
జార్జుసుపైరు-100 పౌనుల రోల్			9-4-0
,, కి ,,			9-0-0
ఫ్లాటులెడ్లు			
నల్లసీసం (బిటీషు)			57-8-0
,, (స్పానిషు)			54-0-0
ఫ్లాట్ బార్సు	¾×¼—¾×3/8 500 పౌనులు		82-0-0
,, 1×¼ 2½×⅝		,,	80-0-0
రౌండ్సు 7/16		,,	80-0-0
½ టు ¾			81-0-0
⅞ టు 1½			80-0-0
స్క్వేర్సు 7/16		,,	80-0-0
,, ½ టు 2		,,	80-0-0
అప్సిల్ బార్సు 1¼-2		,,	80-0-0
నెయిల్ రాడ్సు 3/16 ఎస్. 6'		,,	81-0-0
,, 1/4 ఎస్. 6'		,,	81-0-0
,, 5/16 ఎస్. 6'		,,	81-0-0
,, 3/8 ఎస్. 6'		,,	81-0-0
,, 3/16 ఎస్. 12'		,,	81-0-0
,, 1/4 ఎస్. 12'		,,	81-0-0
,, 5/16 ఎస్. 12'		,,	81-0-0
,, 3/8 ఎస్. 12'		,,	81-0-0
,, 3/16 ఆర్. 12'		,,	81-0-0
,, 1/4 ఆర్. 12'		,,	81-0-0
,, 5/16 ఆర్. 18'		,,	81-0-0
,, 3/8 ఆర్. 12'		,,	81-0-0
టాప్ రౌండుబార్సు 1¼×⅜-1½×½ కాండి (500 పౌనులు)			82-0-0
స్వీడిష్ ఫ్లాట్ బార్సు 1×¼-4×½		,,	60-0-0
స్వీడిష్ నెయిల్ రాడ్సు		,,	62-0-0
స్వీడిష్ అప్సిల్ బార్సు 1¼-2		,,	60-0-0
స్టీలు షీట్సు			
2 షీట్సు		,,	35-0-0
3 షీట్సు		,,	35-0-0
4 షీట్సు		,,	38-0-0
5 షీట్సు		,,	38-0-0
6 షీట్సు		,,	40-0-0
7 మెచులు 8 షీట్సు		,,	40-0-0
9 షీట్సు		,,	40-0-0
10 మెచులు 13 షీట్సు		,,	45-0-0
4×2½ బండిల్ ఒకటికి			6-0-0
స్టీంగు స్టీలుబార్సు 1×¼ 3×⅜ 500 పౌనులు			38-0-0
పీపాలుకట్టు			
¾×1/16—2×1/16 500 పౌనులు			82-0-0
¾×⅛			82-0-0
1×⅛ - 4×⅛			82-0-0
అక్టగన్ స్టీలుబార్సు —1½ (మట్టము)		,,	28-0-0
,, (మధ్యేయరు)		,,	35-0-0
ఫాగాట్ స్టీలు (ఉలికట్టు)			
ఎల్. ఎ. ఎస్సు	మాంట్రియలుపెయింటు		17-0-0
ఎ. బి. బి.		,,	16-8-0
బోల్టికల్లిస్		,,	17-0-0
ఎద్దులాడములు			
0			51-0-0
00			51-0-0
1			51-0-0
నుజ్జుములాడములు 3.4.		,,	49-0-0
చీలలు			
1-2½		,,	11-8-0
3-6		,,	10-12-0
పంపుగల ఇనుము			
కాబోలో పెద్దు షీట్సు 24 గేజ			10-8-0
సాధారణ షీట్సు 26 గేజ		,,	11-8-0
,, 24 గేజ		,,	11-0-0
జంకుషీట్సు		,,	22-0-0
ఫ్లడ్డస్టీలు ఫైప్సు	25 పౌనులు	2-8-0	3-0-0
స్పేడ్సు			
సమమునూరుకు	డెజను		7-0-0
నుజ్జునూరుకు	,,		9-4-0
తక్కెడమారుకు	,,		6-12-0
కొబ్బరిచెట్టు మారుకు	,,		6-12-0

మద్రాసు స్టీమరు వార్తలు

4—12—1934

హార్బరులో నున్న స్టీమరులు

స్టీమరుపేరు	చెల్లనున్న స్థలము	బయలుదేరు తేది
		డిసంబరు
నూర్‌మహల్	(కలకత్తా)	—
క్లాస్ మెల్క్రాయిక్	(లండను, డన్‌కర్కు)	5
మహోబా	(మార్సెల్సు, లండను, ఆంట్వెర్పు, హాంబర్గు, మిడిల్సుబరో, డండి)	5
అంగోరా	(రంగూను)	7

హార్బరుకు రానున్న స్టీమరు

స్టీమరుపేరు	చెల్లనున్న స్థలము	రానున్న తేది
		డిసంబరు
లెర్నాడ్రిస్-డి-సెంబు-పియర్రి	(మార్సెల్స్)	7
డుమానా	(కలకత్తా)	9
సిటీ ఆఫ్ డన్‌కర్కు	(కలకత్తా)	10
ఎరినుపురా	(రంగూను)	10
బరోడా	(కలకత్తా)	11
ఊహెన్ ఫెల్సు	(కలకత్తా)	12
కతియవార్	(రంగూను, కలకత్తా, దక్షిణ ఆఫ్రికాతీరములు)	13
రోనా	(పినాంగు, సింగపూర్)	15
టైస్లా	(కలకత్తా)	15
మనీరా	(విశాఖపట్నం, కలకత్తా)	15
అకిబాపమారు	(కోబ్, మోజి, యోకహామా, ఒసాకా, నగోయా)	16
సిటీఆఫ్ రాయ్‌పిల్లే	(కలకత్తా)	17
ఆస్ట్రేలియా	(మార్సెల్స్, లండను, ఆంట్వెర్పు, హాంబర్గు, మిడిల్సుబరో, డండి)	17
మరిన్ సవదు	(కలకత్తా, రంగూను)	18
లిండన్ ఫెల్సు	(కాకినాడ, విశాఖపట్నం)	20
సిటీ ఆఫ్ జోహాన్సుబర్గు	(లండను, డండి, డన్‌కర్కు)	20
క్లాన్ రోస్	(లండన్, గ్లాస్గో)	21
సిటి ఆఫ్ బెల్లింగ్‌డను	(కలకత్తా, అమెరికా)	22
పార్థోన్	(సింగపూరు, పైగాన్, హాయిఫాంగ్)	25
బరోడా	(కలకత్తా)	25
క్లాన్ మెక్టాగార్టు	(కలకత్తా, చిట్టగాంగు)	27
రాజులా	(పినాంగు, సింగపూరు)	29
టెల్ రాయ్	(జావా)	29
నుటా	(కలకత్తా)	29
		జనవరి
ఎక్సెల్సియర్ (గ్రాండికిర్ మార్షల్సు)		3
క్లాన్ మెక్టాయ్‌డన్	(కలకత్తా, చిటగాంగు)	10
మహూద్	(కాకినాడ, కలకత్తా)	12
రోనా	(పినాంగ్, సింగపూర్)	12
లక్ష్మి	(రంగూన్, కలకత్తా, దక్షిణ ఆఫ్రికాతీరములు)	15

రైళ్ల రాకపోకలు

మద్రాసు సెంట్రలుస్టేషనునందు

బండిపేరు		బయలుదేరుతేది		వచ్చు వేళ
కలకత్తా మెయిలు	రా	8 30	ఉ.	8 30
వాల్టేరు పాసింజరు		—	ఉ.	10 35
వాల్టేరుఫాస్టుపాసింజరు	రా	7 30		—
బొంబాయిమెయిలు	రా.	8 40	ఉ.	5 55
బొంబాయి ఎక్స్‌ప్రెస్	ఉ	8 30	సా.	5 0
రాయచూరు పాసింజరు	ఉ.	3 20	సా.	3 45
మచూర్లీపట్నం లోకల్	మ.	2 35	మ.	1 40
కడిరంటు లోకలు		—	ఉ.	9 40
,, పాసింజరు		—	రా.	8 25
బెంగుళూరు మెయిలు	రా.	9 30	ఉ.	6 15
బెంగుళూరు ఎక్స్‌ప్రెస్	మ	1 0	మ.	2 10
బెంగుళూరు పాసింజరు	రా	9 40	ఉ.	5 30
బెంగుళూరు పాసింజరు	ఉ.	6 15	రా.	7 40
బోలారంపేట పాసింజరు	మ.	12 45	ఉ.	2 0
మలబార్ ఎక్స్‌ప్రెస్	రా	8 5	ఉ.	7 15
నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా.	9 15	ఉ.	6 35
గ్రాండ్‌ట్రంకు ఎక్స్‌ప్రెస్	ఉ.	6 40	—	4 35
తెనాలి పాసింజరు	ఉ	8 50	సా.	6 10
అరక్కోణం పాసింజరు	సా.	5 30		—
అరక్కోణం పాసింజరు	సా.	6 30		—

మదరాసు ఎగ్మూరు స్టేషనునందు

బెంగోలిలోను ఎక్స్‌ప్రె॥	రా.	9 0	ఉ.	6 45
ధనుష్కోటి ఫా. పా.	ఉ.	11 15	మ.	2 55
తిరువేంద్రం ఎక్స్‌ప్రెస్	రా.	7 30	ఉ.	7 15
మెట్టూరు పాసింజరు	ఉ	6 55	రా.	7 20
తిరువేంద్రం ఫా॥ పా॥	రా.	9 30	ఉ.	6 0
కడలూరు పాసింజరు	సా.	4 0	మ.	11 55
తిరుచునాపల్లి ఫా॥పా॥	రా.	10 20	ఉ.	5 35

బందరులో శాసనసభ్యులసన్మానము



బందరు పురపాలకసంఘము వారిచే దేశోద్ధారకునకు, అనంతశయనంగారికి స్వాగతపత్రము సమర్పింపబడినసందర్భమున తీయబడిన ఛాయాపటము. ఇందు చైర్మెనుగారు దేశోద్ధారకునికి, అనంతశయనంగారికి మధ్య నిలిచియున్నారు. (వీరయ్య)



శ్రీ డాక్టరు వేమూరి దుర్గానాగేశ్వరరావుగారిచే విశ్వదాతగారిని, అనంతశయనయ్యంగారికిని యివ్వబడి అల్పాహార విందుసందర్భమున తీయబడిన ఛాయాపటము. (వీరయ్య)



శ్రీరామానుజాశ్రమము హరిజనబాలురు దేశోద్ధారకునకు, అనంతశయనంగారికి సన్మాన మొసగుట. (వీరయ్య)



(C. B.)

బరోడాలోని ఆర్యకన్యా మహావిద్యాలయ విద్యార్థినులు ఆఫ్రికాకు బోయి తిరిగివచ్చినపుడు బొంబాయిరేవులో సన్మానము జరిగెను. వారిలోనుంచి నీగ్రోబాలిక (ఎడమవైపుచివర) ఫోటోకు సిగ్గుపడి కళ్లు మూసుకొనుచున్నది.



గుంటూరులో వైశ్య వ్యాయామమండలివారి వ్యాయామపోటీలయందు విజయ మొందిన చీరాలయువకులు. వీరి కొసంగబడిన బంగారుపతకములు, పెండి ఆంజనేయవిగ్రహము మధ్య గలవు. (స్వ. వి.)

(P. P. B.)

మూడుసంస్థానములదివాను

వి. పి. మాధవరావు సి. ఐ. ఇ. గారు బరోడా, మైసూరు, తిరువాంకూరు సంస్థానములందు దివానగా నుండినవీరు బెంగళూరులో శనివారం నాడు చనిపోయిరి.



తెనాలి పురపాలకసంఘము

ఉపాధ్యక్షులు:—జనాబ్. షేక్ అబ్దుల్ వాహాబ్ సాహెబుగారు.

అధ్యక్షులు:—"కవిరాజ" త్రిపురనేని రామస్వామిచౌదరి (బార్-ఎట్-లా) గారు.

రైల్వే రేట్సు అడ్వైజరీ కమిటీ

లాహోరు, నవంబరు 29:—

సర్ జాహిదు సుహరవార్డీ (అధ్యక్షుడు) ఇ. ఎ. నిక్సు, రాయిబహదూరు బి. కరణు (సభ్యులు) గల రైల్వే రేట్సు అడ్వైజరీ కమిటీ నేడు వాయవ్య రైల్వే ప్రధాన కార్యాలయమున కూడినది. ఇంజినీరింగు భవన నిర్మాణముల సామగ్రుల కంపెనీవారు మోతాదుచార్జీలను నిమ్కర్షించుటకై వారి సామగ్రుల కొన్నింటిని పరిశీలించి వేరుతర గతులకు మార్చుటకు వలసిన దని కోరుటచేత పై కమిటీవారు విచారణను ప్రారంభించిరి.

ఇ. సి. మలోనీ, సేటు మధుర ప్రసాదు (ఆ కంపెనీ భాగస్థులు)గార్లును, వాయవ్యరైల్వే పక్షమున గవర్నమెంటు అడ్వకేటు దివాను రామలాల్, సర్దారు నరింజనసింగు (అడ్వకేటు) గారును, ఇండియను రైల్వే మహాసభయొక్క సంఘపు జనరలు సెక్రటరీ గారైన బి. లారెన్సును అచ్చట వచ్చియుండిరి.

ఫిర్యాదుకు కారణము

వాయవ్యపు రైల్వేఅధికారులు అప్సనుబోర్డు, అప్సను ఇన్సులేటింగు బోర్డులను పై కప్పులుగను, ఫెల్టుగను, పేటెంటుగను భావించి అధిక ఖర్చులు కట్టుచుండుటచే ఆ కంపెనీవారు అట్లు తలచుట గొప్ప తప్పు అనియు అవి సుజరు అట్టయు, గడ్డి అట్టయు మాత్రమే (క్రమముగ) ననుసరియు తెలుపుచున్నారు.

మలోనీగారు రైల్వే మెంబరునకు ప్రత్యుత్తర మిచ్చుచు, తమ అభిమతము ననుసరించి యీ వస్తువులను వేరుతరగతులకు మార్చవలెనని తెలిపిరి. అట్లు పీలుగానియెడల సుజరు, గడ్డిఅట్టలకుగూడ ఆరీతినే (హెచ్చుచేట్లనే) సంక్రమింపజేయవలయు ననిరి ప్రభుత్వన్యాయవాదికి జవాబిచ్చుచు రేట్లు తగ్గించిన యితరవస్తువులతో న్యాయమైన పోటీ జేయుటకు వీలుండునని చెప్పెను.

వాయవ్య రైల్వేరేట్ల జాబితాయు అసిస్టెంటు యం. చక్రవర్తిగారు యీ సామగ్రులకు యింగ్లాండులోను, భారతదేశమందును గల రేట్లను పోల్చిరి. ఇచ్చటిరేట్లు అతిస్వల్పము. అని వారి యభిప్రాయమును తెలిపిరి.

విచారణ యింకను జరుగుచున్నది. (అ. ప్రె.)

మరణశిక్షయొక్క ముఖ్యోద్దేశమేమి?

కరాచి, నవంబరు 30:—

జూడిషియల్ కమిషనరు అప్పీలు కోర్టులో ప్రతివాదితరఫున వక్కీలు యీనమగారు యిట్లు తెలిపెను.—

నేరములనుగూర్చి న్యాయశాస్త్రము ఒక గొప్పశిక్షను తెలుపును. ఆ శిక్ష సకల సామాన్య కేసులకును విధించరాదు. కొన్ని ప్రత్యేకమైన దుష్టకేసులందే విధింపవలెను. న్యాయశాస్త్రము ఆశిక్షను చేర్చినంతనే అది విధింపవలయునని శాస్త్రము ఉద్దేశము గాజాలదు. కేసును విచారించు న్యాయాధిపతి అయన ప్రత్యేక కేసులలో తన ప్రజ్ఞాబలముచేతను, న్యాయసమ్మతముగను ఎంత హెచ్చుశిక్షను విధింపదగునో ఆ కేసు తగ్గింపదగునో అట్లు చేయ సంకల్పింపబడియున్నది. 1909 సం॥న జరిగిన హత్యకేసు కేసుగంట్లు తెలుపబడియున్నది. న్యాయశాస్త్రము కనికరించుకొనుట కేర్పడలేదు. సంఘమునకు మేలుచేయుట కేర్పడినది. కొన్ని కేసులందు ఇతరు లాచిగనుగు నేరముల జేయకుండుటకు హెచ్చుశిక్ష విధింపవలను.

ప్రస్తుతపు కేసువలె నుండువానిలో అట్టి హెచ్చుశిక్ష ఉపయోగకారిగ నుండగలదా? లేక యావజ్జీవద్వీపాంతరవాసశిక్ష ప్రయోజనకారిగ నుండగలదా? అని మిమ్ము నే నడిగెదను. ఇట్టి కేసులలో ముద్దాయీలు మతోద్దేశముతో తమ మతములు దూషించినవారిని మతోన్మాదతచే శిక్షింపగడంగుదురు. వారు తమ ప్రాణములనైన బోగొట్టుకొనుట కిచ్ఛగింతురు. మతబలులగుట తమపుణ్యముగ భావింతురు. అట్టివారియొక్క నొకడు ఇతరులు పదిమంది బలగుటకు ప్రోత్సహించును. ఇట్టిస్థితిలో హెచ్చైన మరణశిక్ష, అందలి పరమార్థము, నిరుపయోగమగును. యావజ్జీవద్వీపాంతరవాసశిక్ష విధించిన నేరస్థుని గుణములను మార్చివేయుదురు తదితరులను యిట్టికార్యములకు పూనుటకుగాను బాగుగ యోచించెదరు. నేరస్థుడును తాను మతమును ఉద్ధరించిన వాడనుకొనుటకు బలుగుగ శేషించిన అతని జీవితమంతయు తనకార్యమునకు పశ్చాత్తాపపడుచుండగలడు. (అ. ప్రె.)

కృత్రిమనాణెములు మారుట

కరాచి, నవంబరు 30:—

కృత్రిమ రూపాయలు వ్యాపకములో అధికముగ నుండుటచేత పోలీసులు అతి జాగ్రతతో మెలగుచున్నారు. స్థానికాధికారులు ఆ కృత్రిమ నాణెముల జేయుచోటిని పట్టుటకు యత్నించుచున్నారు. పై యధికారులకు యీ వృత్తాంతమును తెలియజేసిరి. (అ. ప్రె.)

టారిఫుబోర్డు

కరాచి, నవంబరు 30:—

ఉన్ని పశ్చిమపు సంరక్షణ నిర్వాలకినందిగ కోరుటచేత దానిని గూర్చి యూరపియ సలను, భారతీయులను కలిసి మాట్లాడుటకై టారిఫుబోర్డు ప్రెసిడెంటును. మెంబర్లును డిసెంబరు 17 వ తేదికి కరాచికి వచ్చెదరని తెలియుచున్నది. (అ. ప్రె.)

దుగ్గిరాల సూర్యప్రకాశరావుగారు

గౌరవార్హులు

కాకినాడ పురమున బహువిధముల దేశసేవా సంఘసేవ, మండలసేవ, ఘరసేవ చేసిన ప్రముఖులలో శ్రీ॥ దుగ్గిరాల సూర్యప్రకాశరావు పంతులుగారు బి. ఏ. పేర్కొనదగినవారు. సంఘ సంగ్రహణమును, రాజ్యాంగ సంస్కరణమును, వైతళిక స్థానిక పరిపాలనా ఆరోగ్యశాఖాది విషయములలో కడదిన 40 సంవత్సరములలో జనరబడి ప్రయత్నములలో ఆయన సహాయమును మార్గము కాకినాడపురమును, సామాన్యముగ మండలమును కోరనిసమయము లేదు 1897 సం॥ మాఘ శుద్ధపంచమి పర్కాటబారి యుద్యోగము వదలి యీయ, శ్రీ పంతులుగారు చూపిన శ్రద్ధగూడ పడిన శ్రేయస్సు అప్పటి జిల్లాకలెక్టరుగారును, రాజధానియందు అధికి సెక్రటరిగ నుండిన మద్రాసు మెయిలు ప్రతికాధిపతి బి. చాంబ్దారగారును ప్రత్యేకముగ శ్లాఘించుచు ప్రశంసించిరి. ఇరువదేండ్లు మ్యునిసిపలు కౌన్సిలరుగను, మధుపానిషేధకవాదులలో ప్రముఖులుగను, పదుమూడు సంవత్సరములు తాలూకాబోర్డు మెంబరుగను, ఆరుసంవత్సరములు జిల్లాబోర్డుమెంబరుగను, 34 సంవత్సరములనుండి గవర్నమెంటు సహాయక వర్గమునందును, 20 సంవత్సరములనుండి తూర్పు గోదావరిజిల్లా కార్యదర్శిగను, 8 సం॥లు జిల్లాకోశాధ్యక్షులుగను, 1888 లో కాకినాడలో బ్రహ్మసమాజము స్థాపింపబడినది నుండి నేటివరకు ఆసమాజపక్ష కార్యములందును, 9 సం॥లనుండి యీ ప్రెసిడెన్సీబోర్డు కార్యదర్శిగను, గా॥ కాకినాడ కాలేజి కౌన్సిలరుగను, ఐరోపా మహా సంగ్రామ సందర్భమున జిల్లాకమిటీకార్యదర్శిగను, దళ్లాపాకిగ పరతీయ ప్రత్యేక సహాయనిధి కార్యదర్శిగను, ఘరల, కెరసన యిలా కార్యక్షేత్రములలో, ఆరోగ్యవారవిషయములలోను [illegible] విషయములందును, ఆయన చూపిన శ్రద్ధయు, చేసినపనియు, మండలవాసులకు తెలియనిది కాదు. మరియు నెందరో విద్యార్థులకు విద్యార్థిచేతనములు సంపాదించి పట్టపరీక్షలలో గృహస్థులు గావించిరి. ఇరువదియేండ్లనుండి ప్రకటింప బడుచున్న జిల్లాసంఘ పుస్తకపోర్టులే వారి వ్యవహార అనుభవమునకు తార్కాణములు. అందలి యుత్తరప్రత్యుత్తరములకు ఆయనయే ముఖ్యముగ బాధ్యుడని యెల్లరెరిగిన విషయమే. జీర్ణదశలోనుండి నామమాత్రావశిష్టమై, పదిమంది సభ్యులైనలేని జిల్లాసంఘ కార్యనిర్వాహణ భారమును 1912 లో ఉద్యోగమునందు నుండగానిన లోడనే వీరాదవైచుకొని, ఆసంఘమునిపుడు రాజధానిలో మండల సంఘములలో నేటియందు చెప్పదగుటకు ఆయన స్వార్థత్యాగ ప్రయత్నములే కారణమని యెల్ల రంగీకరింపక తప్పదు నేయేల? కాకినాడ పురమందిరము ఒకవ్యక్తి పాటుని సొత్తుగాక పౌరుల సొత్తగుటకు ఆయన పడినకష్టమే కారణమని ప్రకటితము లయిన విధముగ సంఘస్థాపించుచున్నవి. అటులనే జీర్ణములయియుండిన మండలశాఖలనుగూడ 1913 సం॥ నుండి పునరుద్ధారణముచేసి, ప్రజలలో రాజకీయాది విషయములందు ప్రోత్సాహము పుష్కలముగ నింపిరి. ఈమండలమండలి నిమ్నజాత్యుద్ధరణ ప్రయత్నము, పెట్టిబడి సంఘ స్థాపనము అగ్నికుల క్షత్రియ సంఘ ఉద్ధారక ప్రయత్నము పంచులుగారి సహాయమును బహువిధముల బడసియుండిన విషయము నీ సందర్భమున స్మరింపదగినది. వీరు జిల్లావిద్యాసంఘ ఉపాధ్యక్షులుగ గూడ మంచిసేవ నొనర్చిరి.

ఈ చెప్పేరు కారణములందు దేవునిపై భారముంచి న్యాయానుబద్ధముగా పంతులుగారు పంచరించిరి. వారి గుణశ్లాఘనము చేయుట యీ లేఖకుల సంకల్ప మెంతమాత్రమునకాదు. వీరు చేసినపనిని, నిరంతరసేవను కనిపెట్టి కాకినాడలోని సుప్రసిద్ధుడైన ఫోటోగ్రాఫరు ముసుస్వామి మొదల్యారుగారు వారిఛాయాపటమును పురమందిరమున నుంచుటకు జిల్లాసంఘము వారి కొసంగిరి. దానిని బహిరంగ సభ జరిపించి బహిర్గతముగావించుటకు సంస్కృతి కార్యనిర్వాహక సంఘమువారు తలపోయగా తమమిత్రులను, తమతోడ జిల్లాసంఘ స్వగృహార నిర్వహణమునందును ఇతరసంఘసంస్కరణ విషయములందును పాల్గొనినవారు రాజకీయ సంబంధ నేతలకు కార్యసూచకులై యుండగా తామస్వీకరించి గౌరవమునుబడయుటకు సమ్మతింపజాలమని తెలిపినందున ఆపటమును మామూలు ఫోటోగ్రాఫులవలె పురమందిర కుడ్యమున ప్రేలాడగట్టిరి.

రాగల డిశంబరు 15 తేది శ్రీ సూర్యప్రకాశరావుపంతులుగారి 71వ జన్మదినము. ఆసందర్భమున జిల్లాసంఘమువారును, పౌరులును, ఇతర స్నేహితులును గలసి వారిని సన్మానించుచు ఆ ఛాయాపటమును బహిరంగముగ బహిర్గతము గావించుట యుక్తమని మేము మాచింప సాహసించుచున్నారము. దీనిని సాదరబుద్ధితో గమనింతురు గాక!

క్రైస్తవ స్నేహితులు.

Printed & Published by K. Nageswara Rao, at Andhra Patrika Press, 5 & 7 Thambu Chetty Street, G. T., Madras:— Editor K. Nageswara Rao.